TGTEL/26/A0320

# భారతీయ వెలుగు

జాతీయ తెలుగు దిన పత్రిక





శనివారం ఫిబ్రవరి 14, 2026 | సంపుటి :01 | సంచిక :28 | రంగారెడ్డి | గున్నాల లావణ్య | పేజీలు -12 | వెల-5

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

## రేవంత్‌ను బలోపేతం చేస్తున్న ఫలితాలు !



తెలంగాణ పట్టణ పోరులో ఊహించినట్లుగానే కాంగ్రెస్ అధిక్యం చాటుకుంది. తాజాగా అందిన ఫలితాలను బట్టి ఆ పార్టీ మెజార్టీ స్థానాలను కైవసం చేసుకోవడం ఖాయమైంది. వరుస ఎన్నికలతో తనకు తిరుగులేదని చాటుకుంది. మొన్నటి పంచాయితీ ఎన్నికలు, నేటి పట్టణ ఎన్నికలు, రెండు ఉప ఎన్నికల్లో గెలుపు ద్వారా సత్తా చాటింది. రేవంత్ నాయకత్వానికి ఇది బలమైన పునాదిగా నిలవనుంది. ఇకపోతే ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్న బిఆర్ఎస్ పార్టీ పట్ల ప్రజల్లో ఇంకా సానుకూలత వ్యక్తం కావడం లేదు. ప్రజల్లో వారు చేసిన అవినీతి తాలూకు మరకలు చెరిగి పోవడం లేదు. ప్రజలు ఇంకా వారిని నమ్మేస్థితికి రాలేదనే చెప్పాలి. బావాబామ్మర్దులు పోటాపోటీగా ప్రచారం చేసినా బిఆర్ఎస్ నావను గట్టెక్కించలేక పోయారు. వారు రెండో స్థానంతోనే సరిపెట్టుకోక తప్పడం లేదు. అలాగని కాంగ్రెస్‌కు పోటీ ఇచ్చే స్థాయిలో ఈ రెండో స్థానం లేదు. అందరూ అనుకున్నట్లుగానే కరీంనగర్, నిజామాబాద్ కార్పోరేషన్లలో బిజెపి ఆధిక్యం ప్రదర్శించింది. ఇది కేవలం కేంద్రమంత్రి బండి సంజయ్, ఎంపి ధర్మపురి అర్వింద్‌ల వ్యక్తిగత ప్రతిభ తప్ప మరోటి కాదు. 2లో..




## శివరాత్రి 15 ఆదివారమే

### తేల్చి చెప్పిన పండితులు



పరమ శివుడి పవిత్రమైన పర్వదినం మహా శివరాత్రి. మహా శివరాత్రి రోజు ఉపవాసంతో జాగారం చేస్తే ఎంతో పుణ్యంగా భావిస్తారు హిందూవులు. ఈ ఏడాది పండుగ ఏ రోజు వచ్చింది.. 15వ తేదీనా.. 16వ తేదీనా.. ఆదివారమా.. సోమవారమా అనే సందేహం చాలా మందిలో వ్యక్తం అవుతుంది. అందరూ 15వ తేదీనే మహారాత్రి అంటున్నా.. 2లో..

## గుంటూరు నుంచి విజయవాడకు

### 6 గంటలా ప్రజలు నరకం అనుభవించాలా: చంద్రబాబు



అమరావతి: రాజకీయాల ముసుగులో నేతలే నేరాలు చేస్తే ఎలా అని ఏపీ సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. మాజీ సీఎం జగన్, వైకాపా నేతలను ఉద్దేశించి అసెంబ్లీలో ఆయన మాట్లాడారు. ప్రతిపక్ష పార్టీ నేత రోడ్డుపైకి వస్తున్నాడంటే ఏం జరుగుతుందోననే భయం ప్రజల్లో నెలకుంటోందన్నారు."ఎక్కడికి వెళ్లినా దౌర్జన్యం, రోడ్డంతా బ్లాక్ చేయడం వంటివి చేస్తున్నారు. గుంటూరు నుంచి విజయవాడ వెళ్లాలంటే ఆరు గంటలాఆ సమయంలో ప్రజలు నరకం అనుభవించాలాజాతీయ రహదారులపై సమావేశాలు పెట్టకూడదని స్పష్టమైన ఆదేశాలున్నా పట్టించుకోవడం లేదు. 2లో..

## కేంద్రం నిధులతో కరీంనగర్‌ను అభివృద్ధి చేస్తాం: బండి సంజయ్



2లో..

కరీంనగర్: అత్యధిక స్థానాల్లో గెలిపించి.. కరీంనగర్ ప్రజలు భాజపాపై గురుతర బాధ్యత పెట్టారని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో భాజపా అభ్యర్థులు అత్యధిక స్థానాలు కైవసం చేసుకున్నారు.

## భాజపా బలపడింది.. ఎక్కువ సీట్లు, ఓట్లు సాధించాం: రామచందర్‌రావు



హైదరాబాద్: ఈ ఎన్నికల్లో భాజపా బలపడింది.. ఎక్కువ సీట్లు, ఓట్లు సాధించామని భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై రామచందర్‌రావు మీడియాతో మాట్లాడారు. 2లో..

## పుర ఫలితాలు..

### గాంధీ భవన్‌లో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

- హైదరాబాద్ గాంధీభవన్.. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కిక్కిరిసి పోయింది.



2లో..

## అధికార ఆగడాలను ఎదుర్కొని బలం చాటాం



2లో..

- భవిష్యత్‌లో మరింత సమర్థంగా పనిచేస్తాం
- బిఆర్ఎస్‌పై మాట్లాడిన వారి నోళ్లు మూయించాం
- డబ్బు, మద్యంతో విజయం సాధించిన కాంగ్రెస్
- సింగరేణిలో అక్రమాలను బయటపెట్టగలిగాం
- 750 వార్డులతో 30శాతానికి పైగా గెలిచాం
- మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

## ఫీజు బకాయిలపై మండలిలో వాడీవేడి చర్చ



- బకాయిలపై అధికార, విపక్షాల పరస్పర విమర్శలు
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ విపక్ష నేత బొత్స
- బొత్స తీరును తప్పు పట్టిన మంత్రి లోకేశ్
- నిరసనగా వైసిపి సభ్యుల వాకౌట్

ఫీజు బకాయిలపై మండలిలో వాడీవేడి చర్చ సాగింది. అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం జరిగింది. బకాయిలు చెల్లిచడంలో ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగడుతూ విపక్ష వైసిపి సభ నుంచి వాకౌట్ చేసింది. ఈ సందర్భంగా ప్రభుత్వం అసత్యాలు మాట్లాడుతుందంటూ శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ ఫైర్‌అయ్యారు. తమకు వాకౌట్ చేయటం ఫ్యాషన్ అని కొందరు మాట్లాడుతున్నారని.. అది ఫ్యాషన్ కాదని, అలా చేస్తే అయినా కూటమి ప్రభుత్వంలో మార్పు వస్తుందని భావిస్తున్నామని తెలిపారు. తాము సమాధానాలు చెప్తే వినాలని.. అవాస్తవాలు మాట్లాడటం సరికాదన్నారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్రశ్నకి ప్రభుత్వం నుంచి సరైన సమాధ్రానం రాకాపోవడంతో సభ నుంచి వైసీపీ సభ్యులు వాకౌట్ అయ్యారు. మండలిలో వైసీపీ ఎమ్మెల్సీ భరత్ మాట్లాడుతూ 'రూ.8500 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలున్నాయి. ఇప్పటికి కేవలం రూ.700 కోట్లు మాత్రమే కూటమి ప్రభుత్వం చెల్లించింది. ఇంకా రూ.7800 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయి. 2లో..

## భారీ మెజారిటీ రావడం ఇదే మొదటిసారి: భట్టి, పొంగులేటి



హైదరాబాద్: మున్సిపల్ ఎన్నికల్లో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించిన పట్టణ ప్రాంత ఓటర్లకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రజలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను విశ్వసించారన్నందుకు ఈ ఎన్నికల ఫలితాలే నిదర్శనమని పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీలు గాలి కబుర్లు, కట్టు కథలు, ఉన్నది లేనట్టు లేనిది లేనట్టు ప్రచారం చేశాయని విమర్శించారు.

అన్ని అంశాలు గమనించిన ప్రజలు.. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించారని వివరించారు. ఈ గెలుపుతో తమ ప్రభుత్వంపై బాధ్యత మరింత పెరిగిందన్నారు. 116 మున్సిపాలిటీల్లో 83 చోట్ల స్పష్టమైన ఆధిక్యంతో కాంగ్రెస్ పార్టీ ముందుందన్నారు. స్వతంత్ర అభ్యర్థులు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నట్లు వెల్లడించారు. సంపూర్ణ సమాచారంతో 90 నుంచి 94 స్థానాలు గెలువబోతున్నామని, గత రెండు.. మూడు దశాబ్దాల్లో ఇంత భారీ మెజారిటీ రావడం ఇదే మొదటిసారి అని ఆనందం వ్యక్తం చేశారు.

# సంపాదకీయం

## అసోంలో హిమంత హాలాహలం

సోషల్ మీడియా వివేక రాహిత్య ప్రమాణాల ప్రకారం చూసినా భారతీయ జనతా పార్టీ అసోం శాఖ ఎక్స్ హ్యాండిల్‌లో పోస్ట్ చేసిన ఓ వీడియో నాగరిక విలువల మరింత భ్రష్టత్వానికి అద్దం పట్టింది. ఇరవై నాలుగు గంటల వ్యవధిలోనే తొలగించివేసిన ఆ వీడియోలో అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ ఇద్దరు వ్యక్తుల (ఒకరు చిన్న టోపీ ధరించిన వ్యక్తి కాగా మరొకరు నిండు గడ్డంతో ఉన్న వ్యక్తి)పై ఎయిర్ రైఫిల్‌ను పాయింట్ బ్లాంక్ రేంజ్‌లో గురిపెట్టి ఉన్న దృశ్యం కనిపిస్తుంది. బంగ్లాదేశీ ముస్లిం వలసకారులకు వ్యతిరేకంగాను, అసోం ప్రజల అస్తిత్వాన్ని కాపాడడమే లక్ష్యంగా ఆ వీడియోను రూపొందించినట్టు చెబుతున్నారు. అయితే అందులోని హింసాత్మక మతతత్వ దృశ్యాలను గమనిస్తే అంతకంటే కక్షపూరిత ప్రవర్తన మరొకటి ఉండదని స్పష్టమవుతుంది. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి, రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన నాయకుడు ముస్లింలపై తుపాకీ గురిపెట్టడమనేది రాజ్యాంగ బాధ్యతల ఉల్లంఘనకు ఒక భయంకర ఉదాహరణ.

జిత్తులమారి నాయకుడు అయిన హిమంత అటువంటి వీడియో ఉన్న విషయం తన దృష్టికి రాలేదని అన్నారు. ఆయన వాదాన్ని అంగీకరించేవారు బహుశా ఎవరూ ఉండరు. బీజేపీ అసోం విభాగం స్వయంగా సామాజిక మాధ్యమాలలో పోస్ట్ చేసిన వీడియో అది. సోషల్ మీడియాలో వైరల్ అయిన ఆ వీడియోను తొలగించే సమయానికి దాన్ని పదిలక్షల మందికి పైగా వీక్షించారు. హిమంత రాజకీయ వైఖరులు తెలిసినవారు ఆ వీడియో గురించి ఆశ్చర్యపోరు. ఇప్పటికి చాలా నెలలుగా 'మియా' (అసోంలో బెంగాలీ మాట్లాడే ముస్లింల గురించి మొరటుగా ప్రస్తావించే పదమది) లకు వ్యతిరేకంగా జరుగుతున్న ఒక విషపూరిత ప్రచారానికి హిమంత నాయకత్వం వహిస్తున్నారు. ఆర్థిక కార్యకలాపాల నుంచి 'మియా'లను బహిష్కరించాలని కూడా ఆయన పిలుపునిచ్చారు. దుకాణదారులు, కూరగాయల విక్రేతలు, ఆటో రిక్షా డ్రైవర్లు మొదలైన వారందరినీ ఆర్థిక జీవనం నుంచి బహిష్కరించాలని ఆయన నిక్కచ్చిగా చెబుతున్నారు. ఇటువంటి వైఖరిని అనుసరిస్తున్నందుకు ఆయనేమీ విచారం వ్యక్తం చేయలేదు. ఎటువంటి సంజాయిషీలు ఇవ్వలేదు. అసోం సాంస్కృతిక--నాగరికతా విలువలను సంరక్షించుకునేందుకు 'మియా'ల బహిష్కరణ తప్పనిసరి అని ఆయన గట్టిగా వాదిస్తున్నారు.

ముస్లింలను నిందిస్తూ తాను నిరంతరమూ చేస్తోన్న వ్యాఖ్యలు, ప్రకటనలు మొదలైనవి ఎన్నికలలో లబ్ధి చేకూరుస్తాయని హిమంత విశ్వసిస్తున్నట్టుగా కనిపిస్తోంది. అధికార దుర్వినియోగంతో ముఖ్యమంత్రి, ఆయన కుటుంబమూ అపరిమితమైన ఆస్తులు సమకూర్చుకున్నారని కాంగ్రెస్ పార్టీ తీవ్ర ఆరోపణలు చేస్తోంది. హిమంత రెచ్చగొడుతున్న మతతత్వ భావోద్రేకాలు ఆ ఆరోపణల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడమే కాకుండా, వారి మధ్య మతపరమైన విభేదాలనూ సృష్టిస్తున్నాయి. 'బయటి వ్యక్తి'పై ఆగ్రహం, అసహ్యం అసోం సామాజిక జీవన రంగాలలో దశాబ్దాల నుంచీ భాగంగా ఉంటూ వస్తోంది. తమ గడ్డపై తమ సంఖ్య తగ్గిపోతుండడం, బెంగాలీ భాష మాట్లాడేవారి సంఖ్య పెరిగిపోతూ, తమపై వారు ఆధిపత్యం చలాయించడాన్ని అస్సామీ భాష మాట్లాడే ప్రజలు సహజంగానే సహించలేకపోతున్నారు. వారి నిరసనలకు తననుతాను ఒక లౌడ్ స్పీకర్‌గా నిలుపుకోవడంలో హిమంత సఫలమయ్యారు. అసోం జనాభాలో ముస్లింలు 38 శాతం మంది ఉన్నారు. ఈ కారణంగా జనాభాపరమైన మార్పులు, అస్సామీ సంస్కృతి మనుగడకు ఎదురవుతున్న సవాళ్ల విషయమై నిజమైన, ఊహాత్మక భయాందోళనలను రెచ్చగొట్టడం చాలా సులువు.

ఈ కారణంగానే సామాజిక మాధ్యమాలలో ప్రత్యక్షమైన ఆ విద్వేషపూరిత వీడియో సందేశం తీవ్ర స్థాయిలో సమస్యాత్మకమైంది. అసోం వెలుపల విద్వేష ప్రసంగంగా పరిగణన అవుతున్నది అసోంలో మాత్రం ఆ గడ్డ ప్రజల చారిత్రక, భాషాపరమైన, సాంస్కృతిక, ఆర్థిక హక్కులను కాపాడేందుకు ఉద్దేశించినది అవుతున్నది. ప్రస్తావిత వీడియో మైనారిటీలకు వ్యతిరేకంగా ఆగ్రహాన్ని రెచ్చగొట్టేదిగా కాకుండా నిత్య జీవితంలో రోజువారీ అనుభవాల ఆధారంగా ఏర్పడే రాజకీయ అవగాహనను ప్రతిబింబించేదిగా సమర్థనీయమవుతున్నది. 2002లో గుజరాత్ అల్లర్లను గుజరాతీ అస్మిత (ఆత్మగౌరవం)ను రక్షించేందుకు చెలరేగినవిగా అప్పటి ముఖ్యమంత్రి నరేంద్ర మోదీ సమర్థించారు. ఇప్పుడు అసోం పరిణామాలలోనూ అటువంటి వైఖరే వ్యక్తమవుతోంది. అస్సామీ భాషా సంస్కృతులను సంరక్షించేందుకు రాజకీయ స్థాయిలో జరుగుతున్న ప్రయత్నాలలో భాగమే ఆ పరిణామాలు.

మరి ఆ వివాదాస్పద వీడియో వ్యవహారంపై బీజేపీ జాతీయ నాయకత్వం మౌనం వహించడంలో ఆశ్చర్యమేమీ లేదు. అంతర్జాతీయంగా మద్దతు పొందేందుకు 'సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్' అనే నినాదం ఉపయోగపడవచ్చుగానీ ఎన్నికలు జరగనున్న అసోంలో రాజకీయ లబ్ధిని సమకూర్చుకునేందుకే మతతత్వ భావోద్రేకాలను రెచ్చగొట్టడం అనివార్యమవుతోంది.

## కేంద్రం నిధులతో కరీంనగర్‌ను అభివృద్ధి చేస్తాం: బండి సంజయ్

మొదటి పేజీ తరువాయి

ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. భాజపా విజయం కోసం కష్టపడి పనిచేసిన నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. కరీంనగర్ ప్రజలు తమపై ఉంచిన బాధ్యతను స్వీకరిస్తున్నట్లు చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సహకారంతో కేంద్రం నుంచి నిధులు తెచ్చి కరీంనగర్‌ను అభివృద్ధి చేస్తామన్నారు.

"కరీంనగర్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం లోపాయికారీ ఒప్పందం చేసుకున్నాయి. ఓటుకు రూ.7వేల నుంచి రూ.10వేల వరకు పంపిణీ చేశారు. కాంగ్రెస్, ఎంఐఎం మతం పేరుతో అల్లర్లు సృష్టించాలని చూశాయి. భాజపా అభ్యర్థులను ప్రలోభాలకు గురి చేసేందుకు రూ.50లక్షల నుంచి రూ.కోటి వరకు ఇచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమైంది. జీహెచ్ఎంసీని ఒవైసీ కుటుంబం, రేవంత్‌రెడ్డి అన్నదమ్ముల ఆస్తుల మాదిరిగా పంచుకున్నారు. జీహెచ్ఎంసీ పరిధిలోని మూడు కార్పొరేషన్లను కూడా భాజపా కైవసం చేసుకుంటుంది" అని బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు.

# రేవంత్‌ను బలోపేతం చేస్తున్న ఫలితాలు !

మొదటి పేజీ తరువాయి

బిజెపి ఊదరగొడుతున్నట్లుగా ప్రజల్లో ఆ పార్టీకి ఇంకా పెద్దగా అవకాశం రాలేదని తెలుసుకోవాలి. చిల్లర ఉపన్యాసాలు మాని తెలంగాణ పునర్నిర్మాణం కోసం ఏమైనా చేయాలన్న సంకల్పం ఆ పార్టీలో రావాలి. కేంద్రాన్ని ఒప్పించి ఓ నాలుగు అభివృద్ధి పనులను చేపడితే తప్ప బిజెపికి మనుగడ ఉండదు. ఇకపోతే అనూహ్య ఘటన ఒకటి చోటు చేసుకుంది. కుటుంబ పార్టీతో తెగదెంపులు చేసుకుని కొత్త పార్టీవైపు అడుగులు వేస్తున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అనూహ్యంగా దూసుకు వచ్చారు. ఓ అడుగు పడేలా చేశారు. ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ గుర్తుతో పోటీకి దిగుతున్నట్లు ప్రకటించి రంగంలోకి దూకారు. ఆమె ప్రయత్నం ఫలించింది. గద్వాల జిల్లా వడ్డేపల్లిలో ఏకంగా పాగా వేశారు. ఇది ఆమె రాజకీయ పార్టీ ప్రయత్నాలకు పెద్ద విజయంగానే చూడాలి. ఇక రాజకీయాల విషయానికి వస్తే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేదని నిరూపితం అవుతోంది. రేవంత్ రెడ్డి నాయకత్వంలో పార్టీ మనుగడ సాగించడమే కాదు పటిష్టం అవుతోంది. పంచాయితీ ఎన్నికల్లో సత్తా చాటిన కాంగ్రెస్ ఇప్పుడు నగర, పట్టణ ఓటర్లలోనూ తన పట్టు నిలుపుకుంది. 2023 అసెంబ్లీ ఎన్నికలతో మొదలైన కాంగ్రెస్ విజయ పరంపర లోక్‌సభ ఎన్నికలు, రెండు అసెంబ్లీ స్థానాల ఉప ఎన్నికలు, సర్పంచ్ ఎన్నికల్లో విజయాల వరకు సాగింది. తాజాగా మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలకు జరిగిన ఎన్నికల్లోనూ అదేజోరు కొనసాగించింది. రాష్ట్రవ్యాప్తంగా 7 కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు బుధవారం జరిగిన పోలింగ్ తరవాత శుక్రవారం చేపట్టిన కౌంటింగ్‌లో కాంగ్రెస్ ఆధిక్యం కొనసాగింపు స్పష్టంగా కనిపించింది. కరీంనగర్, నల్లగొండ, నిజామాబాద్, పాలమూరు, ఉమ్మడి వరంగల్, మెదక్ జిల్లాల్లోనూ దాదాపు ఎక్కువ పట్టణాల్లో విజయం కైవసం చేసుకుంది. కాంగ్రెస్ తరపున అన్నీ తానై ఎన్నికల ప్రక్రియకు నేతృత్వం వహించిన సీఎం రేవంత్‌రెడ్డి పార్టీలో మరింత బలపడే అవకాశం ఉంది. మున్సిపల్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీయే ఆధిక్యతను కొనసాగించడం ద్వారా రేపటి మండల, జడ్పీల్లోనూ పట్టును కొనసాగిస్తుందన్న భరోసా ఏర్పడింది. నగరాలు, పట్టణాల్లోని ఓటరు ఆలోచన భిన్నంగా ఉంటుందనే విషయం గుర్తించిన సిఎం రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా అభివృద్ధిని తెరపైకి తెచ్చారు. మోడీకి గల్లీకి సంబంధం ఏమిటని ప్రశ్నించారు. బిఆర్ఎస్ పాపాలను ఎండగట్టారు. ఇవన్నీ కూడా ఇంకా ప్రజల మదిలో చెదిరిపోలేదని తెలుసుకునే ఆయన ఈ తరహా ప్రచారంలో దూసుకు పోవడం కలిసివచ్చింది. కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లోనూ కాంగ్రెస్ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యం అన్నది ప్రజలు కూడా గుర్తించారు. ఎందుకంటే అధికార పార్టీ అండవుంటే తప్ప అభివృద్ధి సాధ్యం కాదు. అందుకే ప్రజలు కూడా అధికార కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టారని అనుకోవాలి. నగర, పట్టణ ప్రాంతాల్లో పౌర సమస్యల్ని ప్రధానంగా చర్చకు తెచ్చి వారిని లోచించేలా కాంగ్రెస్ నేతలు పనిచేశారు. ప్రధాన ప్రతిపక్షంగా బిఆర్ఎస్ పదేళ్ల పాటు తెలంగాణను ఏలింది. ఈ పదేళ్లలో అప్పుల చేసిందే తప్ప అభివృద్ధి చేయలేదు. ఆస్తులు పెంచుకుందే తప్ప ప్రజలను ఆదుకోలేదు. లక్షల కోట్లు ఆస్తులు కూడబెట్టారని గ్రామస్థాయి వరకు ప్రజల్లో ఇంకా చర్చ సాగుతోంది. కాలికి చెప్పుల్లేని బిఆర్ఎస్ నేతలు బెంజ్ కారుల్లో తిరుగుతుంటే ప్రజలకు మండడం ఖాయం. అందుకే అసెంబ్లీ ఎన్నికలు మొదలు అన్ని ఎన్నికల్లోనూ వాతలు పెడుతూ వచ్చారు. పెద్దాయన ఇల్లు కదలలేని స్థితలో ఉన్నారు. అది కూడా పార్టీకి మైనస్‌గా మారింది. మున్సిపల్ ఎన్నికల్లో బిజీ ఉన్నానంటూ టెలిఫోన్ టాపింగ్' విచారణకు వ్యవధి కోరిన పార్టీ అధినేత కేసీఆర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంపై దృష్టిపెట్టలేక పోయారు. అయితే అందుకు భిన్నంగా రేవంత్ రెడ్డి నిరంతరం ఎన్నికల్లో గెలుపుపైనే దృష్టి సారించారు. అమెరికాలో ఉన్నా, దిశా నిర్దేశం చేశారు. రేవంత్‌రెడ్డి అన్నీ తానై ఎన్నికల బరువు బాధ్యత తీసుకున్నారు. స్వయంగా పలు జిల్లాలు పర్యటిస్తూ ఎన్నికల ప్రత్యక్ష-పరోక్ష ప్రచారంలో పాల్గొన్నారు. వనరుల్ని సమకూర్చారు. గెలుపు మంత్రం జపిస్తూ మంత్రుల్ని పురమా యించారు. మంత్రులకు లోక్‌సభ నియోజకవర్గాల వారిగా బాధ్యతలు అప్పగించి బాధ్యతలు అప్పగించారు. మంత్రులు తమకు అప్పగించిన బాధ్యతల్లో తలమునకలై ఉండేలా నిరంతరం పర్యవేక్షించారు. అటు బిజెపిని, ఇటు బిఆర్ఎస్‌ను ఏక కాలంలో విమర్శలు చేస్తూ ప్రజల్లో చర్చ సాగేలా చేయడంలో రేవంత్ విజయం సాధించారు. అదే ఇప్పుడు పుర ఎన్నికల్లో విజయానికి బాటలు వేసింది. అయితే ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ అక్కడక్కడా కొన్నచోట్ల విజయం సాధించినా, గట్టి పోటీ ఇవ్వలేకపోయింది. అందుకేనేమో ఆ పార్టీ ఎన్నికల తెల్లారే కాంగ్రెస్ అధికార దుర్వినియోగానికి పాల్పడిందని పిల్లి శాపనార్థాలు చేసింది. ఇక తమదే అధికారం అంటూ హుంకరిస్తున్న బీజేపీ ఆశించిన స్థాయి ప్రజా మద్దతును కూడగట్టలేకపోయింది. మొత్తంగా కాంగ్రెస్ తనకు తిరుగులేదని నిరూపించింది.

## శివరాత్రి 15 ఆదివారమే

మొదటి పేజీ తరువాయి

కొందరు మాత్రం 16వ తేదీ కదా అనే సందేహం వ్యక్తం చేస్తున్నారు. హిందూ మతంలో అత్యంత పవిత్ర పండుగల్లో ఒకటి అయిన మహాశివరాత్రి ఫిబ్రవరి 15వ తేదీ నాడు జరుపుకోవాలని పండితులు నిర్ణయించారు. చతుర్దశి తిథి ప్రారంభం: ఫిబ్రవరి 15 సాయంత్రం 5:04 గంటలకు ప్రారంభమై, తిథి ముగింపు: ఫిబ్రవరి 16 సాయంత్రం 5:34 గంటల వరకు ఉంటుంది. నిషిత కాల ముహూర్తం : ఫిబ్రవరి 15 12:09 నుండి 1:01 ఉంటుంది. హిందూ పండుగలను సాధారణంగా ఉదయ తిథి ..సూర్యోదయం.. ఆధారంగా జరుపుకున్నప్పటికీ, నిషిత కాలంలో చతుర్దశి వచ్చే రోజున మహాశివరాత్రిని జరుపుకుంటారు. ఈ నియమం ఆధారంగా, మహాశివరాత్రిని ఫిబ్రవరి 15న జరుపుకుంటారు. మహాశివరాత్రి రోజు అభిషేకం చేసేందుకు శుభ ముహూర్త సమయాలు మహాశివరాత్రి రోజు రాత్రి శివుని పూజకు అత్యంత పవిత్రమైన సమయం నిషిత కాలం అని పండితులు సూచిస్తున్నారు.

## ఫీజు బకాయిలపై మండలిలో వాడీవేడి చర్చ

మొదటి పేజీ తరువాయి

వైఎస్ జగన్ హయాంలో ఎప్పటి బకాయిలు అప్పుడే చెల్లించారు. కూటమి ప్రభుత్వం 8 విడతల బకాయి పెట్టింది' అని అన్నారు. మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి మాట్లాడుతూ?'అసలు మేం బకాయిలు పెట్టలేదని వైసీపీ సభ్యులు అవాస్తవాలు చెప్తున్నారు. ఏ క్వార్టర్ కు ఆ క్వార్టర్ చెల్లింపులు చేశామనడం అవాస్తవం. ఇప్పటి వరకు రూ.1859 కోట్లు చెల్లించాం. ఈ విద్యా సంవత్సరంలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల బకాయిలు పూర్తిగా చెల్లించాం. కాలేజీలకు ఇప్పటికే చెల్లింపులు చేసిన విద్యార్థులకు వారి ఖాతాల్లోకి నగదు వేస్తాం. గతంలో కొన్ని తప్పుడు విధానాల్లో అప్పటి ప్రభుత్వం చెల్లింపులు చేసింది. అన్నింటినీ అధిగమించి ముందుకు వెళ్తున్నాం' అని చెప్పారు. విపక్షనేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ 'గత ప్రభుత్వ హయాంలో నాలుగు వేల కోట్లు బకాయి ఉందని చెప్పటం అవాస్తవం. ఎన్నికల కోడ్ రావటంతో ఒక్క క్వార్టర్ మాత్రమే బాకాయి పెట్టాం. అది కూడా అప్పటి ప్రతిపక్షం ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేయటం వల్ల మాత్రమే పెండింగ్ పెట్టాల్సి వచ్చింది. అసలు ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న బకాయిలు ఎప్పటిలోపు చెల్లిస్తారో చెప్పాలి' అని డిమాండ్ చేశారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ? 'విపక్షనేత బొత్స గత ప్రభుత్వ హయాంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు లేవని చెప్పిన దానిలో నిజం లేదు. మేము అన్నీ రికార్డుల ప్రకారమే మాట్లాడుతున్నాం. విద్యాశాఖ మంత్రిగా వాస్తవాలు చెప్పే హక్కు మాకుంది. గత ప్రభుత్వం 4064.59 కోట్లు బకాయలు పెట్టి వెళ్ళింది. నేను మాట్లాడిన దానికి అన్నీ ఆధారాలు సభ ముందు ఉంచుతాం అని అన్నారు.

## అధికార ఆగడాలను ఎదుర్కొని బలం చాటాం

మొదటి పేజీ తరువాయి

మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వీరోచితంగా పోరాడాడారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ప్రశంసించారు. అధికార పార్టీ సామ, దాన, భేద దండోపాయాలు ప్రయోగించినా ప్రజల మనసును గెలుచుకోలేకపోయింది. స్థానిక సంస్థల ఎన్నికలు సహజంగా అధికార పార్టీకి అనుకూలంగా ఉంటాయి. ఇటీవల పంచాయతీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌కు ప్రజలు గుణపాఠం చెప్పారు. బీఆర్ఎస్‌పై ఏదేదో మాట్లాడిన వారి నోళ్లు మూత పడేలా మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చారు. రేవంత్‌రెడ్డికి అంత నమ్మకం ఉంటే పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు వెళ్లాలి. ప్రధాన ప్రతిపక్షంగా మేము సఫలమయ్యాం, కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతున్నాం. అందుకే ప్రజల నుంచి మాకు మద్దతు లభిస్తోంది. ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో ఈ ఎన్నికల ద్వారా స్పష్టంగా అర్థమవుతోంది. అధికార పార్టీ 80-90శాతం గెలిస్తేనే గెలుపు అవుతుంది. స్థానిక ఎన్నికలు కాబట్టే స్థానికంగానే ప్రచారం చేశాం. పనితీరు బాగా ఉంటే ప్రజలు ఆదరిస్తారని కేటీఆర్ అన్నారు. శుక్రవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. అధికారులలు, అధికార యంత్రాంగాన్ని అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ గెలిచిందే తప్ప నిజమైన విజయం కాదన్నారు. డబ్బు, మద్యం విచ్చలవిడిగా పంచిందని ఆరోపించారు. ప్రజల మనసు గెలుచుకోవడంలో కాంగ్రెస్ విఫలమైందన్నారు. మా విజయంతో కాంగ్రెస్ నాయకుల నోళ్లు మూతపడ్డాయన్నారు. 2,581 మున్సిపల్ వార్డులలో ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ పార్టీ 750 వార్డులు గెలిచింది. ఈ ఎన్నికల్లో కూడా 30 శాతానికి పైగా సీట్లు బీఆర్ఎస్ పార్టీకి వచ్చాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం 40 శాతానికి పైగా ఓటు బ్యాంకు సాధించామని గుర్తు చేశారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్‌ను ఎదుర్కొంటామన్నారు. బీజేపీని నిలువరించేందుకు సింగరేణి ప్రాంతంలో సీపీఐతో కలిసి పోరాడామన్నారు. బీజేపీ, కాంగ్రెస్ సింగరేణి గొంతు కోస్తున్నాయని మండిపడ్డారు.

## గుంటూరు నుంచి విజయవాడకు

### 6 గంటలా ప్రజలు నరకం అనుభవించాలా: చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి

తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వ్యవహారం సున్నితమైన సమస్య. దీనిపై ఎక్కువ మాట్లాడకూడదనుకున్నా. కొంతమంది కావాలనే భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారు. వేంకటేశ్వరస్వామి విషయంలో తెలిసి కానీ.. తెలియక కానీ తప్పు చేయను. నిద్ర రానప్పుడు ఆయన్ను తలచుకుంటే వచ్చేస్తుంది. రాష్ట్రంలోని అన్ని ఆలయాలను ప్రక్షాళన చేశాం.

హెరిటేజ్‌కు ఏం సంబంధం

తిరుమల లడ్డూ కల్తీకి.. హెరిటేజ్‌కు ఏం సంబంధంప్రభుత్వం నుంచి ఆ సంస్థ ఒక్క పైసా కూడా అడగలేదు. పత్రిక ఉంది కదా అని పెద్ద హెడ్‌లైన్లు పెడుతున్నారు. వాళ్ల ఉద్దేశం బ్రాండ్ దెబ్బతీయడమే. బ్రాండ్ డ్యామేజ్ చేస్తే హెరిటేజ్‌కు నష్టం వస్తుందనేది వాళ్ల భావన" అని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## భాజపా బలపడింది.. ఎక్కువ సీట్లు, ఓట్లు సాధించాం: రామచందర్‌రావు

మొదటి పేజీ తరువాయి

"ఇప్పటి వరకు వెలువడిన ఫలితాల్లో 250 వార్డుల్లో గెలిచాం. సింగిల్ లార్జెస్ట్ పార్టీగా 6 మున్సిపాలిటీల్లో భాజపా నిలిచింది. కరీంనగర్, నిజామాబాద్ కార్పొరేషన్లు కైవసం చేసుకోబోతున్నాం. నారాయణపేట, ఆదిలాబాద్, రాయికల్‌లో మా పార్టీ అభ్యర్థులే ఛైర్మన్లు అవుతారు. ఎక్స్ అఫిషియో, స్వతంత్రుల మద్దతుతో ఛైర్మన్ పదవులు దక్కించుకుంటాం.మున్సిపల్ ఎన్నికల ఫలితాలు భాజపా ఆశించిన మేరకే ఉన్నాయి. కొన్ని జిల్లాల్లో ఫలితాలు ఆశాజనకంగా రాలేదు. మొత్తం వార్డులు, డివిజన్లు కలిపి 350 సీట్లు గెలుస్తున్నాం. త్రిముఖ పోరులో భాజపాకు కొంత నష్టం వాటిల్లింది. ఉమ్మడి ఖమ్మం జిల్లా కొత్తగూడెంలో ఒక డివిజన్, అశ్వారావుపేటలో ఒక వార్డు గెలిచాం. కాంగ్రెస్‌కు అనుకున్న ఫలితాలు రాలేదు.. అనేక చోట్ల హాంగ్ వచ్చింది. తెలంగాణ ప్రజలు మంచి తీర్పు ఇచ్చారు. భాజపాను ఓడించడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లీస్ కలిసి పని చేశాయి. అందుకే బీఆర్ఎస్ ఇన్ని సీట్లు గెలవగలిగింది. హాంగ్ వచ్చిన చోట భాజపా ఎవ్వరికీ మద్దతు ఇవ్వదు. హైదరాబాద్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. పట్టణ ప్రాంతాల్లో భాజపా బలంగా ఉంది. తెలంగాణ ప్రజలు భాజపాను విశ్వసిస్తున్నారు. కచ్చితంగా అధికారంలోకి వస్తాం. మేం ఎవ్వరికీ మద్దతు ఇవ్వం. కానీ మాకు ఎవరైనా మద్దతు ఇస్తామంటే తీసుకుంటాం" అని రామచందర్‌రావు తెలిపారు.

## గాంధీ భవన్‌లో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ ఘన విజయం దిశగా దూసుకెళ్తుండటంతో ఆ పార్టీ కార్యకర్తలు, నేతలు ఉత్సహంతో సంబరాలు చేసుకుంటున్నారు. హైదరాబాద్ గాంధీభవన్.. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కిక్కిరిసి పోయింది. బాణసంచా కాల్చి, ఒకరికొకరు మిఠాయిలు పంచుకుంటూ హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, రాహుల్ గాంధీకి మద్దతుగా నినాదాలతో గాంధీ భవన్ మార్మోగింది.

సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంపై పార్టీ శ్రేణులు ప్రశంసలు కురిపించారు. సీఎం, టీపీసీసీ అధ్యక్షుడి కృషి ఫలితంగానే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పార్టీ శ్రేణులు పేర్కొన్నాయి. జాతీయ నాయకత్వం అందించిన మార్గదర్శకత్వం వల్లే రాష్ట్రంలో కాంగ్రెస్ బలపడిందని నినాదాలు చేశారు. తెలంగాణ ప్రజలు అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టారని నేతలు వ్యాఖ్యానించారు. మున్సిపల్ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ సాధించిన ఈ విజయాలు భవిష్యత్ ఎన్నికలకు బలమైన పునాది వేశాయన్నారు. పార్టీ సీనియర్ నాయకులు వి.హనుమంతరావు, మెట్టు సాయికుమార్, రోహిన్ రెడ్డిలతోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు ఈ సంబరాల్లో పాల్గొన్నారు.

## భారీ మెజారిటీ రావడం ఇదే మొదటిసారి: భట్టి, పొంగులేటి

మొదటి పేజీ తరువాయి

ఐదు నగర పాలక సంస్థల్లో తాము గెలిచామన్న భట్టి, పొంగులేటి.. రెండు కార్పొరేషన్లలో హంగ్ ఏర్పడినట్లు వెల్లడించారు. ఇప్పటికైనా ప్రతి పక్షాలు తప్పుడు ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు.

# గ్రామ అభివృద్ధి కోసం బాధ్యతతో ఆలోచించాలి లేనిపోని ఆరోపణలు సహించం

## » కాంగ్రెస్ మండల అధ్యక్షులు పోచారం వెంకటేశం స్పష్టం



**భారతీయ వెలుగు / బంట్వారం ప్రతినిధి : ఫిబ్రవరి 13**

గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ఐక్యంగా పనిచేయాలని, నిరాధారమైన ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తే మాత్రం సహించబోమని పోచారం వెంకటేశం,మండల అధ్యక్షులు, భారత జాతీయ కాంగ్రెస్ అన్నారు.ఈరోజు కాంగ్రెస్ నాయకుల సమక్షంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ అభివృద్ధి కోసం తాము ఎప్పుడూ ముందుంటామని, ప్రజలకు మేలు చేసే పనులకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. అయితే వ్యక్తిగత ప్రయోజనాల కోసం, రాజకీయ కక్షలతో లేనిపోని ఆరోపణలు చేస్తే వాటిని సహించబోమని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఆయన సర్పంచ్ దుర్గం చెరువు మల్లేశం చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. నిజాలు తెలుసుకోకుండా, వాస్తవాలు పరిశీలించకుండా మాట్లాడటం సరికాదని హితవు పలికారు.ప్రజల మధ్య అనవసర అపోహలు సృష్టించడం గ్రామ అభివృద్ధికి అడ్డంకిగా మారుతుందని హెచ్చరించారు.12వ వార్డులో బోర్ మోటార్ విషయంలో తాము ఎలాంటి అభ్యంతరం ఆబ్జెక్షన్ వ్యక్తం చేయలేదని పోచారం వెంకటేశం స్పష్టంగా తెలిపారు. అయినప్పటికీ చెరువు కాలువను కబ్జా చేశారని తనపై ఆరోపణలు చేయడం పూర్తిగా అవాస్తవమని అన్నారు. ఆ ప్రాంతంలో తనకు స్వంత భూమి ఉందని, ఆ భూమికి సంబంధించిన కొన్ని సమస్యలు ఇంకా పరిష్కారం కావాల్సి ఉందని తెలిపారు. అవి క్లియర్ అయిన తర్వాత, రిజిస్ట్రేషన్ పూర్తయ్యాక మాత్రమే తదుపరి చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. తాము ఎప్పుడూ ప్రజలకు ఇబ్బంది కలిగించే నిర్ణయాలు తీసుకోలేదని, అక్కడ నివసిస్తున్న ప్రజలు తమ బంధువులేనని ఆయన చెప్పారు. అటువంటి పరిస్థితుల్లో తమపై తప్పుడు ఆరోపణలు చేసి ప్రజల మధ్య అపఖ్యాతి కలిగించడం సరికాదని మల్లేశానికి హెచ్చరిక చేశారు చెరువు కట్ట వెడల్పు అంశంపై కూడా ఆయన స్పష్టత ఇచ్చారు. తన చేను దగ్గర చెరువు కట్ట ఎంత వెడల్పు ఉందో ప్రత్యక్షంగా చూసి మాట్లాడాలని సూచించారు. చెరువు నుంచి చెరువు కట్ట వరకు నడుచుకుంటూ వెళ్లి పరిశీలిస్తే వాస్తవ పరిస్థితి ఎవరికైనా స్పష్టంగా తెలుస్తుందన్నరు. ఎవరి పొలం దగ్గర ఎంత వెడల్పు ఉందో, ఎవరు నిబంధనల మేరకు ఉన్నారో అందరికీ అర్థమవుతుందని తెలిపారు.గ్రామ అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని పోచారం వెంకటేశం అన్నారు. అభివృద్ధి పనులను అడ్డుకునే విధంగా తప్పుడు ఆరోపణలు చేయడం వల్ల గ్రామానికి నష్టం జరుగుతుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ గ్రామ సంక్షేమం, ప్రజా ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు.ఈ అన్ని విషయాలను కాంగ్రెస్ నాయకుల సమక్షంలో జరిగిన మీడియా సమావేశంలో ప్రజలకు, మీడియాకు వివరంగా తెలియజేశామని ఆయన తెలిపారు. ఇకపై కూడా గ్రామ అభివృద్ధికి సహకరిస్తామని, అయితే లేనిపోని ఆరోపణలు చేస్తే తగిన రీతిలో సమాధానం ఇస్తామని పోచారం వెంకటేశం స్పష్టం చేశారు

# నేరేడుచర్ల 14వ వార్డులో జనసేన అభ్యర్థి సరికొప్పుల విజయలక్ష్మీ విజయం



**భారతీయ వెలుగు, నేరేడుచర్ల, ఫిబ్రవరి 13:**

మున్సిపల్ ఎన్నికల్లో నేరేడుచర్ల 14వ వార్డు నుంచి జనసేన పార్టీ తరపున పోటీ చేసిన సరికొప్పుల విజయలక్ష్మి నాగేశ్వర రావు గెలుపొందారు. ఈ సందర్భంగా జనసేన నుంచి గెలుపొందిన విజయలక్ష్మీ నాగేశ్వర్ రావుకు విబిజి ఫౌండర్ మడిపడిగె రాజు అభినందనలు తెలియజేశారు. విజయలక్ష్మి గెలుపునకు సహకరించిన ఓటర్లకు, జనసేన కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ అభిమానులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. విజయలక్ష్మీ కి పార్టీ టికెట్ ఇచ్చి ఎన్నికల్లో గెలిపించే విధంగా తొడ్పాటు అందించిన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు విబిజి ఫౌండర్ మడిపడిగె రాజు కృతజ్ఞతలు తెలియజేశారు.

# సైబరాబాద్ పోలీస్ ల 23 ఏళ్ల ప్రస్థానం..

» అధికారులు కట్టుదిట్టమైన పనితీరు, సమర్థతతో కమిషనరేట్‌కు విశిష్ట స్థానం డిజిపి శివధర్ రెడ్డి
» అత్యాధునిక సాంకేతికతతో ప్రత్యేక గుర్తింపు
» టీ హబ్ లో పూర్వ సీపీలకు సన్మానం
» సైబరాబాద్ పోలీస్ చరిత్ర,







**భారతీయ వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి**

సైబరాబాద్ పోలీస్ సేవల 23 ఏళ్లు... ఆధునిక పోలీసింగ్‌కు ప్రతీకగా ఎదిగిన కమిషనరేట్

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ 24వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం టీ-హబ్‌లో ప్రత్యేక స్మారక కార్యక్రమాన్ని నిర్వహించారు.

ముఖ్య అతిథిగా డీజీపీ శివధర్ రెడ్డి హాజరుకాగా, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్‌తో పాటు మాజీ కమిషనర్లు, సీనియర్ రిటైర్డ్ అధికారులు పాల్గొన్నారు. మాజీ డీజీపీ డా. ఎం. మహేందర్ రెడ్డి, ఎస్. ప్రభాకర్ రెడ్డి, ద్వారకా తిరుమలరావు, స్పెషల్ హోం సెక్రటరీ సీవీ ఆనంద్, వి. నవీన్ చంద్ర, సందీప్ శాండిల్యా తదితరులు కమిషనరేట్ అభివృద్ధి ప్రయాణాన్ని స్మరించుకున్నారు.ఈ సందర్భంగా మాజీ కమిషనర్లు మాట్లాడుతూ వేగంగా అభివృద్ధి చెందుతున్న నగర అవసరాలకు అనుగుణంగా సాంకేతిక ఆధారిత ఆధునిక పోలీసింగ్ అమలు చేయడం ద్వారా సైబరాబాద్ పోలీస్ ప్రత్యేక గుర్తింపు సాధించిందని తెలిపారు. ప్రజలతో సాన్నిహిత్యం, పారదర్శకత, వేగవంతమైన సేవలే సమర్థ పోలీసింగ్‌కు బలమని పేర్కొన్నారు.డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ సైబరాబాద్‌లో సేవలందించిన అధికారులు కట్టుదిట్టమైన పనితీరు, సమర్థతతో కమిషనరేట్‌కు విశిష్ట స్థానం తీసుకువచ్చారని, అంతర్జాతీయ స్థాయిలో కూడా సైబరాబాద్ పోలీసింగ్‌కు గుర్తింపు లభించడం ఇందుకు నిదర్శనమని తెలిపారు. మాజీ డీజీపీ డా. మహేందర్ రెడ్డి 2003 మెట్రోపాలిటన్ చట్టం కింద కమిషనరేట్ ఏర్పాటుతో ఆధునిక పోలీసింగ్‌కు బలమైన పునాది పడిందని గుర్తుచేశారు.సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ మాట్లాడుతూ ఐటీ కేంద్రంగా అభివృద్ధి చెందిన సైబరాబాద్ ప్రాంతంలో పరిశ్రమలతో సమన్వయం, సైబర్ భద్రత బలోపేతం, సాంకేతిక వినియోగం ద్వారా ప్రజా సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో సైబరాబాద్ పోలీస్ చరిత్ర, ముఖ్య విజయాలు, ప్రాధాన్య కార్యక్రమాలను ప్రతిబింబించే ప్రత్యేక స్లైడ్ షోను ప్రదర్శించగా, అనంతరం అతిథులను సన్మానించారు.

మొత్తంగా, రెండు దశాబ్దాలకు పైగా సాగిన ప్రయాణంలో సాంకేతికత, సమన్వయం, ప్రజా సేవలను ఆధారంగా చేసుకుని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధునిక పోలీసింగ్‌కు ఒక ప్రమాణంగా నిలుస్తోందని పలువురు అధికారులు అభిప్రాయపడ్డారు.

# మహాశివరాత్రి మహా జాగరణ ప్రాంగణం సందర్శన,దర్శనం



**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి,అనపర్తి/పెదకాకాని):**

మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని మహా వంశీ కృష్ణ ఆధ్వర్యంలో "శివోహం"కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి జాగరణ యొక్క ముఖ్య ఉద్దేశం,శివ తత్వం ప్రచారం, భక్తితత్వం దాని అంతరార్థం ప్రజలకు చెప్పాలనే ఉద్దేశంతో మహా అద్భుతంగా ఏర్పాటు చేయడం గొప్ప విషయమని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం బాపట్ల నియోజకవర్గం పెదకాకాని నంబూరు దశావతార టెంపుల్ గ్రౌండ్స్ లో మహా గ్రూప్స్ అధినేత మారెళ్ళ వంశీకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శివోహం మహాశివరాత్రి మహా జాగరణ సందర్భంగా ఏర్పాట్లు చేస్తున్న ప్రాంగణం అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మాజీ మంత్రి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి సందర్శించి, స్వామివారిని దర్శించుకున్నారు.

# రెండు రోజుల పాటు మర్పల్లి రైల్వే గేటు మూసివేత ఫిబ్రవరి 14 ఉదయం నుంచి 16 ఉదయం వరకు రాకపోకలు నిలిపివేత



**భారతీయ వెలుగు / బంట్వారం ప్రతినిధి : ఫిబ్రవరి 13**

మర్పల్లి పరిసర ప్రాంతాల ప్రజలకు ముఖ్య సమాచారం. దక్షిణ మధ్య రైల్వే ఆధ్వర్యంలో చేపట్టనున్న రైల్వే పట్టాల మరమ్మత్తు పనుల నేపథ్యంలో మర్పల్లి రైల్వే గేటును తాత్కాలికంగా మూసివేయనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు.నేటి నుంచి అనగా ఫిబ్రవరి 14 ఉదయం 6 గంటల నుండి ఈ రైల్వే గేటు పూర్తిగా మూసివేయబడుతుందని వెల్లడించారు. రైల్వే పట్టాల భద్రతతో పాటు ప్రయాణికుల రక్షణ దృష్ట్యా ఈ మరమ్మత్తు పనులు చేపడుతున్నట్లు తెలిపారు.వాహనదారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి రైల్వే గేటు మూసివేత కారణంగా వాహనదారులు, పాదచారులు కొంత ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకొని ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించుకోవాలని రైల్వే సిబ్బంది విజ్ఞప్తి చేశారు.

ముఖ్యంగా పాఠశాల వాహనాలు, అత్యవసర సేవల వాహనాలు మరియు నిత్య ప్రయాణికులు తమ ప్రయాణ ఏర్పాట్లను ముందుగానే సర్దుబాటు చేసుకోవాలని సూచించారు. ఫిబ్రవరి 16న గేటు తిరిగి ప్రారంభం రైల్వే పట్టాల మరమ్మత్తు పనులు పూర్తయిన అనంతరం ఫిబ్రవరి 16 ఉదయం 6 గంటలకు మర్పల్లి రైల్వే గేటును తిరిగి ప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకురానున్నట్లు అధికారులు తెలిపారు. రైల్వే అధికారులు చేపడుతున్న పనులకు ప్రజలు సహకరించి పనులు సజావుగా పూర్తయ్యేలా సహాయపడాలని కోరారు.

# సైబరాబాద్ మునిసిపల్ కమిషనర్ ని కలిసిన మిద్దెల



**భారతీయ వెలుగు ప్రతినిధి శేరి లింగంపల్లి**

నూతనంగా ఏర్పడిన సైబరాబాద్ మునిసిపల్ తొలి కమిషనర్ జి సృజన ను బి ఆర్ ఎస్ శేరిలింగంపల్లి ఉపాధ్యక్షులు మిద్దెన మల్లారెడ్డి. నాయకులు కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేశారు. కొండాపూర్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ అల్లావుద్దీన్ పటేల్ , చారి లక్ష్మీ , కమల, రాము , షబ్బీర్ ముఖిద్ కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించగలరని సైబరాబాద్ కమిషనర్ ని క మిద్దెల మల్లారెడ్డి విజ్ఞప్తి చేశారు. అందుకు స్పందించి అభివృద్ధికి సహకరిస్తాం అని తెలియపరచడం ఎంతో సంతోషకరమైన విషయమని మిద్దెల మల్లారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# ఎన్నికలవేళ తంటాలు పడుతున్న ఆశావాహులు



**భారతీయ వెలుగు శేరి లింగంపల్లి ప్రతినిధి**

గ్రేటర్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజలకు చేరువ అవ్వటం కోసం మేమున్నాం అంటూ ముందుకు వస్తున్న కొందరు నాయకులు చేస్తున్న వింత ధోరణి దోమల నివారణ రసాయనాలు పిచికారి చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని శేరిలింగంపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మన్నేపల్లి సాంబశివరావు ఆరోపించారు. ఇన్నాళ్లు ప్రజల బాగోగులు పట్టించుకోని అవకాశవాదులు ఇప్పుడు మేమేదో ఉద్ధరిస్తామనే భ్రమలో రోజుకో నాయకుడు వచ్చి దోమల ముందు పేరుతో పలు రకాల రసాయనాలు పిచికారి చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం మాడుతున్నారని ఆరోపించారు. డ్రైనేజ్ క్లీనింగ్ కాలనీలలో పేరుకుపోయిన చెత్త, దుమ్ము ఎత్తివేత పనుల పేరుతో డ్రైనేజ్ క్లీనింగ్ చేస్తున్నారు. ప్రజల అవసరాలు తీర్చాల్సిన మున్సిపల్ అధికారులు, ఎమ్మెల్యే , కార్పొరేటర్ గా గెలిచిన నాయకులు చేయవలసిన పనులు ప్రజల బాగోగులు చూడవలసిన మునిసిపల్ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. మునిసిపల్ కు సంబంధం లేని వ్యక్తులు బయట వ్యక్తులు నకిలీ రసాయనాలు పిచికారి చేస్తుంటే ఎమ్మెల్యేగా ఉనత పదవిలో ఉండి రిబ్బన్ కటింగ్లు దోమల ముందు యంత్రాలను ప్రారంభించడం జరుగుతుంది. ఇట్టి పనుల్లో అధికారులు ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నించారు. బయట వ్యక్తులు పిచికారి చేసే రసాయనాల వల్ల ప్రజలకు ఏమైనా రోగాలు వ్యాపించి ఇబ్బందులు ఎదుర్కొంటే బాధ్యులు ఎవరని అనుమానం వ్యక్తం చేయటం జరిగింది. స్వార్థ ప్రయోజనాలకోసం ప్రజల ప్రాణాలతో చలగాటలు చేయటం మంచిది కాదని హెచ్చరిస్తున్నాం. రకరకాల రసాయనాలు పిచికారి చేస్తుంటే ప్రజల రోగాల బారిన పడే అవకాశం ఉందని అధికారులు స్పందించి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. మునిసిపల్ అధికారులు చేయాల్సిన పనులు ప్రైవేటు వ్యక్తులు చేస్తుంటే చూస్తుంటారా అధికారులకు బాధ్యత లేదా వీటిపై విచారణ జరపాలని ప్రజల తరపున డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అధికారులకు ఆదేశాలు ఇచ్చి చర్యలు తీసుకునే విధంగా చూడాలని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

మన్నేపల్లి సాంబశివరావు. ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

# ప్రేమ పేరుతో హింస ఆపాలి.గీత మహేందర్,

**భారతీయ వెలుగు / బంట్వారం ప్రతినిధి : ఫిబ్రవరి 13**



ప్రేమ పేరుతో జరుగుతున్న హత్యలు, ఆత్మహత్యలు సమాజాన్ని కలవరపెడుతున్నాయని గీత మహేందర్ పేర్కొన్నారు. శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆమె మాట్లాడుతూ, కులం, హోదా, ఆర్థిక స్థితి వంటి కారణాలతో ప్రేమికుల మధ్య విభేదాలు పెరిగి హింసాత్మక ఘటనలకు దారితీస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రేమించి పెళ్లి చేసుకుంటానని నమ్మించి తరువాత మోసం చేయడం, కుటుంబ లేదా సామాజిక ఒత్తిళ్ల కారణంగా వెనక్కి తగ్గడం, కొన్ని సందర్భాల్లో హత్యలకు పాల్పడడం వంటి ఘటనలు తరచుగా జరుగుతున్నాయని ఆమె అన్నారు. ఇటువంటి చర్యలు యువతలో తీవ్ర మానసిక కలతలకు కారణమవుతున్నాయని తెలిపారు. సినిమాలు, సామాజిక మాధ్యమాలు, ధారావాహికలు ప్రేమను సానుకూల దృక్పథంతో చూపించాల్సిన అవసరం ఉందని ఆమె సూచించారు. కలిసి జీవించలేకపోతే పరస్పర గౌరవంతో విడిపోవడం నేర్చుకోవాలని, హింస ఏ సమస్యకూ పరిష్కారం కాదని స్పష్టం చేశారు. ప్రేమ కోసం హత్యలు గానీ, ఆత్మహత్యలు గానీ సరైన మార్గం కాదన్నారు. చరిత్రలో ఆదర్శంగా నిలిచిన దంపతులను యువత ఆదర్శంగా తీసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. కారల్ మార్క్స్ జెన్నీ మార్క్స్, సావిత్రిబాయి పూలే జ్యోతిరావు పూలే, అలాగే డా. బి.ఆర్. అంబేద్కర్ రమాబాయి అంబేద్కర్ దంపతుల జీవితం ప్రేమ అనేది పరస్పర గౌరవం, నమ్మకం, అంకితభావానికి ప్రతీక అని తెలియజేస్తుందని ఆమె పేర్కొన్నారు.ప్రేమ హింసకు కాదు, సమాజ నిర్మాణానికి దోహదపడాలన్నదే తమ ఆశయమని గీత మహేందర్ స్పష్టం చేశారు.హింసను రూపుమాపుదాం ప్రేమను ప్రేమిద్దాం,

# "నిజం ఒకటే నిలుస్తుంది"అబద్ధం "ఒకరోజే మెరుస్తుంది" - మాజీ ఎమ్మెల్యే "సత్తి"

**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (సత్తి వెంకటరెడ్డి,అనపర్తి):**



అనపర్తి గొలుగూరి బాపిరాజు విద్యా సంస్థల యాజమాన్యం రోడ్లు భవనాల శాఖకు చెందిన స్థలం ఆక్రమించడం జరిగిందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చేస్తున్న ఆరోపణలను మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఖండించారు. శుక్రవారం అనపర్తి వైయస్సార్సీపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఆక్రమణ ఎవరు చేసిన మేము మద్దతు ఇవ్వమని, అయితే ఇతరులపై ఆరోపణలు చేసే ముందు ఎమ్మెల్యే తన గతాన్ని గుర్తుచేసుకోవాలని అన్నారు. 2017- 18 లో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో స్వయంగా ఆయన దంపతులు అదే(ఆరోపిస్తున్న ఆక్రమణ)స్థలంలో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి మొక్కలు నాటాలని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. ఆక్రమణ స్థలం అనే విషయం తెలియకుండానే నక్షత్రవనం పేరుతో మొక్కలు నాటారా అని ప్రశ్నించారు.నిజం ఒకటే నిలుస్తుంది,అబద్ధం ఒకరోజే మెరుస్తుంది ఇది గుర్తుపెట్టుకో అంటూ ఎమ్మెల్యే పై మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యలు చేశారు.అనంతరం ఎమ్మెల్యే సతీ సమేతంగా 2017-18 లో శాస్త్రోక్తంగా పూజలు చేసి జిబిఆర్ విద్యాసంస్థల వద్ద నక్షత్ర వనంలో మొక్కలు నాటిన ఫోటోలు విడుదల చేశారు.

భారతీయ వెలుగు
శనివారం ఫిబ్రవరి 14, 2026

# దేశ వ్యాప్తంగా కల్తీ ఆహార పదార్థాల విక్రయాలు..!

» తెలంగాణ రాష్ట్రం తాండూర్ నందు నమోదు అయిన కేసు
» టాస్క్ ఫోర్స్ పోలీసుల కంట పట్టుబడ్డ కల్తీ బన్ను విక్రయాలు
» కల్తీ కోవా బన్ను తింటే ఒళ్ళు గుల్ల..!
» ఆరోగ్యం ఉండాలంటే దానివైపు చూడొద్దు మల్ల..!!
» అగ్వగా అని ఆశపడితే అంతిమ యాత్రనే
» ఆరోగ్య నిపుణుల హెచ్చరిక - పెడచ్చేవినా పెడితే పాడే ఎక్కుడే

**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో/వికారాబాద్, ఫిబ్రవరి:13,**
దేశ వ్యాప్తంగా ఆహార పదార్థాలు కల్తీ చేసి విక్రయాలు..! నిర్వహించి కోట్లకు పండుగ ఎత్తిన వారు కొందరైతే, దేశం, ధర్మం పై వివక్షతో ఉన్న వారు కొందరు ఇదే అదనుగా రెండు విధాలుగా సక్స్ ఎస్ పొందవచ్చన్న లక్షంతో మత చాందసవాధులు ఈ కల్తీ వ్యాపారం ఎంచుకుని, వైరి మతాల మనుషులను అంతం చేసే దుస్సాహసాలకు పాల్పడుతున్నా రనే ఆరోపణలు సోసియల్ మీడియాలో చెక్కర్లు కొడుతున్న ప్రస్తుత తరుణంలో తాజాగా...తెలంగాణ రాష్ట్రం తాండూర్ నందు నమోదు అయిన పోలీస్ కేసును పరిశీలిస్తే పలు, అనుమానాలకు దారితిస్తుంది.టాస్క్ ఫోర్స్ పోలీసుల కంట పడ్డ కల్తీ బన్ను విక్రయాలు, కల్తీ కోవా బన్ను తింటే ఒళ్ళు గుల్ల..! కావడం తప్పదని, ఆరోగ్యంగా ఉండాలంటే దానివైపు చూడొద్దు మల్లా అంటూ ఆవుపాలతో చేసినా కోవా అగ్వగా దొరుకుతుంది అని ఆశపడితే అంతిమ యాత్రకు సిద్దమైనట్లు భావించాలనే, ఆరోగ్య నిపుణుల హెచ్చరికలు, విని జాగ్రత్త పడకపోతే పాడే ఎక్కుడు తప్పదని ముచ్చట్లు ఓ వర్గం ప్రజల్లో ఆందోళన కలిస్తుందని, పలువురు



పేర్కొంటున్నారు. పాలతో చేసిన కోవాబన్ రూ.10కే అంటూ ఇంతపెద్ద వ్యాన్‌పైన భారీగా సినిమా యాక్టర్ల ఫ్లెక్సీతో మంచి ఆకర్షణీయంగా కనిపిస్తున్నందుకు, పది రూపాయలకు ఈ రోజుల్లో ఏమొస్తుందనుకుంటూ పాపం ఆత్రంగా ఆ కోవాబన్ను కొనుక్కుంటున్నారు. చాలామంది అమాయకులు. వీరి అమాయకత్వమే ఆ బన్ అమ్మేవారి వ్యాపారం మూడు పువ్వులు... ఆరు కాయలుగా వీధి వ్యాపారం సాగుతోంది. ఆ కల్తీ కోవా బన్ తిని జనానికి అనారోగ్యం పాలవు తున్నారనే ప్రచారం జరుగుతుంది. ఈ సంఘటన వెలుగు చూడటానికి కేంద్ర భిందువుగా తెలంగాణలోని తాండూరులో కల్తీ కోవా తయారు చేస్తున్న కేంద్రాలపై ఇటీవల టాస్క్ ఫోర్స్ దాడులు చేసి ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ వెల్లడించారు. తాండూరు పోలీస్ స్టేషన్ పరిధిలో కల్తీ కోవా తయారు చేసి విక్రయిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారంతో టాస్క్ ఫోర్స్ బృందం రంగంలోకి దిగి ఆకస్మిక దాడులు నిర్వహించింది. ఈ తనిఖీల్లో సుమారు 120 కిలోల కల్తీ కోవాను స్వాధీన పర్చుకున్నారు. ఆహారాన్ని కల్తీ చేసి ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతూ అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్న రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన ప్రకాష్ విష్ణు (పూర్తి ఆధారాలు) అనే వ్యక్తితో పాటు హైదరాబాద్ చంద్రాయణగుట్ట నివాసి మహమ్మద్ సల్మాన్ అనే వ్యక్తిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం స్వాధీనం చేసుకున్న కల్తీ కోవాతో నిందితులను తాండూరు పోలీసులకు అప్పగించారు.ఇప్పుడు అసలు విషయానికి వద్దాం. ఈ రకమైన కల్తీ కోవాతో బన్ తయారు చేసి విక్రయిస్తున్న కొందరు వ్యాపారుల బండారాన్ని బయటపెట్టిన ఒక మీడియా సంస్థపై ఓ మతపరమైన సంస్థ స్పందించింది. ఇది కల్తీ బన్ అని మీకెలా తెలుసూ..? అంటూ ప్రశ్నిస్తూ కూ - విమర్శలు చేస్తున్నారు. ఇక్కడొక వాస్తవాన్ని గమనించాలి. నాణ్యత గల కోవా ధర హైదరాబాదులో కిలో రూ:250 నుండి మంచి నాణ్యత గల కోవా కిలో రూ:400 వరకూ ధర పలుకుతుంది. రూ:10కే కోవా బన్ అమ్మేవారు కేజీ రూ:220 విలువ చేసే తక్కువ నాణ్యత గల కోవాతో బన్స్ తయారు చేసిన ప్పటికీ, మనం ఎన్ని రకాల లెక్కలు వేసుకున్నా కచ్చితంగా రూ:10కి కోవాబన్ అమ్మితే కనీసం బన్ తయారు. చేసేందుకయ్యే ఖర్చులు కూడా గిట్టుబాటు కావు, అనేది వ్యాపారుల లెక్కలు తెలుపు తున్నాయి. అందువల్ల కల్తీ కోవా వాడకతప్పదు.అది తిన్న జనం ఆరోగ్యం గుల్లకాక తప్పదు. పైన తెలిపిన కేసు మాత్రమే గాకుండా, మరో కేసులో ఓ వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. తెలంగాణ లోనే నిందితుడు ఏపీలోని కర్నూలు నుంచి వచ్చి తెలంగాణలోని మేడారంలో కోవా బన్స్ అమ్ముతున్నాడు. నిందితులు రోజుకు సగటున 500-1000 బన్స్ అమ్ముతూ 3 రోజుల పాటు సుమారుగా రెండు వేల పైచిలుకు బన్స్ అమ్మినట్లు సమాచారాన్ని పోలీసులు రాబట్టారు. ప్రతి బన్ కి రూ:3 లాభంతో అనుకుంటే 2 వేల బన్స్ పై రూ.6,500 వరకూ లాభం సంపాదించినట్టు వివరాలిచ్చారు. కర్నూలు నుంచి మేడారానికి రానుపోను 900 కి.మీ దూరం ఉంటుంది. ఈ ప్రయాణానికి పెట్రోల్ ఖర్చులు, టోల్ గేట్ ఖర్చులు, ఆ పైన వ్యాపారికి ఉండేందుకు, సరుకు తరలించే వ్యాన్, గొడౌన్‌కి వేలల్లో ఖర్చులు అవుతాయి. ఇన్ని ఖర్చుల మధ్య కల్తీ చెయ్యకుండా కేవలం రూ:10కే మంచి నాణ్యత గల కోవాబన్ తయారు, చెయ్యడం సాధ్యమేనా?అనే సందేహామ్ వస్తుంది. లాభం లేకుండా ఎందుకు అమ్ముతారు అనే అనుమానం రావడం సర్వసధారణం..!? వ్యాపారం అంటేనే లాభాలు పొందాలనే లక్ష్యం, కేవలం వందల రూపాయల లాభానికి ఏపీ నుంచి ఇంతదూరం వస్తారా..? అనేది ఆలోచించాలి. ఇదంతా ఇలా ఉంటే, ఈ వ్యవహారంలో నిందితులకు మద్దతునిస్తూ ఎస్ డిపిఐ సంస్థ రంగంలోకి దిగింది. ప్రెస్ మీట్ పెట్టి ఈ కల్తీ వ్యవహారాన్ని ప్రజలకు చూపించిన ఒక మీడియా సంస్థకు హెచ్చరిక కూడా జారీ చేసింది. కేరళ రాష్ట్రం నుంచి దేశమంతా విషబీజాలు నాటుతున్న ప్రముఖ ఉగ్రవాద సంస్థ పిఎఫ్ఐ తీవ్రవాద సంస్థ కి అనుబంధ సంస్థ అయిన ఎస్ డిపిఐ కి ఈ కల్తీ కోవాబన్ వ్యాపారులతో సంబంధమేంటి..? పోలీసులే రంగంలోకి దిగి, కల్తీ కోవాను పట్టుకుని కేసులు నమోదు చేసి దర్యాప్తు సాగిస్తుండ గా మధ్యలో ఎస్ డీపీఐ కి బాధేంటి..? అనే అనుమానిస్తూ పోలీసులు నిశితంగా పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఇదంతా చూస్తుంటే దీని వెనుక పెద్ద వ్యవహారం, కుట్ర ఉన్నట్టు కనిపిస్తోంది. ఒక్క కోవాబన్ మాత్రమే కాదు, ఇంకా ఎన్నెన్నో రకాల ఆహారపదార్థాలను కల్తీ చేస్తూ ప్రజలను నిర్వీర్యుల్ని చేస్తున్నారు.అంటూ హిందూ సంఘాలు,దేవధాయ-ధార్మిక శాలలు సనాతన ధర్మ భద్దులారా జాగ్రత్త అంటూ హెచ్చరిస్తున్నారు.

**బన్ వల్ల అనర్థాలు :-**
కోవా బన్ను లో వాడే పదార్థాలలో మైదా, చెక్రిన్, రిఫైన్డ్ ఆయిల్ ఇందులో రిఫైన్డ్ ఆయిల్ తో కోవా లాగా డైరెక్ట్ గా తినిపిస్తున్నారు. స్కిమ్మ్డ్ మిల్క్ పౌడర్ అతికొద్ది మొత్తంగా రిఫైండ్ ఆయిల్, నీళ్ళ, మైదా పిండి అన్నీ కలిపి దాంట్లో పాల వాసన కోసం వాడే కెమికల్స్:- డయాసిటైల్, లాక్టోన్స్, వానిలిన్, బ్యూటిరిక్, యాసిడ్ వంటి వాటితో వచ్చే జబ్బులు పాంక్రియాస్ దెబ్బతింటుంది, కిడ్నీలు పోతాయి, వీర్యకణాల కౌంట్ తగ్గుతుందని,పిల్లలు పుట్టక పోవడం వంటి అనర్దాలు తలెత్త నున్నట్లు నిపుణులు ప్రకటించారు.పైన కెమికల్స్ వాడాడం వలన అది అచ్చం కోవా లా ఉంటుందని వాసన కూడా కోవా వాసనే వస్తుంది, కల్తీని గుర్తించనంతగా...ఒక కిలో డూప్లికేట్ కోవా తయారీకి 40 నుంచీ 50 రూపాయలు ఖర్చు ఆవుతుంది. అంటే 10 గ్రాముల కోవా వాడితె 50 పైసలు కాగాబన్ను తయారీకి రూపాయి వరకూ ఖర్చులు అవుతాయి. జీతాలు బండి ఖర్చు వగైరాలు అన్నీ పోయినా...ఈ వ్యాపారం ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని ఫణంగా పెట్టి రోజూ 2,3 వేలు సంపాదించు కుంటాడు. పత్రికలు, మీడియా సామాన్యులు మనలాంటి వాళ్ళు బయటపెడితే హిందువులలోనే లౌకిక ముసుగులో ఉన్న ఉత్సాహ వంతులు, కల్తీ గాళ్లను సమర్ధిస్తూ మనల్ని బూతులు తిడతారు. రోడ్డెక్కు తారని ఆరోపణలు వెల్లువత్తు తున్నాయి. హిందువులు మతోన్మాద పీఎఫ్ఐ -ఎస్ డీపీఐ లను కాపాడడానికి ముందుకు మైనార్టీ, లెఫ్ట్ సంఘాలు దేశంలో మాకు చోటు లేదా అంటూ ఆందోళనలు నిర్వహించడం పరిపాటిగా మారిందని హిందూ సంఘాలు ఆరోపిస్తున్నాయి. వాళ్ళు ప్రతి చోటా మతపరమైన యుద్ధాన్నే చేస్తున్నారు. వాళ్లకు రక్షణగా కల్తీహిందువులే ఉంటున్నారు. కోవా బన్ను జీర్ణ క్రియకు శాపం. మైదా తో పేగులు నాశనం అవుతాయి, తీపి కోసం చెక్రిన్ వాడటం నరాలకు ప్రమాదం. చిన్నపిల్లలు తింటే వచ్చే పరిణామాలు దారుణంగా ఉంటాయి, వారికి ఉన్న సహజ రోగనిరోధక శక్తివలన వెంటనే ప్రమాదం బయట పడదు. కల్తీ వ్యాపారాన్ని మతం రంగు పులిమి అభిమానంతో సమర్ధించ కండని నిపుణులు విజ్ఞప్తి చేస్తున్నారు. మూలం: ఉత్తిష్ట భారత పేజీ నుంచి సేకరించడం జరిగింది. ఇది సాఫ్ట్ ఫుడ్ జిహాద్ గా భావించాలని వారు హెచ్చరించారు.

# మహీ మానిత తల్లి - పోలేపల్లి ఎల్లమ్మ



» సీడే ఉత్సవానికి భారీగా భక్తజనం హాజరు
» రేణుక ఎల్లమ్మ నామస్మరణతో మారుమోగిన ఆలయ ప్రాంగణం పసుపు బండారు గవ్వలను సీడే పై ప్రోక్షణ
» మొక్కులు చెల్లించుకున్న భక్తులు భారీ బందోబస్తు నడుమ కొనసాగిన సీడ ఉత్సవం





**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో/వికారాబాద్,ఫిబ్రవరి:13,**
మహిమాణిత్వం కలిగిన స్వయంభుగా వెలసిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జననం జాతరలో ప్రధాన ఘట్టమైన సీడే ఉత్సవం శుక్రవారం భక్తులు ఘనంగా నిర్వహించారు. రాతి రూపంలో కొలువైన అమ్మవారు, భక్తజనంకు కల్పవల్లి. కోరిన కోరికలు తీర్చే సిరుల తల్లిగా ప్రసిద్ధిగాంచిన అమ్మ పోలేపల్లి ఎల్లమ్మ తల్లి బ్రహ్మోత్సవాలకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. రాష్ట్రంలోని పలు జిల్లాలతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన భక్తులు భారీగా హాజరయ్యారు. శివసత్తుల శిగాలు, పోతురాజుల నృత్యాల నడుమ బోనాలు ఘటాలు, నెత్తిన ఎత్తుకొని అమ్మవారికి సమర్పించారు. సిడే కార్యక్రమంలో భాగంగా సిడేకు తొట్టెలగట్టి అందంగా తయారు, చేసి గురువారం ఊరేగింపుగా తీసుకువచ్చి ఎల్లమ్మ తల్లి నిజరూప ఉత్సవ మూర్తిని తొట్టెలలో ఉంచి, శుక్రవారం దేవాలయం చుట్టూ ఐదు ప్రదక్షిణాలు చేశారు. తల్లి రేణుక ఎల్లమ్మ రావమ్మ అంటూ భక్తుల కోర్కెలు, జమ్మిడిక నాదాలు ఒగ్గడోలు చెప్పులతో ఎల్లమ్మ జాతర ప్రాంగణం అమ్మ నామస్మరణంతో మారుమోగింది. ఈ క్రమంలో గవ్వలు, పసుపు బండారు కలిపి సీడే పై చల్లారు. దీంతో ప్రాంగణం అంతా పసిడి మయంగా మారింది. సిడే ప్రారంభం నుండి చివర వరకు శివసత్తుల, ఆటలు అందర్నీ ఆకట్టుకున్నాయి. భారీ బందోబస్తు నడుమ మహోత్సవం సాగింది. దాదాపుగా 300 మంది పోలీసులు ఈ ఘట్టంలో పాల్గొన్నారు. వికారాబాద్, నారాయణ పెట్, నాగార్ కర్నూల్ చెందిన పోలీస్ సిబ్బంది, జాతర ఉత్సవాలలో విధులు నిర్వహిస్తున్నారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం అమ్మవారి రథోత్సవ కార్యక్రమం ఉన్నట్లు ఈవో రాజేందర్ రెడ్డి తెలిపారు. అమ్మవారి ఆలయం నుండి హకీంపేట ప్రధాన చౌరస్తా వరకు కార్యక్రమం సాగుతుంది. ఈ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. పోలీసుల బందోబస్తు నడుమ రథోత్సవం కార్యక్రమం సాగనుంది.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం పట్ల హర్షం

**- టీ పీసీసీ ఉపాధ్యక్షులు నవాబ్ ముజాహిద్ అలంఖాన్**



**భారతీయ వెలుగు, హైదరాబాద్, ఫిబ్రవరి 13:**
తెలంగాణ మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవడం పట్ల తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు, వికారాబాద్ మున్సిపల్ ఎలక్షన్ కోఆర్డినేటర్ నవాబ్ ముజాహిద్ అలంఖాన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో వికారాబాద్ మున్సిపల్ ఎన్నికల కోఆర్డినేటర్ గా అన్ని వార్డుల్లో స్థానిక శాసనసభ్యులు, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తో కలిసి ప్రచారం నిర్వహించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాల వల్లే తెలంగాణ వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీ కార్పొరేషన్లలో, అదేవిధంగా వికారాబాద్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక స్థానాల్లో ప్రజలు పట్టం కట్టారని అన్నారు. రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలు కైవసం చేసుకుంటుందని నవాబ్ ముజాహిద్ అలంఖాన్ ధీమా వ్యక్తం చేశారు.

# తెలంగాణ అధికారాన్ని ఒడిసి పట్టిన హస్తం

- వికారాబాద్ ప్రతినిథులు - ఇకారం ఎనకబాటు తొలిగేనా
- కాంగ్రెస్ 66, బిఆర్ఎస్ 13, బీజేపీ 02, స్వతంత్రులు 02 గెలుపు
- సీఎం, సభాపతి నాయకత్వం పటిష్టం
- ఫలితాలె ధర్పణం అంటున్న పార్టీ శ్రేణులు









**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో/వికారాబాద్, ఫిబ్రవరి:13,**
తెలంగాణ రాష్ట్రంలో అధికారాన్ని ఒడిసి పట్టిన హస్తం పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పతిష్టంగా ఉందనే సాంకేతాలను ఆ పార్టీ ఢిల్లీ పెద్దలకు నమ్మకాన్ని కల్గిస్తుందని అధికార పార్టీ నాయకులు పేర్కొంటున్నారు. శుక్రవారం వెలువడిన మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో అత్యధిక స్థానాలు గెలుచున్న అధికార కాంగ్రెస్ పార్టీ కి ప్రతిపక్ష పార్టీలు దరి దాపుల్లోకి రాలేకపోయాయి. కాంగ్రెస్ 66,బిఆర్ఎస్ 13, బీజేపీ 02, స్వతంత్ర అభ్యర్థులు 02, విజయం సాధించారు. 7 కార్పొరేషన్ ల నందు 03, హస్తాగతం చేసుకోగా, మిగతా 04 కార్పొరేషన్ ల నందు హంగ్ ఏర్పడే పరిస్థితులు నెలకొన్నాయి. ఏ పార్టీకి స్పష్టమైన మెజార్టీ రాలేదు. చాలా చోట్ల మున్సిపల్ పట్టణాల్లో హంగ్ పాలకవర్గాలు ఏర్పడే పరిస్థితులు నెలకొన్నాయి.వికారాబాద్ జిల్లా నుండి ఎన్నికైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ లు మహానగరం హైదరాబాద్ కు ఏంటి పెట్టుకొని ఉన్న వికారాబాద్ జిల్లా అన్ని రంగాల్లో వెనుక బడి ఉన్నది, ఈ ప్రభుత్వ హయాంలో కీలక పదవుల్లో ఉన్న ఏనుములు, గడ్డం లు వికారం భాధలను తొలగించే వెసులుబాటు ఉంది. ఈ ప్రాంతం ఎనకబాటు తొలిగు తుందని ఆశిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ 66, బిఆర్ఎస్ 13, బీజేపీ 02, స్వతంత్రులు 02 మున్సి పాలిటీలు గెలుచు కున్నాయి.07 కార్పొరేషన్ ల నందు 03 టిని కాంగ్రెస్ గెలుచుకోగా, మిగతా 04 టీలో హంగ్ పాలకవర్గాలు అధికారం చేపట్టే వాతావరణం ఏర్పడింది.సీఎం, సభాపతి నాయకత్వం పటిష్టంగా ఉందనే సంకేతాలు అధినాయకులకు వెళ్లుతాయి. ఈ ఫలితాలె ధర్పణంగా చెప్పవచ్చని పార్టీ శ్రేణులు పేర్కొంటున్నాయి. ఈ అవకాశం వదులుకుంటే వికారాబాద్ భాధలు ఇంకెప్పుడు తొలగి పోవనేది. ఈ ప్రాంత సీనియర్ నాయకుల అభిప్రాయం. వికారాబాద్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ దే పై చేయి, కొడంగల్ లో వార్ వన్ సైడ్, తాండూరులో కాంగ్రెస్, బీఆర్ఎస్ ల మధ్య కొనసాగిన హోరాహోరి పోరు, పరిగి మున్సిపాలిటీలో హంగ్..? చిన్నపాటి మాటల ఘర్షణల మధ్య ముగిసిన మున్సిపల్ పోరు.వికారాబాద్ జిల్లాలో నాలుగు మున్సిపాలిటీలకు సంబంధించిన ఎన్నికల ఫలితాలను పరిశీలిస్తే

వికారాబాద్ మున్సిపాలిటీ
మొత్తం వార్డులు -34
కాంగ్రెస్ ఏకగ్రీవం -02
కాంగ్రెస్ విజయం- 16
బీఆరెస్ పార్టీ - 10
బీజేపీ పార్టీ- 04
ఎంఐఎం- 01
స్వతంత్ర -01

పరిగి మున్సిపాలిటీ
కాంగ్రెస్ - 8
బిఆర్ఎస్ - 8
స్వతంత్రులు - 2

తాండూర్ మున్సిపాలిటీ
మొత్తం వార్డులు - 36
కాంగ్రెస్ - 19
బీఆర్ఎస్ - 12
బీజేపీ - 3
ఇండిపెండెంట్ - 1
ఎంఐఎం- 1

కొడంగల్ మున్సిపాలిటీ
మొత్తం వార్డులు -12,
కాంగ్రెస్ - 10
బిఆర్ఎస్ - 1
ఎంఐఎం -1

గెలుపొందగా, వికారాబాద్ మున్సిపాలిటీలో అధికార కాంగ్రెస్ పార్టీ మ్యాజిక్ ఫిగర్ దాటడంతో చైర్మన్ పీఠం కాంగ్రెస్ ఖాతాలో పడినట్లు అయింది. కాగా గతంలో బిజెపి ఒకే స్థానానికి పరిమితం కాగా ఈసారి నాలుగు స్థానాలలో సునాయాసంగా గెలుపొందింది. ఇకపోతే కొడంగల్ లో వార్ వన్ సైడ్ అన్నట్టుగా అధికార కాంగ్రెస్ పార్టీ పది స్థానాలను కైవసం చేసుకుని మున్సిపల్ పీఠం కైవసం చేసుకుంది. పరిగి మున్సిపల్ లో కాంగ్రెస్, బిఆర్ఎస్ ఇరు పార్టీలు చెరో 8 స్థానాలు గెలవగా స్వతంత్రులు ఇద్దరు గెలవడంతో హంగ్ ఏర్పడినట్లయింది. ఇక తాండూరులో కాంగ్రెస్ టిఆర్ఎస్ ల మధ్య జరిగిన హోరాహోరీ పోరులో 19 స్థానాలు కాంగ్రెస్ కైవసం చేసుకొని చైర్మెన్ పీఠం కైవసం చేసుకోనున్నట్లు స్పష్టంగా కనిపిస్తుంది.

# వాలంటైన్స్ డే వేడుకలను నిషేధించాలని భజరంగ్ సేన నిరసన



**భారతీయ వెలుగు,హైదరాబాద్, ఫిబ్రవరి 13:**
ఫిబ్రవరి 14న నిర్వహించే 'వాలెంటైన్స్ డే' ను నిషేధించాలని డిమాండ్ చేస్తూ భజరంగ్ సేన ఆధ్వర్యంలో శుక్రవారం కాచిగూడ చౌరస్తాలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వాలెంటైన్స్ గ్రీటింగ్ కార్డులను, వాలెంటైన్స్ పోస్టర్లను భజరంగ్ సేన కార్యకర్తలు, నేతలు దగ్ధం చేశారు. వాలెంటైన్స్ డే వేడుకలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా భజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. ఆర్. లక్ష్మణ్ రావు మాట్లాడుతూ.. వాలెంటైన్స్ డే వేడుకలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, విలువలకు పూర్తి విరుద్ధమని పేర్కొన్నారు. వాటిని నియంత్రించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మన సంస్కృతి, సంప్రదాయాలు, సనాతన ధర్మాన్ని కాపాడటంతో భజరంగ్ సేన ముందుంటుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో భజరంగ్ సేన నేతలు ప్రభు బిరాదర్, రాఘవ, ఆర్తీ, మనోజ్ మెగల్గిద్ది, నరేష్, సునీల్, శ్రీనివాస్, రవి కుమార్, కొండారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
శనివారం ఫిబ్రవరి 14, 2026

# చిట్యాలలో ట్రాన్స్‌జెండర్ శ్వేత సుధాకర్ విజయం

రాష్ట్రంలో రెండు కార్పోరేషన్‌లు, 116 మున్సిపాలిటీలకు ఇటీవల పోలింగ్ జరిగింది. ఇవాళ కౌంటింగ్ నిర్వహిస్తున్నారు. ఈ ఎన్నికల ఫలితాల్లో ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. నల్గొండ జిల్లాలోని చిట్యాల మున్సిపాలిటీలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసిన ఓ ట్రాన్స్‌జెండర్ విజయం సాధించారు. ట్రాన్స్‌జెండర్ శ్వేత సుధాకర్ చిట్యాల మున్సిపాలిటీలోని 1వ వార్డు నుంచి బరిలో దిగారు. ఎన్నికల ప్రచారంలో శ్వేత సుధాకర్ వినూత్నంగా ప్రచారం నిర్వహించారు. మున్సిపాలిటీ అభివృద్ధి లక్ష్యంగా సుధాకర్ ఇచ్చిన హామీలు ఓటర్లను ఆకట్టుకున్నాయి. దాంతో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులను కాదని ఓటర్లు శ్వేత సుధాకర్‌ను గెలిపించుకున్నారు.

## హంగ్ మున్సిపాలిటీల్లో హార్స్ ట్రేడింగ్

**-అప్పుడే బేరసారాలు మొదలు**

తెలంగాణ వ్యాప్తంగా 7 మున్సిపల్ కార్పొరేషన్‌లు,116 మున్సిపాలిటీ లకు బుధవారం ఎన్నికలు జరుగగా.. శుక్రవరాంఓట్ల లెక్కింపు పక్రియ కొనసాగుతోంది. మొత్తం 136
కౌంటింగ్ కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు జరుగుతోంది. మధ్యాహ్నం 3 గంటల వరకు వెల్లడి అయిన ఫలితాల ప్రకారం.. కాంగ్రెస్ పార్టీ 90కి పైగా మున్సిపాలిటీల్లో, బీఆర్ఎస్ 24 మున్సిపాలిటీల్లో విజయాలు సాధించాయి. అయితే పలు చోట్ల అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ మధ్య గట్టిపోటీ నడుస్తోంది. ఏ పార్టీ మ్యాజిక్ ఫిగర్ అందుకోక కొన్నిచోట్ల హంగ్ ఏర్పడింది. దాంతో ఆయా మున్సిపాలిటీల్లో హార్స్ ట్రేడింగ్‌కు తెరలేచింది. మ్యాజిక్ ఫిగర్ కోసం అప్పుడే బేరసారాలు మొదలయ్యాయి. చైర్ పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నికల్లో స్వతంత్రులు, ఎక్స్ అఫిషియో సభ్యులు కీలకం కానున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల వరకు మొత్తం 16 మున్సిపాలిటీల్లో హంగ్ ఏర్పడింది. ప్రజలు హంగ్ తీర్పు ఇచ్చిన మున్సిపాలిటీల్లో పరకాల, అలంపూర్, నర్సాపూర్, జిన్నారం, కేసముద్రం, ఇస్నాపూర్, ఆసిఫాబాద్, జమ్మికుంట, జనగామ, కామారెడ్డి, అమరచింత, కోహీర్, దేవరకద్ర, ఆసిఫాబాద్, వేములవాడ, రాయికల్, జహీరాబాద్, మహబూబాబాద్, ఆలియాబాద్, బోధన్, గద్వాల, బెల్లంపల్లి, క్యాతనపల్లి మున్సిపాలిటీలు ఉన్నాయి. ఇప్పటివరకు వెల్లడైన ఫలితాల ప్రకారం.. బీఆర్ఎస్ పార్టీ తన ఖాతాలో 24 మున్సిపాలిటీలు వేసుకుంది. సంగారెడ్డి జిల్లాలోని గడ్డపోతారం, ఇంద్రేశం, గుమ్మడిదల.. జోగులాంబ గద్వాల జిల్లాలోని అయిజ, మహబూబాద్ జిల్లాలోని తొర్రూరు, రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం, సూర్యాపేట జిల్లాలోని తిరుమలగిరి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని ఎల్లంపేట మున్సిపాలిటీలు ఉన్నాయి. ఇక అధికార కాంగ్రెస్ పార్టీ నేరేడు చర్ల, హుజూర్‌నగర్, హాలియా, కోదాడ, నందికొండ, చండూరు, భూత్పూర్, ధర్మపురి, భీంగల్, బిచ్కుంద, బాన్సువాడ, ఎల్లారెడ్డి, చొప్పదండి, సుల్తానాబాద్, మంథని, హుస్నాబాద్, మరిపెడ, డోర్నకల్, నారాయణఖేడ్, అశ్వారావుపేట, స్టేషన్ ఘన్‌పూర్, ఆందోలు-జోగిపేట, సదాశివపేట, హుజూరాబాద్, కొల్లాపూర్, మద్దూరు, పెబ్బేరు, స్టేషన్‌ఘన్‌పూర్, మధిర మున్సిపాలిటీల్లో గెలిచింది.
కాగా అనూహ్య రీతిలో వడ్డేపల్లి మున్సిపాలిటీని ఫార్వర్డ్ బ్లాక్ గెలుచుకుంది. ఇక ఇతర పార్టీలు ఏ మున్సిపాలిటీలోనూ అధికారానికి దరిదాపుల్లో లేవు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఎల్లంపేట మున్సిపాలిటీని బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. మున్సిపల్ పరిధిలోని 24 వార్డులకు గాను
బీఆర్ఎస్ 12, కాంగ్రెస్ 8, బీజేపీ 4 స్థానాలను దక్కించుకుంది. బీఆర్ఎస్ కు చెందిన ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిలు విస్తృత ప్రచారం నిర్వహించి బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపునకు అవిరాళంగా కృషి చేశారు.

## బుచ్చయ్య తాతా అంటూ లోకేశ్ పలకరింపు

**– సీనియర్ ఎమ్మెల్యేతో లోకేశ్ ఆప్యాయ సంభాషణ**

ఏపీ అసెంబ్లీ సమావేశాలు మూడోరోజు శుక్రవారం లాబీల్లో ఆసక్తికర సంఘటన కనిపించింది. ఈ సందర్భంగా తెలుగుదేశం రాజమహేంద్రవరం రూరల్ సీనియర్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరిని ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆప్యాయంగా పలకరించారు. బుచ్చయ్య తాత అంటూ ఆప్యాయంగా పలకరించారు. లాబీల్లో బుచ్చయ్య ను ఆలింగనం చేసుకొని సరదాగా కబుర్లు చెప్పుకున్నారు. క్కనే ఉన్న మీడియా ప్రతినిధులకు చూపించి ఆయన కళ్లజోడు గోల్డ్, వాచ్ గోల్డ్, రింగ్ గోల్డ్, ఫోన్ గోల్డ్, పెన్ గోల్డ్ అంటూ ఛలోక్తులు విసిరారు. మనిషి కూడా గోల్డ్ అంటూ కితాబిచ్చారు. కానీ ఆయన వేసుకున్న షర్ట్ మాత్రం పూర్తి స్టైలిష్ షర్ట్ అని చమత్కరించారు. ఈలోపు వెనుక నుంచి మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పందిస్తూ.. ' రాజకీయాల్లో బుచ్చయ్య గారు ఓల్డ్' అంటూ చమత్కరించారు. దీంతో లోకేశ్ పక్కనే ఉన్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ముఖాల్లో నవ్వులు విరబూశాయి. ఈ క్రమంలో లాబీల్లో కాసేపు సందడి వాతావరణం నెలకొంది.

## అక్రమ సంబంధం కేసులో లంచం మేసిన పోలీసులు


**– ఎసిబి దాడిలో అడ్డంగా దొరికిపోయిన ఖాకీలు**

రంపచోడవరం నియోజకవర్గం గంగవరం పోలీస్ స్టేషన్‌లో అవినీతి బండారం బహిర్గతమైంది. అక్రమ సంబంధానికి సంబంధించిన కేసులో ముద్దాయి నుంచి లంచం డిమాండ్ చేసి.. నగదు స్వీకరిస్తూ గంగవరం ఎస్సై బి.వెంకటేష్, కానిస్టేబుల్ వీరబాబులు ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. ఏజెన్సీ ప్రాంతంలోని ఏసీబీ అధికారుల దాడులు పోలీసు వర్గాల్లో గుబులు పుట్టిస్తున్నాయి. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. పోలవరం జిల్లా ఏజెన్సీ ప్రాంతమైన రంపచోడవర డివిజన్లోని గంగవరం మండలం నెల్లిపూడి గ్రామానికి చెందిన అనార్కలి అనే యువతితో దాసరి శివకుమార్ అనే వ్యక్తి అక్రమ సంబంధం పెట్టుకున్నాడని అతని మొదటి భార్య గంగవరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా ఎస్సై వెంకటేష్ ఇరువురికి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సమయంలో కేసు విషయాన్ని సర్దుబాటు చేయాలంటే రూ.20 వేల రూపాయిలు లంచంగా ఇవ్వాలని ఎస్సై డిమాండ్ చేసినట్లు సమాచారం. డబ్బు ఇవ్వకపోతే కేసును కఠినంగా నమోదు చేస్తామని బెదిరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. అంతేకాక నగదు అందేంతవరకు శివకుమార్ సెల్‌ఫోన్‌ను తన వద్దనే ఉంచుకున్నట్లు బాధితుడు తెలిపారు.డబ్బు డిమాండ్‌పై విసిగిపోయిన శివకుమార్.. ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఫిర్యాదు స్వీకరించిన ఏసీబీ.. డీఎస్పీ డాక్టర్ కిషోర్ కుమార్ నేతృత్వంలో ప్రత్యేక బృందం ట్రాప్ ఆపరేషన్‌కు రంగం సిద్ధం చేసింది. ఏసీబీ అధికారులు ముందుగా సాక్షుల సమక్షంలో నగదు నోట్లపై రసాయన పౌడర్ పూసి బాధితుడికి అందించారు. గంగవరం పోలీస్ స్టేషన్ పరిసరాల్లో ముందుగా ఎ÷-లాన్ చేసిన విధంగా శివకుమార్ కానిస్టేబుల్ వీరబాబుకు రూ.15,000 నగదు అందజేశాడు. నగదు స్వీకరించిన వెంటనే అక్కడే గస్తీ కాస్తున్న ఏసీబీ అధికారులు దాడి చేసి కానిస్టేబుల్ వీరబాబును అదుపులోకి తీసుకున్నారు.

# శివరాత్రి వేడుకలకు ఏర్పాట్లు పూర్తి







**భారతీయ వెలుగు, హైదరాబాద్, ఫిబ్రవరి 13:**
మహా శివరాత్రి సందర్భంగా కాచిగూడ డివిజన్ నెహ్రూనగర్ లోని శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు ఎం. వెంకట రమణ, కాలేరు రామకృష్ణ. డి. భరత్ రాజ్, పి.వేణుగోపాల్ తెలిపారు. శుక్రవారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేవంలో వారు మాట్లాడుతూ ఆలయం వద్ద భక్తులు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఆలయాన్ని అందంగా రంగులతో, విద్యుత్ దీపాలతో అలంకిరంచారు. శివరాత్రి రోజున భక్తులకు లింగ స్పర్శ దర్శ ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. శ్రీశైలం మల్లిఖార్జున స్వామి దేవాలయంలో జరిగే విధంగా ఇక్కడ పూజా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. గత 68 సంవత్సరాలుగా ఆలయ ప్రాంగణంలో శివరాత్రి వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో ఎం. విశ్వనాథ్, డి.రమేష్, డి.శ్యాంసుందర్, ఎం.కృష్ణంరాజు, వెంకట్ రాజు, ఉదయ్ కుమార్, చంద్రకాంత్, లక్ష్మీనారాయణ, శ్యామ్ రావు, అనిల్, ఉషారాణి, వేణుగోపాల్, సత్యనారాయణ, కె.శ్రీనివాస్, నరేష్ యాదవ్, కృష్ణమూర్తి, ఆర్.శ్రీధర్, బి.గణేష్, శ్రావణ్, బి.రమేష్ కుమార్, వికాస్, రోజారాణి తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో దాన కర్ణుడు "బసివి రెడ్డి"చరిత్ర ప్రస్తావించిన ఎమ్మెల్యే

**– ప్రతిపాదన మంత్రికి ఇవ్వమని ఎమ్మెల్యేకు సూచించిన సభాపతి**





**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (సత్తి వెంకటరెడ్డి,అనపర్తి/అమరావతి):**
అపర దాన కర్ణుడు,మహా అన్నదాతగా పేరుగాంచిన మహోన్నత వ్యక్తి కొవ్వూరి బసివి రెడ్డి సేవలను అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అసెంబ్లీలో ప్రస్తావించడం ప్రతి ఒక్కరూ హర్షించదగ్గ విషయం. శుక్రవారం అసెంబ్లీలో బసివి రెడ్డి ఉభయగోదావరి ఉమ్మడి జిల్లాల్లో ఆనాడు చేసిన దానధర్మాలు, అన్నదానం వంటి విషయాలు ఎమ్మెల్యే ప్రస్తావించి ఆయన గొప్పతనాన్ని ప్రస్తావించారు. అసెంబ్లీ సమావేశంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ గొల్లల మామిడాడలో సామాన్య కుటుంబంలో జన్మించిన బసివిరెడ్డి దేశ విదేశాల్లో పత్తి, ధాన్యం వంటి ఎగుమతులు చేసి వేలాది ఎకరాలు సంపాదించి తనకోసం కాక ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలో నాలుగు వేల ఎకరాల భూమిని 42 కాలనీలుగా బసివిరెడ్డి పేట పేరుతో ఏర్పాటు చేసిన మహానీయులు అని అన్నారు. ఈనాటికి బసివి రెడ్డి సత్రం పేరిట సామర్లకోట రైల్వే స్టేషన్ ఎదురుగా ఉండడం మనం చూడొచ్చని అసెంబ్లీలో ఎమ్మెల్యే నల్లమిల్లి ప్రస్తావించారు. హౌరా నుండి సామర్లకోట మీదుగా వెళ్లే రైలు సామర్లకోట స్టేషన్లో గంటసేపు ఆగితే అందులో ప్రయాణించే ప్రయాణికులకు భోజనాలు పెట్టడం, ఆ విషయం తెలుసుకున్న అప్పటి విక్టోరియా మహారాణి ఉద్యమంలో 1895 సెప్టెంబర్ 7వ తేదీన మహా అన్నదాత అని ప్రశంసా పత్రం అందించారని ఎమ్మెల్యే స్పీకర్ దృష్టికి తీసుకెళ్లారు. 1911లో ఆంధ్ర ప్రచారిణి గ్రంధాలయం ఏర్పాటు చేసి అనేకమంది కవులకు ఆశ్రయమిచ్చి వారు రాసిన కవిత్వాలను ప్రచురణ చేసిన గొప్ప వ్యక్తి బసివిరెడ్డి అని పేర్కొన్నారు.1902 లో గొల్లల మామిడాడలో సూర్యదేవాలయం నిర్మాణం చేయించారని, దక్షిణ భారతదేశంలో వైష్ణవ సాంప్రదాయ ప్రకారం పూజలు ఎందుకు ఉంటున్నా ఏకైక సూర్య దేవాలయం అని ఎమ్మెల్యే నల్లమిల్లి సభాపతి దృష్టికి తీసుకెళ్లారు. నిరంతరం పేదలకు వస్త్ర దానం చేసే వారని వచ్చే జూన్ లో ఆయన జన్మదినం వారి జీవిత చరిత్ర పార్వతీశం కవుల్లో ఒకరైన ఓలేటి పార్వతీశం రచించారని మళ్లీ దాని ప్రచురణ చేస్తున్నామని తెలిపారు. పెద్దలంతా ఆ కార్యక్రమానికి హాజరై ఆవిష్కరణ చేయడంతో పాటు ఆ మహనీయులకు ప్రభుత్వం తరుపున చిహ్నాలు ఏర్పాటు చేసి ఆ మహనీయులకు ప్రభుత్వం తరపున అన్నదాత డొక్కా సీతమ్మ పేరిట ప్రభుత్వం కార్యక్రమాలు చేస్తున్న విధంగా ఉభయగోదావరి జిల్లాలో జరిగే కార్యక్రమాలకు బసివిరెడ్డి పేరు పెట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సభాపతి స్థానంలో ఉన్న రఘురామ కృష్ణంరాజు ఏ అసెంబ్లీ సెగ్మెంట్లో గొల్లల మామిడాడ పొందని ఎమ్మెల్యే ని అడగడం అనపర్తి సెగ్మెంట్లో గొల్లల మామిడాడ ఉందని నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చెప్పడం జరిగింది. దీనికి రఘురామ కృష్ణంరాజు మీ ప్రతిపాదన సమంజసంగా ఉంది దానిని సంబంధిత మంత్రి కి ఇవ్వమని సూచించారు. మేము కూడా సిఫార్స్ చేయడం జరుగుతుందని స్పీకర్ తెలిపారు.

# ఫ్రీజర్ (డీప్ ఫ్రీజర్) బహుకరణ

## - గ్రామ ప్రజలకు ఉపయోగకరమైన సేవా కార్యక్రమం

**- మాజీ ప్యాక్స్ చైర్మన్ కేఎస్ఆర్ కుటుంబం నుంచి మానవతా దృక్పథంతో విరాళం ....**



**భారతీయ వెలుగు ప్రతినిధి హుజురాబాద్ ఫిబ్రవరి 13...**
కీర్తిశేషులు కౌరు నారాయణరెడ్డి (స్వాతంత్ర సమరయోధులు) -- కౌరు నర్సమ్మ జ్ఞాపకార్థంగా మన సింగాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మాజీ ప్యాక్స్ చైర్మన్ కౌరు రజిత సుగుణాకర్ రెడ్డి (కౌరు మల్లారెడ్డి -- శ్రీలత దంపతుల కుటుంబం) గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఫ్రీజర్ బాక్స్ (బాడీ ఫ్రీజర్ బాక్స్) ను గ్రామ పంచాయతీకి బహుకరించారు.
ఇటీవల గ్రామంలో జరిగిన ఒక విషాద సంఘటన సందర్భంగా మృతదేహాన్ని భద్రపరచడానికి ఫ్రీజర్ బాక్స్ కోసం హుజూరాబాద్‌కు వెళ్లాల్సి రావడం, అక్కడ కూడా తక్షణం అందుబాటులో లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడిన పరిస్థితిని స్వయంగా గమనించిన కౌరు సుగుణాకర్ రెడ్డి , ఇకపై గ్రామ ప్రజలకు ఇలాంటి ఇబ్బందులు రాకూడదనే ఉద్దేశంతో మానవతా దృక్పథంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. గ్రామ స్థాయిలోనే ఫ్రీజర్ సదుపాయం ఉండటం వల్ల అత్యవసర సమయాల్లో కుటుంబ సభ్యులకు, బంధువులకు ఎంతో ఉపశమనం కలుగుతుందని తెలిపారు.
ఈ ఫ్రీజర్ బాక్స్‌ను ఈరోజు గ్రామ సర్పంచ్ కల్వల సంపత్, ఉప సర్పంచ్ పాకాల నారాయణరెడ్డి, పంచాయతీ కార్యదర్శి రమేష్ నాయక్, గ్రామ వార్డు సభ్యులు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది సమక్షంలో అధికారికంగా గ్రామ పంచాయతీకి అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, స్వాతంత్ర సమరయోధులైన కౌరు నారాయణరెడ్డి గారు -- నర్సమ్మ గారి సేవా స్ఫూర్తిని కొనసాగిస్తూ వారి కుటుంబం గ్రామ అభివృద్ధికి తోడ్పడటం అభినందనీయమని పేర్కొన్నారు.
కౌరు సుగుణాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ, తమ తాతయ్య-నానమ్మలు గ్రామ సేవనే జీవిత ధ్యేయంగా భావించారని, వారి ఆలోచనలకు అనుగుణంగా గ్రామ ప్రజలకు అవసరమైన సదుపాయాలను కల్పించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని అన్నారు. గ్రామంలో ఎవరైనా ఆపదలో ఉన్నప్పుడు అందరికీ తోడుగా నిలబడటం ప్రతి ఒక్కరి సామాజిక కర్తవ్యమని పేర్కొన్నారు.
గ్రామ ప్రజలు ఈ సేవా కార్యక్రమాన్ని హర్షాతిరేకంతో స్వాగతిస్తూ, కౌరు కుటుంబానికి కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో నిర్వహించి గ్రామ అభివృద్ధికి చేయూతనివ్వాలని కోరుకున్నారు.
ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కల్వల సంపత్, ఉప సర్పంచ్ పాకాల నారాయణరెడ్డి, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి రమేష్ నాయక్, గ్రామ పంచాయతీ సిబ్బంది, యువకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.
గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి ముందడుగు వేసిన ఈ ఫ్రీజర్ బహుకరణ కార్యక్రమం గ్రామంలో సేవా భావనకు నిదర్శనంగా నిలిచింది.

# ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయొద్దు.. వారి ఫలితమే మన ఈ విజయం

**- అందోలు-జోగిపేట మున్సిపల్ లో వార్ వన్ సైడ్**
**- జోగిపేటలో కాంగ్రెస్ పార్టీ సంబరాలు**
**- పాల్గొన్న మంత్రి దామోదర్ రాజనర్సింహ**



**భారతీయ వెలుగు, సంగారెడ్డి ప్రతినిధి:**
తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రాతినిధ్యం వహిస్తున్న సంగారెడ్డి జిల్లా అందోలు- జోగిపేట మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ వార్ వన్ సైడ్ జరిగింది. ఇందులో మొత్తం 20 వార్డులకు గాను ఈ 16 మంది కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించడంతో గెలుపొందిన అభ్యర్థులు ఓటర్ మహాశయులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఎంతో సంతోషంగా ఉందన్నారు. పదేళ్ల తర్వాత జోగిపేట మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగురుతుండడంతో ప్రజలు మీకు ఇచ్చిన ఈ అవకాశానికి ఎప్పుడు రుణపడి ఉండాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ వారికి సూచించారు. గత 15 రోజులుగా మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో భాగంగా నామినేషన్లు ఎన్నికల ప్రచారం, పోలింగ్ ప్రక్రియ అన్ని ప్రశాంతంగా ముగిశాయి. చివరి ఘట్టం కౌంటింగ్ ప్రక్రియ శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఎన్నికలలో భాగంగా ఉదయం 7 గంటల నుండి కౌంటింగ్ ఫలితాలను లెక్కించడం మొదలుపెట్టారు. సంగారెడ్డి జిల్లా ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో జరిగిన ఎన్నికలలో ఓటర్లు కాంగ్రెస్ కు పట్టం కట్టారు. 16 మంది అభ్యర్థులు గెలిచారన్న విషయం తెలుసుకున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ జోగిపేట పట్టణానికి చేరుకొని పట్టణ కేంద్రంలోని బసవేశ్వర విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కౌన్సిలర్లుగా గెలుపొందిన వారు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాదయాత్రగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ గెలుపొందిన 16 మంది కౌన్సిలర్లను శాలువా, పూలమాలలతో సన్మానించి అభినందించారు. అందోలు- జోగిపేట మున్సిపాలిటీ లోని మొత్తం 20 వార్డులలో తొలిసారిగా మంత్రి దామోదర్ రాజనర్సింహ నాయకత్వంలో 16 వార్డులలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీ సాధించి చరిత్ర సృష్టించిన సందర్భంగా బాణాసంచా కాల్చి, డప్పులతో, పార్టీ కార్యకర్తలు డ్యాన్స్ లు చేస్తూ, తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ ర్యాలీలో కార్యకర్తల సంబరాలు, ఆనందోత్సవాలు మిన్నంటాయి. భారీ ర్యాలీలో రాష్ట్ర వైద్య, మంత్రి దామోదర్ కార్యకర్తలకు అభివాదం చేస్తూ ఉత్సాహాన్ని నింపారు. ఆందోల్ - జోగిపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించటంలో కార్యకర్తలను, ముఖ్య నాయకులను, అభ్యర్థులను, వార్డు ప్రజలను ఓటర్ మహాశయులను మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ.. గులాబి నాయకులు ఎన్ని కుట్రలు పన్నిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలు అరులైన ప్రతి ఇంటింటికి చేరడంతో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గుండెల్లో పెట్టుకున్నారని.. ఆ అభిమానాన్ని ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలతో పాటు, ప్రస్తుతం జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడంలో వారి ఆశీర్వాదాలు కాంగ్రెస్ పార్టీకి ఉన్నాయనేది ఇదే నిదర్శనమన్నారు. ప్రజలు మనపై నమ్మకం ఉంచి మిమ్మల్ని కౌన్సిలర్ గా ఇంతటి భారీ ఘనవిజయాన్ని కట్టబెట్టిన వార్డు ప్రజలకు, ఓటర్లకు ఈ ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీ పాలకవర్గం ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చడంతో పాటు జోగిపేట మున్సిపల్ ను ఐదేళ్లలో అభివృద్ధిలో జిల్లాలోనే నెంబర్ వన్ స్థానంలో ఆదర్శవంతమైన మున్సిపల్ గా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవాలన్నారు. ఇంతటి ఘనవిజాన్ని కట్టబెట్టిన ప్రజలందరికీ మంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈనెల 16వ తేదీన ఈ జోగిపేట మున్సిపల్ పాలకవర్గం కొలువు తీరనునట్లు ఆయన వెల్లడించారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం పట్ల హర్షం

▪ టీ-పీసీసీ ఉపాధ్యక్షులు నవాబ్ ముజాహిద్ అలంఖాన్



**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 13**
తెలంగాణ మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవడం పట్ల తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు, వికారాబాద్ మున్సిపల్ ఎలక్షన్ కోఆర్డినేటర్ నవాబ్ ముజాహిద్ అలంఖాన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో వికారాబాద్ మున్సిపల్ ఎన్నికల కో-ఆర్డినేటర్ గా అన్ని వార్డుల్లో స్థానిక శాసనసభ్యులు, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తో కలిసి ప్రచారం నిర్వహించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాల వల్లే తెలంగాణ వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీ కార్పొరేషన్లలో, అదేవిధంగా వికారాబాద్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక స్థానాల్లో ప్రజలు పట్టం కట్టారని అన్నారు. రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలు కైవసం చేసుకుంటుందని నవాబ్ ముజాహిద్ అలంఖాన్ ధీమా వ్యక్తం చేశారు.

# వాలంటైన్స్ డే వేడుకలను నిషేధించాలని భజరంగ్ సేన నిరసన



**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 13**
ఫిబ్రవరి 14న నిర్వహించే 'వాలెంటైన్స్ డే' ను నిషేధించాలని డిమాండ్ చేస్తూ భజరంగ్ సేన ఆధ్వర్యంలో శుక్రవారం కాచిగూడ చౌరస్తాలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వాలెంటైన్స్ గ్రీటింగ్ కార్డులను, వాలెంటైన్స్ పోస్టర్లను భజరంగ్ సేన కార్యకర్తలు, నేతలు దగ్ధం చేశారు. వాలెంటైన్స్ డే వేడుకలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా భజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. ఆర్. లక్ష్మణ్ రావు మాట్లాడుతూ.. వాలెంటైన్స్ డే వేడుకలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, విలువలకు పూర్తి విరుద్ధమని పేర్కొన్నారు. వాటిని నియంత్రించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మన సంస్కృతి, సంప్ర దాయాలు, సనాతన ధర్మాన్ని కాపాడటంతో భజరంగ్ సేన ముందుంటుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో భజరంగ్ సేన నేతలు ప్రభు బిరాదర్, రాఘవ, ఆర్తీ, మనోజ్ మెగల్గిద్ది, నరేష్, సునీల్, శ్రీనివాస్, రవి కుమార్, కొండారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో ఘనంగా ఆంగ్ల భాషా దినోత్సవం

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 13**
ప్రముఖ ఆంగ్లేయ కవయిత్రి సంఘ సేవా సంస్కర్త సరోజినీ నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని హనుమకొండలోని పీఎంశ్రీ ప్రాక్టీసింగ్ ఉన్నత పాఠశాలలో జాతీయ ఆంగ్ల భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థినిలకు రంగోలి పోటీలను నిర్వహించారు. పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు యం.రోజా రాణి, లక్ష్మీణాచారి పాల్గొని ఆంగ్ల దినోత్సవం ప్రాశస్త్యాన్ని విద్యార్థినిలకు వివరించారు. పాఠశాల ఇన్ చార్జి హెడ్మాస్టర్ జగన్నాథం ఇతర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థినీలకు నిర్వహించిన రంగోలి పోటీలకు పాఠశాల సంగీత ఉపాధ్యాయిని వద్దిరాజు నివేదిత , సైన్స్ టీచర్ పద్మ న్యాయ న్యాయ నిర్ణీతలుగా వ్యవహరించారు. గెలుపొందిన విద్యార్థినిలకు బహుమతి ప్రధానం చేశారు.



## పరకాలలో ప్రశాంతంగా కౌంటింగ్

▪ 22 వార్డు స్థానాలకు కౌంటింగ్ పూర్తి- విజయం సాధించిన అభ్యర్థులకు ధ్రువపత్రాల అందజేత
▪ హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ స్నేహ శబరీష్

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 13**
పరకాల మున్సిపాలిటీ ఓట్ల లెక్కింపు ప్రక్రియ శుక్రవారం ప్రశాంతంగా నిర్వహించినట్లు హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. పరకాల మున్సిపాలిటీకి సంబంధించి 22 వార్డు స్థానాలకు నిర్వహించిన ఎన్నికల ఓట్ల లెక్కింపునకు గణపతి డిగ్రీ కళాశాలలో కట్టుదిట్టమైన ఏర్పాట్లను పూర్తిచేసి పోటీ చేసిన అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్ల సమక్షంలో అధికారులు ఓట్ల లెక్కింపును చేపట్టినట్లు పేర్కొన్నారు. కౌంటింగ్ కేంద్రంలో 22 వార్డులకు సంబంధించిన బ్యాలెట్ బాక్స్ లలోని నాలుగు రౌండ్లలో 22 వార్డులకు పోలైన ఓట్లను లెక్కించినట్లు పేర్కొన్నారు. కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగుతుండగా జిల్లా ఎన్నికల పరిశీలకులు కె. శివకుమార్ నాయుడు, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ ఎన్. రవి పరిశీలించారు. రౌండ్ల వారీగా కౌంటింగ్ ప్రక్రియ ఓట్ల లెక్కింపు కొనసాగుతుండగా జిల్లా ఎన్నికల పరిశీలకులు శివకుమార్ నాయుడు, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ నిశితంగా పరిశీలించారు. ఓట్ల లెక్కింపులో ముందుగా పోస్టల్ బ్యాలెట్ లను లెక్కించగా, ఆ తదుపరి బ్యాలెట్ బాక్సులలోని ఓట్లను లెక్కించారు. పరకాల ఏసీపీ సతీష్ బాబు ఆధ్వర్యంలో పటిష్ట పోలీస్ బందోబస్తును నిర్వహించారు. 22 వార్డులలో విజయం సాధించిన అభ్యర్థులకు రిటర్నింగ్ అధికారులు ధ్రువపత్రాలను అందజేశారు. మున్సిపాలిటీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియను పరకాల ఆర్డిఓ డాక్టర్ కన్నం నారాయణ, మున్సిపాలిటీ కమిషనర్ అంజయ్య, తహసిల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో రవీందర్ పర్యవేక్షించారు.

# పెండింగ్‌లో ఉన్న ఆమోదిత పనులను త్వరితగా పూర్తిచేయాలి

**భారతీయ వెలుగు మణికొండ/ఫిబ్రవరి 13**
కొత్తగా ఏర్పాటు చేసిన సైబరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ కమిషనర్ శ్రీజన ని మణికొండ ప్రాంత కాలనీల ఆర్‌డబ్ల్యూఏల ఫెడరేషన్ ప్రతినిధులు ఫెడరేషన్ అధ్యక్షుడు అర్వపల్లి వంశీ నాయకత్వంలో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా మునిసిపాలిటీ కాలం నుంచి పెండింగ్‌లో ఉన్న ఆమోదిత పనులను కొనసాగించడం, కాన్ రెగ్యులరైజేషన్ అనంతరం విధించిన బకాయిలపై ఉపశమనం లేదా తగ్గింపు చర్యలు తీసుకోవడం, ఆక్రమణల తొలగింపు, ఆస్తి పన్ను వ్యత్యాసాలు మరియు ఆకస్మిక పెంపుల అంశాలు, పార్కుల అభివృద్ధి, ప్యాచ్ వర్క్ పూర్తి చేయడం వంటి పలు ప్రజా సమస్యలను ఫెడరేషన్ ప్రతినిధులు కమిషనర్ గారి దృష్టికి తీసుకువెళ్లారు
మణికొండ ప్రాంతానికి సంబంధించిన ముఖ్య కనెక్టివిటీ రహదారుల అభివృద్ధి విషయాన్ని కూడా ప్రత్యేకంగా ప్రస్తావించారు. వినాయక నగర్ కాలనీ నుంచి బీఆర్‌సీ కొత్త



రోడ్ వైపు కనెక్టివిటీ, అలాగే అలకాపూర్ టౌన్‌షిప్ నుంచి నర్సింగి వైపు రాకపోకలకు అనుకూల మార్గాల అభివృద్ధి అవసరాన్ని వివరించారు. అదేవిధంగా వర్షాకాలంలో వరద సమస్యలను నివారించేందుకు ముందస్తు కార్యాచరణ ప్రణాళికపై కూడా చర్చించారు
కమిషనర్ శ్రీజన గారు ఫెడరేషన్ ప్రతినిధులు ప్రస్తావించిన అంశాలను శ్రద్ధగా విని, వాటిపై వీలైనంత త్వరగా తగిన



చర్యలు తీసుకుంటామని తెలిపారు.త్వరలో మణికొండ ప్రాంతాన్ని సందర్శించేందుకు కూడా ఆమె సమ్మతి తెలిపారు ఈ సమావేశంలో ఫెడరేషన్ సభ్యులు- ప్రవీణ, బాబు రావు, శంకర్ దేవ్, వెంకటేశ్వర రావు, కృష్ణ కుమార్, కిరణ్, రామయ్య, వీరన్న, శ్రీనివాస్ రెడ్డి, డా. పి. అవినాష్, భరత్ కుమార్ యాదవ్, శ్రీనివాస రావు, రామకృష్ణ మరియు రంగాచారి పాల్గొన్నారు.

# మార్చి 2024 తర్వాత ఉద్యోగ విరమణ చేసిన పెన్షనర్ల పెన్షనరీ బకాయిలు వెంటనే చెల్లించాలి

▪ వారికి రిటైర్మెంట్ కు ముందు రావలసిన డియర్ నెస్ అలవెన్స్ బకాయిలు ఏకమొత్తంలో,ఒకే విడత లో చెల్లించాలి
▪ యస్ జి పి ఎ టి (ఎస్ జి పి ఎ టి) రాష్ట్ర అడిషనల్ జనరల్ సెక్రటరీ వెలిశోజు రామ మనోహర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్రు సుధీర్ బాబు డిమాండ్

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 13**
2024 మార్చి నుండి ఉద్యోగ విరమణ చేసిన పెన్షనర్ల పెన్షన్ బకాయిలు సత్వరమే చెల్లించాలని, వారికి ఉద్యోగ విరమణకు పూర్వం రావలసిన డియర్ నెస్ అలవెన్స్ బకాయిలు ఏకమొత్తంలో,ఒకే విడత లో చెల్లించాలని స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ తెలంగాణ (ఎస్ జి పి ఎ టి) రాష్ట్ర అడిషనల్ జనరల్ సెక్రటరీ వెలిశోజు రామ మనోహర్,రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్రు సుధీర్ బాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యస్ జి పి ఎ టి రంగశాయి పేట/ శంభుని పేట పెన్షనర్ల సమావేశం సీనియర్ పెన్షనర్ వలబోజు సోమేశ్వర రావు అధ్యక్షతన స్థానిక గ్రంథాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వెలిశోజు రామ మనోహర్,కర్రు సుధీర్ బాబులు మాట్లాడుతూ.. లక్షలాది మంది ఉద్యోగ, పెన్షనర్లు, ఎదురు చూస్తున్న పి ఆర్ సి



గడువు ముగిసి రెండున్నర సంవత్సరాలు గడిచినా ప్రభుత్వం స్పందించక పోవడం దారుణం అన్నారు. పెన్షన్ బకాయిలు తీసుకోకుండానే పలువురు పెన్షనర్లు తనువులు చాలించారని ,అయినా పెన్షనర్ల సమస్యల పట్ల ప్రభుత్వ వైఖరిలో మార్పు రాకపోవటం శోచనీయమని అన్నారు. అనంతరం యస్ జి పి ఎ టి వరంగల్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తుమ్మ వీరయ్య, గునిగంటి సాంబయ్యల ఆధ్వర్యంలో యస్ జి పి ఎ టి రంగశాయి పేట/ శంభుని పేట యూనిట్ (వరంగల్ జిల్లాలో 12 వ యూనిట్) కు ఎన్నికలు నిర్వహించగా దిగువ కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనది.
యస్ జి పి ఎ టి రంగశాయి పేట/ శంభుని పేట యూనిట్ శాఖ
అధ్యక్షులుగా జడల చంద్ర శేఖర్, ప్రధాన కార్యదర్శిగా




ఆర్ వెంకటా చలం, ఉపాధ్యక్షులుగా ఎం నరసింహాచారి, బొల్లోజు కృష్ణ మూర్తి,టి శారదా భాయి
కార్యదర్శులుగా పి లక్ష్మీ నారాయణ, సి హెచ్ వెంకట నారాయణ, ఆర్థిక కార్యదర్శిలుగా పి పరిపూర్ణ చారి
కార్యవర్గ సభ్యులు: జి బాబూ రావు, యన్ బాల కృష్ణ, టి చంద్రయ్య, ఎం డి ఇస్మాయిల్, కొంగరి లక్ష్మీ నారాయణ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు పెట్లోజు పరమేశ్వర్, ఆర్థిక కార్యదర్శి యన్ సదానందం, పి పెద్దన్న,అల్లం వేణు మాధవ్ ,వేల్పుల రవీందర్, కె కృష్ణమూర్తి తదితర 45 మంది పెన్షనర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# 11వ వార్డులో కాంగ్రెస్ ఘన విజయం

▪ కౌన్సిలర్ నీల రాజమ్మ-గట్టయ్యకు జనం నీరాజనాలు
▪ 11వ వార్డు ప్రజలకు ధన్యవాదాలు.. కృతజ్ఞతలు తెలియజేసిన కౌన్సిలర్ నీల రాజమ్మ- గట్టయ్య

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 13**
ఈనెల 11న స్టేషన్ఘన్పూర్ లో జరిగిన మునిసిపల్ ఎన్నికల్లో 11వ వార్డు నుండి కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేసిన నీల రాజమ్మ-గట్టయ్య తన సమీప అభ్యర్థి పై 50 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. కౌన్సిలర్ గా గెలుపొందిన నీల రాజమ్మ గట్టయ్యలకు పార్టీ శ్రేణులు, అభిమానులు, వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. విజయం అనంతరం 11వ వార్డు అంతటా సంబరాలు వెల్లివిరిశాయి. విజయ సంబరాల అనంతరం 11వ వార్డులో ఇంటింటికి తిరుగుతూ.. గెలిపించిన వార్డు ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు.. ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ నీల రాజమ్మ-గట్టయ్య



మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి గెలిపించిన ప్రతి ఓటరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. "మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా, 11వ వార్డును సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్తాను. మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, తాగునీరు, వీధి దీపాలు వంటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తాను" అని హామీ ఇచ్చారు. వార్డు ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, అందరికీ అందుబాటులో ఉండే



ప్రజాప్రతినిధిగా పనిచేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆశయాలకు అనుగుణంగా పారదర్శకంగా సేవలు అందించి, ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రముఖులు పాల్గొని కౌన్సిలర్‌ను అభినందించారు.

## 17వ వార్డులో కాంగ్రెస్ ఘన విజయం

▪ కౌన్సిలర్ పొన్నం స్వరూప-రాజయ్య జనం నీరాజనాలు
▪ 17వ వార్డు ప్రజలకు ధన్యవాదాలు.. కృతజ్ఞతలు తెలియజేసిన కౌన్సిలర్ పొన్నం స్వరూప-రాజయ్య

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 13**
ఈనెల 11న స్టేషన్ఘన్పూర్ లో జరిగిన మునిసిపల్ ఎన్నికల్లో 17వ వార్డు నుండి కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేసిన పొన్నం స్వరూప-రాజయ్య తన సమీప అభ్యర్థి పై 62 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. కౌన్సిలర్ గా గెలుపొందిన పొన్నం స్వరూప-రాజయ్య కు పార్టీ శ్రేణులు, అభిమానులు, వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. విజయం అనంతరం 17వ వార్డు అంతటా సంబరాలు వెల్లివిరిశాయి. విజయ సంబరాల అనంతరం 17వ వార్డులో ఇంటింటికి తిరుగుతూ.. గెలిపించిన వార్డు ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు.. ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ పొన్నం స్వరూప- రాజయ్య మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి గెలిపించిన ప్రతి ఓటరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. "మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా, 17వ వార్డును సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్తాను. మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, తాగునీరు, వీధి దీపాలు వంటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తాను" అని హామీ ఇచ్చారు. వార్డు ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, అందరికీ అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధిగా పనిచేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆశయాలకు అనుగుణంగా పారదర్శకంగా సేవలు అందించి, ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రముఖులు పాల్గొని కౌన్సిలర్‌ను అభినందించారు.





## 16వ వార్డులో కాంగ్రెస్ ఘన విజయం

▪ కౌన్సిలర్ అంగడి రజిత- కృష్ణ జనం నీరాజనాలు
▪ 16వ వార్డు ప్రజలకు ధన్యవాదాలు.. కృతజ్ఞతలు తెలియజేసిన కౌన్సిలర్ అంగడి రజిత- కృష్ణ

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 13**
ఈనెల 11న స్టేషన్ఘన్పూర్ లో జరిగిన మునిసిపల్ ఎన్నికల్లో 16వ వార్డు నుండి కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేసిన అంగడి రజిత-కృష్ణ తన సమీప అభ్యర్థి పై 58 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. కౌన్సిలర్ గా గెలుపొందిన అంగడి రజిత-కృష్ణ కు పార్టీ శ్రేణులు, అభిమానులు, వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. విజయం అనంతరం 16వ వార్డు అంతటా సంబరాలు వెల్లివిరిశాయి. విజయ సంబరాల అనంతరం 16వ వార్డులో ఇంటింటికి తిరుగుతూ.. గెలిపించిన వార్డు ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు.. ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అంగడి రజిత-కృష్ణ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి గెలిపించిన ప్రతి ఓటరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. "మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా, 16వ వార్డును సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్తాను. మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, తాగునీరు, వీధి దీపాలు వంటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తాను" అని హామీ ఇచ్చారు. వార్డు ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, అందరికీ అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధిగా పనిచేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆశయాలకు అనుగుణంగా పారదర్శకంగా సేవలు అందించి, ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో నాయకులు అంగడి రాజు, అంగడి అవినాష్, గట్టు రంజిత్, శేఖర్, ప్యారపు రవి పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రముఖులు పాల్గొని కౌన్సిలర్‌ను అభినందించారు.





TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
శనివారం ఫిబ్రవరి 14, 2026

# నుమాయిష్ వాణిజ్య, సాంస్కృతిక వికాసానికి రోల్ మోడల్

- నుమాయిష్ ను జిల్లాలకు విస్తరించాలి
- నిమాయిష్ బహుమతుల ప్రదానోత్సవంలో మంత్రి జూపల్లి కృష్ణారావు

హైదరాబాద్, ఫిబ్రవరి 13 భారతీయ వెలుగు

దేశ వ్యాప్తంగా ఖ్యాతి గడించిన నాంపల్లి నుమాయిష్ కేవలం ఒక వ్యాపార ప్రదర్శన మాత్రమే కాదని, అది మన రాష్ట్ర వాణిజ్య, సాంస్కృతిక వికాసానికి రోల్ మోడల్‌గా నిలుస్తుందని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో గురువారం ఏర్పాటు చేసిన బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమానికి మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ, ఈ ప్రదర్శనకు ఇప్పటి వరకు 20 లక్షలకు పైగా సందర్శకులు వచ్చారని, ఇది హైదరాబాద్‌పై ప్రజలకు ఉన్న మక్కువను, నుమాయిష్‌పై ఉన్న నమ్మకాన్ని తెలియజేస్తోందని పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల చిన్న, మధ్య తరగతికి చెందిన వ్యాపారులు ఉత్పత్తి చేసిన వస్తువులను విక్రయించుకునేందుకు మన నుమాయిష్ వేదిక కావడం సంతోషకరంగా ఉందన్నారు. హైదరాబాద్ తో పాటు జిల్లాలకు ఎగ్జిబిషన్ ను






విస్తరించాలని సూచించారు. 1938లో స్థాపించిన ఈ నుమాయిష్ అనాడు 100 స్టాళ్లతో మొదలై, నేడు 1050 స్టాళ్లకు చేరడం మన పారిశ్రామిక ప్రగతికి నిదర్శనమని తెలిపారు. వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పిస్తూ ఆర్థికంగా ఎదగడంలో నుమాయిష్ కీలక పాత్ర పోషిస్తోందని చెప్పారు. చార్మినార్, గోల్కొండ, బిర్యానీ తరహాలోనే 'నుమాయిష్' హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌లో అంతర్భాగమైంది. ఇది భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటిచెప్పే వేదిక. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ఉన్న ఉత్పత్తులు ఇక్కడ కొలువుదీరడం వల్ల ఇది ఒక 'మినీ ఇండియా'ను తలపిస్తోంది. మన గంగా-జమునా తెహజీబ్‌కు ఇది నిలువుటద్దం అని ఆయన అన్నారు.వ్యాపారం ద్వారా వచ్చిన ఆదాయాన్ని తిరిగి సమాజానికి అందించడం గొప్ప విషయం. ముఖ్యంగా 19 విద్యా సంస్థలను నడుపుతూ, 30 వేల మంది విద్యార్థులకు, అందులోనూ మహిళా విద్యకు పెద్దపీట వేయడం ఎగ్జిబిషన్ సొసైటీ చేస్తున్న అద్భుతమైన కృషికి నిదర్శనమని వెల్లడించారు. నుమాయిష్ ద్వారా వచ్చిన ప్రతి రూపాయిని నిరుపేద విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు వినియోగించడం అభినందనీయమని అన్నారు. నుమాయిష్‌లో సందర్శకులకు ఉత్తమ సేవలను అందించిన స్టాల్ నిర్వాహకులు, పోలీస్, ట్రాఫిక్, విద్యుత్, ఆర్ అండ్ బీ, ఇతర శాఖల అధికారులకు బహుమతులను ప్రధానం చేశారు. 86వ నుమాయిష్ మరింత విజయవంతంగా, అద్భుతంగా జరగాలని అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిబిషన్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ సుఖేష్ రెడ్డి, సెక్రటరీ బీఎన్. రాజేశ్వర్, ట్రెజరర్ ఎన్. సంజీవ్ కుమార్, జాయింట్ సెక్రటరీ టి. చంద్రశేఖర్, ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ అడ్వైజర్ పి. హరినాథ్ రెడ్డి, కన్వీనర్ బి.అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీపై నమ్మకంతో మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పిచ్చారు

- ప్రజా తీర్పు.. మా ప్రభుత్వ పాలనకు నిదర్శనం!
- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయకేతనం: మంత్రి జూపల్లి కృష్ణారావు

కొల్లాపూర్, ఫిబ్రవరి 13: భారతీయ వెలుగు

మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారని, ఈ ఫలితాలే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. కొల్లాపూర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఏ ఎన్నికలైనా విజయం కాంగ్రెస్‌దేనని మరోసారి రుజువైందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను చూసి ప్రజలు మాకు పట్టం కట్టారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ఉద్ఘాటించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా అత్యధిక స్థానాలను గెలుచుకోవడం ప్రజలు ప్రభుత్వ పాలన పట్ల ఎంత సంతృప్తిగా ఉన్నారో చెబుతోందన్నారు. కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించిందని మంత్రి పేర్కొన్నారు. ఇక్కడ మొత్తం 19 స్థానాలకు గాను 16 స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుందని చెప్పారు. ఇది పార్టీ శ్రేణుల సమిష్టి కృషితోనే సాధ్యమైందని కొనియాడారు. ప్రతిపక్షాలు చేస్తున్న నిరాధారమైన విమర్శలను ప్రజలు ఏమాత్రం పట్టించుకోవడం లేదని, వారి తీర్పుతో ప్రతిపక్షాలకు తగిన గుణపాఠం చెప్పారని జూపల్లి వ్యాఖ్యానించారు. మున్సిపల్ ఫలితాల ఊపు రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లోనూ కొనసాగుతుందని, అక్కడ కూడా ప్రజలు ఇదే తరహా తీర్పును ఇవ్వబోతున్నారని ఆయన జోస్యం చెప్పారు.

# గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో రెండవ రోజు టాస్క్ శిక్షణ తరగతులు

పెద్దపల్లి ఫిబ్రవరి 13 భారతీయ వెలుగు

టాస్క్ రెండవ రోజు శిక్షణలో భాగంగా సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్ భవాని జాబ్ ఆపర్చునిటీ గురించి ప్రొఫెషనల్ ఎథిక్స్ ఇంటర్వ్యూ ప్రిపరేషన్ గురించి శిక్షణ ఇవ్వడం జరిగింది.దీనిలో భాగంగా ఉద్యోగ అవకాశాలు ఎక్కడ ఉన్నాయి జాబ్ పోర్టల్ ద్వారా సోషల్ మీడియా కొన్ని వెబ్సైట్లో ద్వారా తెలుసుకొని అప్లై చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రొఫెషనల్ ఎథిక్స్ లో భాగంగా బిహేవియర్, బాడీ లాంగ్వేజ్, మర్యాదగా మాట్లాడే విధానాన్ని



అలవర్చుకోవాలని సూచించారు. ఇంటర్వ్యూ స్కిల్స్ లో భాగంగా కమ్యూనికేషన్ స్కిల్స్,ఇంటర్వ్యూ ఫేస్ చేసే నైపుణ్యాలు, రెజ్యూమ్ తయారు చేయడం, ఈమెయిల్ చేసే విధానం మరియు ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో ఉద్యోగాలు సాధించడానికి అవసరమయ్యే నైపుణ్యాలు బోధించడం జరిగింది. ఈ రోజులో భాగంగా కళాశాల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ గారు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మూడు రోజుల టాస్క్ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జె .రవీందర్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీపై నమ్మకంతో మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పిచ్చారు

- ప్రజా తీర్పు.. మా ప్రభుత్వ పాలనకు నిదర్శనం!
- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయకేతనం: మంత్రి జూపల్లి కృష్ణారావు

హైదరాబాద్ ఫిబ్రవరి 13: భారతీయ వెలుగు

మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారని, ఈ ఫలితాలే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. కొల్లాపూర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఏ ఎన్నికలైనా విజయం కాంగ్రెస్‌దేనని మరోసారి రుజువైందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను చూసి ప్రజలు మాకు పట్టం కట్టారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ఉద్ఘాటించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా అత్యధిక స్థానాలను గెలుచుకోవడం ప్రజలు ప్రభుత్వ పాలన పట్ల ఎంత సంతృప్తిగా ఉన్నారో చెబుతోందన్నారు. కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించిందని మంత్రి పేర్కొన్నారు. ఇక్కడ మొత్తం 19 స్థానాలకు గాను 16 స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుందని చెప్పారు. ఇది పార్టీ శ్రేణుల సమిష్టి కృషితోనే సాధ్యమైందని కొనియాడారు. ప్రతిపక్షాలు చేస్తున్న నిరాధారమైన విమర్శలను ప్రజలు ఏమాత్రం పట్టించుకోవడం లేదని, వారి తీర్పుతో ప్రతిపక్షాలకు తగిన గుణపాఠం చెప్పారని జూపల్లి వ్యాఖ్యానించారు. మున్సిపల్ ఫలితాల ఊపు రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లోనూ కొనసాగుతుందని, అక్కడ కూడా ప్రజలు ఇదే తరహా తీర్పును ఇవ్వబోతున్నారని ఆయన జోస్యం చెప్పారు.

# 92 మద్యం బాటిళ్ల పట్టివేత..

- మూడు కార్లు.. 15 మందిపై కేసు నమోదు

హైదరాబాద్ ఫిబ్రవరి 13 భారతీయ వెలుగు

ఎయిర్ పోర్ట్ నుంచి గోవా మద్యం వస్తుందనే సమాచారం మేరకు ఎక్సైజ్ ఎస్టీఎఫ్ ఏ టీమ్ లీడర్ అంజిరెడ్డి సిబ్బంది కలిసి పహాడ్ షరీఫ్ వద్ద వాహనాల తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీల్లో 92 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు.

నాలుగు బ్యాచ్‌లుగా తనిఖీలు చేపట్టారు. మొదటి కేసులో 23 మద్యం బాటిళ్లను, ఒక కారును స్వాధీనం చేసుకొని, నలుగురు పై కేసు నమోదు చేశారు.రెండో కేసులో 34 మద్యం బాటిళ్లను, కారు స్వాధీనం చేసుకొని ఐదుగురిపై కేసు నమోదు చేశారు.మూడో కేసులో 21 మద్యం బాటిళ్లను,



కారును స్వాధీనం చేసుకొని ఆరుగురిపై కేసు నమోదు చేశామని అంజిరెడ్డి తెలిపారు. నాలుగో కేసులో 14 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం బాటిళ్లను 92 మద్యం బాటిళ్లను, మూడు కార్లను, 15 మందిని మీర్‌పేట్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించినట్లు ఆయన తెలిపారు.శంషాబాద్ నుంచి ఎన్‌డీపీఎల్ మద్యం తీసుక కఠిన చర్యలు.. కృష్ణ ప్రియ.. ఎక్సైజ్ సూపరిండెంట్,శంషాబాద్, రంగారెడ్డి

శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు విమానాల్లో గోవా, హర్యానా, ఢిల్లీతో పాటు ఇతర ప్రాంతాల నుంచి ఎన్‌డీపీఎల్ (నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్)ను తెలంగాణకు తీసుక రావడం నేరం. చాల మంది గోవా నుంచి విమానాల్లో తక్కువ ధరలకు మద్యాన్ని తీసుక వచ్చి ఎక్కువ ధరలకు అమ్మకాలు జరుపుతూ సొమ్ము చేసుకుంటున్నారు. గోవా, ఢిల్లీ, రాజస్థాన్ మద్యాన్ని తీసుక వచ్చి కార్లలో తరలిస్తున్నారు. ఇక నుంచి ఎవరైనా గోవా ఇతర ప్రాంతాల నుంచి ఎన్‌డీపీఎల్ మద్యం తీసుక వస్తే కార్లతోపాటు వ్యక్తులపై కేసులు నమోదు చేస్తాం..

# ఎన్నికల విధుల్లో ఉన్న పోలీసులు, ప్రభుత్వ అధికారుల పై దౌర్జన్యాలు చేస్తే, దురుసుగా ప్రవర్తిస్తే చట్టం ప్రకారం కఠిన చర్యలు: డిజిపి బి. శివధర్ రెడ్డి.

హైదరాబాద్ ఫిబ్రవరి 13 భారతీయ వెలుగు

ఎన్నికల ప్రక్రియలో నిమగ్నమై ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసు సిబ్బందిపై ఎవరైనా చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి స్పష్టం చేశారు. నిబంధనల మేరకు ఎన్నికలను నిర్వహించేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న సిబ్బందిని దుర్భాషలాడటం, వారి మీద దాడులకు దిగడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని డిజిపి హెచ్చరించారు. ప్రజాప్రతినిధులైనా, అభ్యర్థులైనా, రాజకీయ పార్టీల కార్యకర్తలైనా చట్టానికి ఎవరూ అతీతులు కారని, విధి నిర్వహణలో ఉన్న అధికారులను అడ్డుకుంటే చట్టం తన పని తాను చేసుకుపోతుందని తేల్చి చెప్పారు. ఏ రాజకీయ పార్టీకి చెందిన వారైనా, ఎంతటి ప్రభావశీల వ్యక్తులైనా సరే... ఎన్నికల విధుల్లో ఉన్న ప్రభుత్వ, పోలీసు ఉద్యోగులపై చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని డిజిపి ఈ సందర్భంగా హెచ్చరికలు జారీ చేశారు. ఎన్నికల విధుల్లో ఉన్న ప్రభుత్వ, పోలీసు ఉద్యోగులపై ఏవైనా ఫిర్యాదు చేయదలుచుకుంటే రాష్ట్ర ఎన్నికల సంఘానికి గాని, పై అధికారులకు గానీ ఫిర్యాదు చేయవచ్చు కానీ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుంటే సహించేది లేదని చెప్పారు.ఇప్పటికే పోలీసుల మీద, ప్రభుత్వ ఉద్యోగుల మీద చేసిన దౌర్జన్యాల గురించి రిజిస్టర్ అయిన కేసుల విచారణ సత్వరమే పూర్తి చేసి తదుపరి చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ లకు, సిపిలకు ఆదేశాలు జారీ చేశామని చెప్పారు.వోట్ల లెక్కింపు సందర్భంగా రాజకీయ నాయకులు, రాజకీయ శ్రేణులు ఎన్నికల సిబ్బందికి సహకరిస్తూ నిబంధనల మేరకు వ్యవహరించాలని డిజిపి బి. శివధర్ రెడ్డి స్పష్టం చేశారు.

# 85వ ఆల్ ఇండియా ఇండస్ట్రియల్ ఎక్సిబిషన్ లో జైలు శాఖ స్టాల్కు బెస్ట్ స్టాల్ అవార్డు







హైదరాబాద్ ఫిబ్రవరి 13 భారతీయ వెలుగు

హైదరాబాదు నంపల్లి ఎక్సిబిషన్ గ్రౌండ్స్లో జరిగిన 85వ All India Industrial Exhibition (నమైష్)లో జైలు శాఖ ఏర్పాటు చేసిన స్టాల్ను స్టేట్ గవర్నమెంట్ స్టాల్స్ విభాగంలో బెస్ట్ స్టాల్ అవార్డుతో సత్కరించారు. ఇది జైలు శాఖకు ఐదవసారి లభించిన అవార్డు.

అవార్డు ను డాక్టర్ సౌమ్య మిశ్రా, ఐపీఎస్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ ఒ కరెక్షనల్ సర్వీసెస్, తెలంగాణ, ముఖ్య అతిథి, జుపల్లి కృష్ణ రావు, ప్రొహిబిషన్ ఒ ఎక్సైజ్, టూరిజం ఒ కల్చర్ మంత్రి, తెలంగాణ ప్రభుత్వ అధ్యక్షతన స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్. సుకేష్ రెడ్డి, ఎగ్జిబిషన్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్; బి. ఎన్. రాజేశ్వర్, సెక్రటరీ; మరియు శ్రీ ఎన్. సంజీవ్ కుమార్, ట్రెజరర్, కూడా పాల్గొన్నారు.

జైలు మోడల్ లా నిర్మించబడిన స్టాల్ దృశ్యానికి ప్రత్యేక ఆకర్షణను ఇచ్చి, సందర్శకులని ఆకట్టుకుంది. జైలులో శిక్షణ పొందిన ఖైదీలు రూపొందించిన అందమైన చార్మినార్ మోడల్స్ ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. మొదటిసారిగా ఖైదీలచే స్వచ్ఛమైన తేనెను ఉత్పత్తి, ప్యాక్ చేసి ప్రదర్శించారు. మహిళలకు సంబంధించిన వివిధ ఉత్పత్తులు ఎక్కువ విక్రయాలు సాధించాయి. అంతేకాక, ఝొర్వక్-శీ-ఔఝశ్రేష్ఠ ఉత్పత్తులు కూడా ప్రదర్శించబడి, ప్రజల నుంచి మంచి అభినందన పొందాయి. మొత్తం రూ. 67,31,342 విలువలో స్టాల్లో విక్రయాలు నమోదయ్యాయి, ఖైదీలు తయారు చేసిన వస్తువులపై ప్రజల్లో మంచి డిమాండ్ ఉంది అని స్పష్టం అవుతోంది.

డాక్టర్ సౌమ్య మిశ్రా, ఐపీఎస్, స్టాల్ ను అనేక సార్లు సందర్శించి, ఎగ్జిబిషన్ సొసైటీ అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించి, స్టాల్ ప్రదర్శనను మరింత ఆకర్షణీయంగా మార్చారు, తద్వారా విక్రయాలు పెరిగాయి.

ఈ కార్యక్రమంలో శ్రీ ఎన్. మురళి బాబు, ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్, మరియు డాక్టర్ డి. శ్రీనివాస్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్, హైదరాబాద్ రేంజ్, పాల్గొన్నారు.

# తెలంగాణ 'పుర' ఫలితాలు.. కాంగ్రెస్‌దే పైచేయి

తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. ఫలితాలు ఒక్కొక్కటిగా వెల్లడవుతున్నాయి. ఇప్పటి వరకు వెల్లడైన ఫలితాల ప్రకారం మెజార్టీ స్థానాల్లో కాంగ్రెస్ (జశీఅస్త్రతీవం) పార్టీ విజయం సాధించింది.

ఏ పార్టీకి.. ఏ మున్సిపాలిటీ..కాంగ్రెస్: నేరేడు చర్ల, హుజూర్‌నగర్, హాలియా, కోదాడ, నందికొండ, చండూరు, చిట్యాల, భూత్పూర్, ధర్మపురి, భీంగల్, బిచ్కుంద, బాన్సువాడ, ఎల్లారెడ్డి, చొప్పదండి, సుల్తానాబాద్, చెన్నూరు, మంథని, హుస్నాబాద్, మరిపెడ, డోర్నకల్, నారాయణఖేడ్, సంగారెడ్డి, ఆందోలు-జోగిపేట, సదాశివపేట, రామాయంపేట, హుజూరాబాద్, కొల్లాపూర్, కల్వకుర్తి, మద్దూరు, పెబ్బేరు, స్టేషన్‌ఘన్‌పూర్, మధిర, అశ్వారావుపేట, ఇల్లెందు, ములుగు, యాదగిరి గుట్ట, ఆలేరు

భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
శనివారం ఫిబ్రవరి 14, 2026

# బైండోవర్ నిబంధనల ఉల్లంఘన: రౌడీషీటర్‌కు నెల రోజుల జైలు శిక్ష

హైదరాబాద్: ఫిబ్రవరి 13 భారతీయ వెలుగు
పాతబస్తీలో శాంతిభద్రతలను పరిరక్షించేందుకు మరియు అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు తీసుకుంటున్న చర్యల్లో భాగంగా, ఫలక్‌నుమా డివిజన్ పరిధిలోని ఒక రౌడీషీటర్‌పై కఠిన చర్యలు తీసుకోవడం జరిగింది.

**1. కేసు నేపథ్యం:**
బహదూర్‌పురా పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్ హారూన్ రషీద్ గతంలో అనేక నేరాల్లో పాలుపంచుకున్నాడు. ఈ క్రమంలో, స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిని నెలకొల్పడానికి మరియు సత్ప్రవర్తనతో ఉంటానని అతను మెజిస్ట్రేట్ ముందు పూచీకత్తు (దీశీఅం) సమర్పించి బైండోవర్ అయ్యాడు.

**2. నిబంధనల ఉల్లంఘన:**
బైండోవర్ గడువు అమలులో ఉన్న సమయంలోనే, సదరు రౌడీషీటర్ మళ్లీ ఒక క్రిమినల్ కేసులో పట్టుబడ్డాడు. దీని ద్వారా అతను ప్రభుత్వం




ముందు కుదుర్చుకున్న బాండ్ నిబంధనలను ఉల్లంఘించినట్లయింది.

**3. మెజిస్ట్రేట్ ముందు హాజరు:**
ఈ ఉల్లంఘనను తీవ్రంగా పరిగణించిన బహదూర్‌పురా పోలీసులు, హారూన్ రషీద్‌ను హైదరాబాద్ జిల్లా స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ (రాజువీ) శ్రీమతి కె. జ్యోతి గారి ముందు హాజరుపరిచారు. అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మరియు అతను చెల్లించిన బాండ్ మొత్తాన్ని జప్తు చేయాలని పోలీసులు కోరారు.

**4. శిక్షా వివరాలు:**
పోలీసులు సమర్పించిన రికార్డులు మరియు సాక్ష్యాధారాలను పరిశీలించిన గౌరవ మెజిస్ట్రేట్, బైండోవర్ నిబంధనలను అతిక్రమించినందుకు గాను హారూన్ రషీద్‌కు ఒక నెల (30 రోజులు) సాధారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు.

**5. జైలుకు తరలింపు:**
కోర్టు ఆదేశాల మేరకు నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు, రిమాండ్ నిమిత్తం అతడిని చంచల్‌గూడ కేంద్ర కారాగారానికి తరలించారు.
"నగరంలో శాంతికి విఘాతం కలిగించే వారు లేదా చట్టపరమైన నిబంధనలను ఉల్లంఘించే రౌడీషీటర్లపై కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాము."

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయకేతనం

- **ప్రజా పాలనకు పట్టం కట్టిన ప్రజలు: మంత్రి జూపల్లి కృష్ణారావు**
- **పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని 2 కార్పొరేషన్లు, 6 మున్సిపాలిటీలు కైవసం**

హైదరాబాద్ ఫిబ్రవరి 13 భారతీయ వెలుగు
పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ విజయాన్ని నమోదు చేసింది. పార్టీ శ్రేణుల సమిష్టి కృషి, ప్రభుత్వంపై ప్రజలకున్న విశ్వాసంతోనే ఈ అఖండ విజయం సాధ్యమైందని పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి, ఎన్నికల ఇంచార్జ్ జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.ఎన్నికల ఇంచార్జ్‌గా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి మంత్రి జూపల్లి కృష్ణారావు క్షేత్రస్థాయిలో సమావేశాలు నిర్వహించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలతో నిరంతరం సమన్వయం చేస్తూ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. పెద్దపల్లి పరిధిలోని రెండు కార్పొరేషన్లు, ఆరు మున్సిపాలిటీల్లో స్పష్టమైన మెజార్టీతో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం పార్టీ పటిష్టతకు నిదర్శనమని ఆయన అన్నారు.ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ మార్గదర్శకత్వంలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ శ్రేణులు అహర్నిశలు శ్రమించాయి. ఈ విజయం కార్యకర్తల కష్టానికి దక్కిన ఫలితం అని జూపల్లి కొనియాడారు.రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వ రెండేళ్ల పాలనపై ప్రజలకున్న నమ్మకాన్ని ఈ ఎన్నికల తీర్పు ప్రతిబింబిస్తోందని మంత్రి వ్యాఖ్యానించారు. గెలుపునకు కారకులైన ప్రతి ఒక్క నాయకుడికి, కార్యకర్తకు పేరుపేరునా అభినందనలు తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా మరింత ఉత్సాహంతో ముందుకు సాగుతామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ప్రతిపక్షాలకు ఈ ఎన్నికల ఫలితాలు చెంప పెట్టు అని, ఇకనైనా అసత్య ప్రచారాలు మానుకొని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో నిర్మాణాత్మక పాత్ర పోషించాలని హితవు పలికారు.

# ఎరువుల ఉత్పత్తికి సంపూర్ణ సహకారం... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- **రామగుండం లోని ఎరువుల కర్మాగారం, గోదావరిఖని జనరల్ ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి ఫిబ్రవరి 13: భారతీయ వెలుగు
నిర్దేశిత లక్ష్యం మేరకు ఎరువుల ఉత్పత్తి చేసి రాష్ట్రానికి సరఫరా చేసేందుకు అవసరమైన సంపూర్ణ సాయ సహకారాలు జిల్లా యంత్రాంగం నుంచి ఆర్ ఎఫ్ సి ఎల్ కు అందిస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం లోని ఎరువుల కర్మాగారం, గోదావరిఖని జనరల్ ఆసుపత్రిని తనిఖీ చేశారు.ఆర్ ఎఫ్ సి ఎల్ ప్లాంట్ లో జిల్లా కలెక్టర్ సెంట్రల్ కంట్రోల్ రూమ్ ప్రిల్లింగ్ టవర్,బ్యాగింగ్,లోడింగ్ ఉ డిస్పాచ్ విభాగాలను పరిశీలించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రస్తుత యాసంగి సీజన్‌లో తెలంగాణ రాష్ట్రానికి 2,14,223 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేసినందుకు ఆర్ఎఫ్సిఎల్ అధికారులను కలెక్టర్ అభినందించారు. రైతులకు వ్యవసాయ సీజన్‌లో సమయానుకూలంగా మరియు తగిన పరిమాణంలో యూరియా అందుబాటులో ఉంచినందుకు సంస్థ యాజమాన్యం మరియు సిబ్బంది చేసిన కృషిని ప్రశంసించారు.ఉత్పత్తి, రవాణా పరిస్థితులను సమీక్షించిన అనంతరం, పీక్ డిమాండ్ సమయంలో తెలంగాణ రైతులకు యూరియా నిరంతర సరఫరా జరుగేలా ప్లాంట్‌ను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ఆర్ఎఫ్సిఎల్ యాజమాన్యం పూర్తి సహకారం అందిస్తామని, స్థిరమైన ఉత్పత్తి మరియు సమయపాలిత ఎరువుల సరఫరా ద్వారా రైతు సమాజానికి మద్దతుగా పనిచేస్తామని పునరుద్ఘాటించింది.అనంతరం గోదావరిఖని జనరల్ ఆసుపత్రి సందర్శించిన కలెక్టర్ గ్రౌండ్ ఫ్లోర్ జరుగుతున్న రిన్నోవేషన్ పనులను పరిశీలించారు. ఆసుపత్రిలో రోగులు, వారి సహాయకులు నిలబడి వేచి చూసే అవసరం రాకుండా అదనపు కుర్చీలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.ఆసుపత్రి ప్రాంగణంలో సిసి రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి ఆవరణలో ఎక్కడ దుమ్ము లేవకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. డ్రెస్ స్టోర్ నందు ఎక్కడ కూడా మందుల కొరత రాకుండా జాగ్రత్తలు వహించాలని, అవసరమైన రాక్స్ ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట వైద్యులు డా.రాజు, డా.అరుణ కృపా భాయ్, టిజి ఎంఐడిసి ఈఈ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భూ నిర్వాసితులతో సమావేశం నిర్వహణ.

- **జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి.**

హైదరాబాద్ ఫిబ్రవరి 13 భారతీయ వెలుగు
ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్ట్ భూ నిర్వాసితులతో జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి అభిప్రాయాలను తెలుసుకున్నారు.శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిటీ సభ్యులతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. పారడైజ్ జంక్షన్ నుండి షామీర్పేట్ ఓ ఆర్ ఆర్ జంక్షన్ వరకు 18.10 కిలోమీటర్లు చేపట్టే కారిడార్ భూ సేకరణ ప్రక్రియలో భాగంగా హైదరాబాద్ పరిధిలోని ప్యారడైజ్ నుండి లోతుకుంట పరిధి వరకు 11.70 కిలోమీటర్ల భూ సేకరణకు సంబంధించి తిరుమలగిరి, కాకాగుడా, తోకట్ట అలాగే మచ్చ బొల్లారం గ్రామాలకు చెందిన భూ నిర్వాసితులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ సేకరణ ప్రక్రియలో పారదర్శకత, స్పష్టత ఉండేలా చర్యలు తీసుకుంటామని అలాగే ఎలివేటెడ్ కారిడార్ మార్గంలో ట్రాఫిక్ తగ్గింపు, కనెక్టివిటీ మెరుగుదల, పట్టణ మౌలిక సదుపాయాల బలోపేతానికి ఈ ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్ట్ వ్యూహాత్మకంగా ఎంతో ముఖ్యమని అన్నారు. తదుపరి ఎలివేటెడ్ కారిడార్ భూ నిర్వాసితులకు పరిహార విషయంలో ప్రభుత్వ విధివిధానాలు తెలియజేయడం అలాగే నిర్వాసితుల యొక్క అభిప్రాయాలను కూడా ఈ సందర్భంగా స్వీకరించటం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు భూ సేకరణ అధికకారి అపర్ణ, హెచ్ఎండిఏ భూసేకరణ అధికారి అర్చన, ఆర్ అండ్ బి, సంబంధిత శాఖ అధికారులు, భూమి నిర్వాసితులు తదితరులు పాల్గొన్నారు.

# నుమాయిష్--2026లో జీహెచ్ఎంసీకి 'బెస్ట్ స్టాల్ అవార్డు'

**-- హర్షం వ్యక్తం చేసిన కమిషనర్ ఆర్ వి కర్ణన్.**
**-- స్వయం సహాయక సంఘాల మహిళలకు అభినందనలు**

హైదరాబాద్, ఫిబ్రవరి 13, భారతీయ వెలుగు
నాంపల్లి నుమాయిష్--2026 ఎగ్జిబిషన్ లో జీహెచ్ఎంసీకి "బెస్ట్ స్టాల్" అవార్డు లభించింది. జరిగిన నుమాయిష్ లో జీహెచ్ఎంసీ అర్బన్ కమ్యూనిటీ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్ లో 35 స్వయం సహాయక సంఘాలు తమ వస్తువులను ప్రదర్శన, అమ్మకం కు ఉంచాయి.ఇవన్నీ చేతితో తయారు చేసిన ఉత్పత్తులే కావడం




విశేషం.వీటికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. నూమయుష్ కు విచ్చేసిన వేలాదిమంది ప్రజలు ఈ స్టాల్ ను సందర్శించారు.జీహెచ్ఎంసీ కమిషనర్ పేరుతో నుమాయుష్ నిర్వాహకులు ప్రశంసా పత్రాన్ని అందించారు. గోషామహల్ ప్రాజెక్ట్ ఆఫీసర్ విజయలక్ష్మి ప్రశంసా పత్రాన్ని, మెమెంటో ను స్వీకరించారు. జిహెచ్ఎంసికి బెస్ట్ స్టాల్ అవార్డు రావడం పట్ల కమిషనర్ ఆర్ వి కర్ణన్ హర్షం వ్యక్తం చేశారు. తమ ఉత్పత్తులు ప్రదర్శించిన స్వయం సహాయక సంఘాల సభ్యులకు, పట్టణ సామాజిక అభివృద్ధి అధికారులకు అభినందనలు తెలియజేశారు.

# ఆర్టీసీ పరీక్షల అభ్యర్థుల కోసం వెబ్‌సైట్‌లో పాత ప్రశ్నపత్రాలు: టిఎస్ఎల్పిఆర్బి చైర్మన్ వి.వి శ్రీనివాసరావు

హైదరాబాద్, ఫిబ్రవరి 13: భారతీయ వెలుగు
తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టి జి ఎస్ ఆర్ టి సి)లో ఖాళీగా ఉన్న ట్రాఫిక్ సూపర్‌వైజర్ ట్రైనీ (టిఎస్టి), మెకానికల్ సూపర్‌వైజర్ ట్రైనీ (ఎం ఎస్ టి) పోస్టుల భర్తీకి సంబంధించి అభ్యర్థులకు తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ నియామక మండలి (టి ఎస్ ఎల్ పి ఆర్ బి) కీలక ఊరటనిచ్చింది. ఈ పోస్టుల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు పరీక్షా విధానంపై అవగాహన పెంచుకునేందుకు వీలుగా, గతంలో నిర్వహించిన రాత పరీక్షలకు సంబంధించిన పాత ప్రశ్నపత్రాలను మండలి అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది.
ఈ మేరకు టి ఎస్ ఎల్ పి ఆర్ బి చైర్మన్ వి.వి. శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మార్చి 29వ తేదీన (ఆదివారం) రెండు విడతల్లో ఈ రాత పరీక్షలు జరగనున్న నేపథ్యంలో, అభ్యర్థుల సౌకర్యార్థం పాత ప్రశ్నపత్రాలను పీడీఎఫ్ రూపంలో వెబ్‌సైట్‌లో ఉంచినట్లు ఆయన తెలిపారు. ఈ ఏడాది జనవరి 21న విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారమే పరీక్షలు నిర్వహిస్తామని, అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని సన్నద్ధం కావాలని చైర్మన్ సూచించారు. ఆసక్తి గల అభ్యర్థులు మండలి అధికారిక వెబ్‌సైట్ ఝఝ.స్ర్రజూతీఎ.ఱఅ సందర్శించి వీటిని డౌన్‌లోడ్ చేసుకోవచ్చని పేర్కొన్నారు.
పరీక్షలు మార్చి 29న ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో నిర్వహించనున్నామని తెలియజేశారు.

# ప్రియాంక గాంధీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ...

- **మున్సిపల్ ఎన్నికల్లో గెలుపుపై సీఎంకు ప్రియాంక అభినందనలు**



హైదరాబాద్ ఫిబ్రవరి 13 భారతీయ వెలుగు
ఏఐసీసీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ ప్రియాంక గాంధీతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శుక్రవారం సాయంత్రం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ఫలితాలపైన చర్చ జరిగింది. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంపై ప్రియాంక గాంధీ హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని ఆమె ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజలు సంతృప్తిగా ఉన్నందున కాంగ్రెస్ పార్టీకి ఘన విజయం కట్టబెట్టారని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రియాంక గాంధీకి తెలియజేశారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ నరాల శేఖర్,ఇండిపెండెంట్ అభ్యర్థులు కుమ్మరి శిరీష-శ్రీనివాస్,ఆలె(ట్రైలర్) శ్రీనివాస్

- **కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

హైదరాబాద్ ఫిబ్రవరి 13 భారతీయ వెలుగు
మున్సిపల్ ఎన్నికల్లో విజయదంకా మోగించిన కాంగ్రెస్ పార్టీ లో చేరికల పర్వం కొనసాగుతుంది.. శుక్రవారం వెలువడిన ఫలితాల్లో గెలుపొందిన బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ నరాల శేఖర్,ఇండిపెండెంట్ అభ్యర్థులు కుమ్మరి శిరీష శ్రీనివాస్, ఆలే(ట్రైలర్) శ్రీనివాస్ లు, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి ప్రభుత్వ విప్ కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు..ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీపై ప్రజల విశ్వాసం రోజు రోజుకు పెరుగుతోందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలు ప్రజల మార్పు ఆకాంక్షకు నిదర్శనమని వ్యాఖ్యానించారు. అభివృద్ధి, పారదర్శక పాలన, సంక్షేమ పథకాల సమర్థ అమలు వంటి అంశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు...

# కాంగ్రెస్ ఖాతాలో 94 మున్సిపాలిటీలు, ఐదు కార్పొరేషన్లు

- అభివృద్ధి, సంక్షేమానికి
- పట్టణ ప్రజలు పెద్దపీట వేశారు
- రెండు కార్పొరేషన్లు హంగు
- బీఆర్ఎస్, బిజెపి కట్టు కథలను ప్రజలు నమ్మలేదు
- అత్యున్నత ప్రమాణాలతో పాలనను అందిస్తాం
- గాంధీభవన్ ప్రెస్ మీట్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

హైదరాబాద్ ఫిబ్రవరి 13 భారతీయ వెలుగు

రాష్ట్రంలో ఎన్నికలు జరిగిన 116 మున్సిపాలిటీలు ఏడు కార్పొరేషన్ ఎన్నికల్లో
ఇప్పటివరకు అందిన ఫలితాల మేరకు 83 మున్సిపాలిటీలు, ఐదు కార్పొరేషన్ల ను కాంగ్రెస్ పార్టీ అజేయంగా కైవసం చేసుకుంది.. ఇంకా కొంత సమాచారం రావాల్సి ఉంది మా స్థానాలు మరిన్ని పెరుగుతాయి అన్నారు. స్వతంత్రులు, ఇతర పార్టీల వారు మాతో కలిసి పనిచేయడానికి ఆసక్తిగా ఉన్నారు చివరకు మొత్తంగా 116 మున్సిపాలిటీలకు గాను 90 నుంచి 94 మున్సిపాలిటీలు కాంగ్రెస్



ఖాతాలో జమ అవుతాయని స్పష్టం చేశారు. ఏడు కార్పొరేషన్లకు ఎన్నికలు జరగగా ఐదు కార్పొరేషన్లలో కాంగ్రెస్ తిరుగులేని మెజారిటీ సాధించింది మరో రెండు చోట్ల హంగ్ ఏర్పడింది అన్నారు. అక్కడ బిజెపి, కాంగ్రెస్, ఇండిపెండెంట్ లు ఉన్నారు, పూర్తి వివరాలు వచ్చిన తర్వాత ఆ సంఖ్య పెరిగే అవకాశం ఉంటుంది అన్నారు. గత రెండు దశాబ్దాల కాలంలో కాంగ్రెస్ పార్టీకి ఇంత పెద్ద ఎత్తున మున్సిపల్ స్థానాలు రావడం సంతోషం కలిగించే విషయం అన్నారు. అభివృద్ధి ,సంక్షేమం విశ్వసనీయతకు రాష్ట్ర ప్రజలు పెద్దపీటవేశారని ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయని, రాష్ట్ర ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారని ఈ ఫలితాలతో తేటతెల్లమైందని డిప్యూటీ సీఎం తెలిపారు.
రాష్ట్రంలోని బిఆర్ఎస్, బిజెపి నేతలు ప్రతిరోజు గాలి కబుర్లు చెబుతూ కట్టు కథలు వినిపిస్తూ రాష్ట్ర ప్రభుత్వం పైన కాంగ్రెస్ పార్టీ పైన చేస్తున్న విమర్శలను గమనించి రాష్ట్ర ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికల్లో సరైన తీర్పును ఇచ్చారని అన్నారు. పట్టణ ప్రజలు ఇచ్చిన స్పష్టమైన తీర్పుతో ప్రజా ప్రభుత్వం బాధ్యత మరింత పెరిగింది అత్యున్నత ప్రమాణాలతో పాలన అందిస్తామని స్పష్టం చేశారు. ప్రజల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న నిబద్ధత ఈ ఫలితాలతో స్పష్టమైందని అన్నారు.
పార్లమెంటు ఎన్నికల్లో, ఆ తర్వాత కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఆ తరువాత పంచాయతీ ఎన్నికల్లో వరుసగా ప్రజా ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు పట్టం కట్టారని, ప్రతిపక్షాలు ఈ విషయాన్ని గమనంలో పెట్టుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు. ప్రసారమాధ్యమాల్లో కనిపించాలని, ప్రజల్లో ఉనికిని కాపాడుకోవాలని ప్రతిపక్షాలు కట్టు కథలు అల్లడం, తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలనీ డిప్యూటీ సీఎం సూచించారు. ప్రజలకు జవాబుదారీగా వ్యవహరించాలని, రాష్ట్రంలో ప్రతిపక్షాలు ఉండాలని ప్రజాస్వామ్య వాదిగా తాను బలంగా కోరుకుంటానని డిప్యూటీ సీఎం తెలిపారు. సంపూర్ణ విజయం కోసం శ్రమించిన పార్టీ నేతలు, కార్యకర్తలకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# అధికారికంగా బిజెపి 250కు పైగా వార్డుల్లో బిజెపి విజయం సాధించింది

- భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు

హైదరాబాద్ ఫిబ్రవరి 13 భారతీయ వెలుగు

రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాల్టీలు, 7 కార్పొరేషన్లలో జరిగిన ఎన్నికల్లో ఇప్పటివరకు అధికారికంగా బిజెపి 250కు పైగా వార్డుల్లో బిజెపి విజయం సాధించింది. దాదాపు 6 మున్సిపాలిటీల్లో బీజేపీ సింగిల్ లార్జెస్ట్ పార్టీగా అవతరించింది.
మొట్టమొదటిసారిగా నిజామాబాద్, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్లను కైవసం చేసుకునే దిశగా బీజేపీ ముందుకెళ్తోంది.
మున్సిపల్ కార్పొరేషన్లలో దాదాపు 70 డివిజన్ల వరకు గెలిచే పరిస్థితి కనిపిస్తోంది.
మంచిర్యాల, రామగుండం, నల్లగొండ తదితర ప్రాంతాల్లో గతంలో కంటే బిజెపి మెరుగుపడింది.
మొత్తం కలిపి కార్పొరేషన్లు, వార్డు మెంబర్లు కలిపి 320 నుంచి 350 స్థానాల్లో బిజెపి విజయం సాధించే దిశగా ఉంది.
5 మున్సిపాలిటీలను బిజెపి కైవసం చేసుకుంటున్నాం. వేములవాడ, రాయికల్, నారాయణపేట్, ఆదిలాబాద్, మెట్‌పల్లి.. ఈ ప్రాంతాల్లో చైర్మన్ పదవులను కూడా బిజెపి గెలుచుకుంటోంది.
గతంలో కేవలం 2 మున్సిపాలిటీల్లో మాత్రమే విజయం సాధించగా, దాదాపు 241 వార్డు మెంబర్లు గెలవడం జరిగింది. ఈసారి ఆ సంఖ్య గణనీయంగా పెరిగింది.ఎన్నికల ప్రచారంలో భారతీయ జనతా పార్టీ మేనిఫెస్టోను విడుదల చేసింది. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు ఎలా తీసుకువస్తాం, మున్సిపాలిటీలను ఎలా అభివృద్ధి చేస్తామనేది వివరించాం. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు, అవినీతి, ప్రజలకు చేసిన మోసాలు, అన్యాయంపై చార్జ్ షీట్ విడుదల చేశాం.
ఈ ఎన్నికల్లో దాదాపు 350 సీట్లు గెలిచే దిశగా ఫలితాలు కనపడుతున్నాయి.
సుమారు 200 వార్డుల్లో 2 నుంచి 25 ఓట్ల తేడాతో బిజెపి అభ్యర్థులు స్వల్పంగా ఓడిపోయారు. త్రిముఖ



పోటీ కారణంగా కొన్ని ప్రాంతాల్లో బిజెపి కి కొంత నష్టం జరిగింద న్నారు
గతంలో ప్రాతినిధ్యం లేని జిల్లాల్లో కూడా బిజెపి ఖాతా తెరిచింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో ఒక వార్డు, కొత్తగూడెం కార్పొరేషన్‌లో ఒక డివిజన్‌లో విజయం సాధించింద ని
స్థానిక సంస్థల ఎన్నికల్లో సాధారణంగా ఫలితాలు అధికార పార్టీకి అనుకూలంగా ఉంటాయి. అయినప్పటికీ కాంగ్రెస్‌కు స్పష్టమైన మెజారిటీ రాలేదు.. చాలాచోట్ల హంగ్ పరిస్థితి ఉంది. దీంతో కాంగ్రెస్ చెప్పుకునేంత గొప్ప విజయమేమీ కాదు. సాధించిన విజయాలు కూడా అధికార దుర్వినియోగం, పోలీసుల దౌర్జన్యాలతోనే.
భారతీయ జనతా పార్టీ ఎదుగుతున్న పార్టీ. బీఆర్ఎస్ దిగజారుతున్న పార్టీ. బిజెపి ఓటు షేర్ 13% నుంచి 20 శాతానికి పెరిగినట్లు కనిపిస్తోంది.
ఆదిలాబాద్, ఖానాపూర్, బైంసా ప్రాంతాల్లో చైర్మన్ స్థానాలను గెలుచుకుంటాం.
మజ్లిస్ మద్దతుతోనే చాలాచోట్ల కాంగ్రెస్, బీఆర్ఎస్ గెలిచాయి. అర్బన్ నక్సలైట్లు, కమ్యూనిస్టులు, ఎంఐఎం కలిసి భారతీయ జనతా పార్టీని ఓడించే ప్రయత్నం చేశారు.
భారతీయ జనతా పార్టీ గెలుపును అడ్డుకునే లక్ష్యంగా రెండోస్థానంలో కాంగ్రెస్ లేదా బీఆర్ఎస్ ఏది ఉంటే ఆ పార్టీకి ఓటు వేయాలని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ స్వయంగా ముస్లిం ఓటర్లకు పిలుపునిచ్చార ని అన్నారు
కాంగ్రెస్--బీఆర్ఎస్--ఎంఐఎం మధ్య "ఫెవికాల్ బంధం" ఉంది.
మజ్లిస్ మద్దతు లేకుంటే కాంగ్రెస్, బీఆర్ఎస్ గెలవలేవు. మేం చాలాచోట్ల స్వల్ప తేడాతో ఓడాం. అందుకు కారణం మజ్లిస్ పార్టీయే.
రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల నేపథ్యంలో, కాంగ్రెస్ ప్రభుత్వం జీహెచ్ఎంసీని మూడు ముక్కలు చేసి మజ్లిస్‌కు ఒక మేయర్ సీటు కట్టబెట్టే ప్రయత్నం చేసింది.
ఈ మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో హంగ్ వచ్చిన చోట బిజెపి ఎవరికీ సపోర్ట్ చేయదు. ఎక్కడా ఇతర పార్టీలకు మద్దతు ఇవ్వం.అని
తెలంగాణలో గత స్థానిక స్థానిక ఎన్నికల్లో కూడా బిజెపి మంచి ఫలితాలు సాధించింది. అదేవిధంగా మున్సిపల్ ఎన్నికల్లో కూడా బిజెపి ఆశించిన ఫలితాలు రాకపోవచ్చు గానీ.. బిజెపి ప్రాబల్యం పెరిగిన విషయం స్పష్టంగా కనపిస్తోంద ని తెలిపారు
భారతీయ జనతా పార్టీని ఆదరించిన తెలంగాణ ప్రజలకు కృతజ్ఞతలు. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా టీమ్స్, ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, యజమాన్యాలకు ధన్యవాదాలు.
ఈ మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఎన్.గౌతం రావు , బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మాధవి పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవ రావు పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి, మీడియా ఇంచార్జ్ ఎన్.వి.సుభాష్ బిజెపి నాయకులు రామకృష్ణ , రాణా ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌ను కూడా ప్రజలు ఓడించారు: రేవంత్ రెడ్డి 'నేనే రాజు' వ్యాఖ్యలపై కేటీఆర్ కౌంటర్

- నేనే రాజు నేనే మంత్రి అన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందన
- అలా అనుకున్న వారు ఎందరో గాలికి కొట్టుకుపోయారన్న కేటీఆర్
- తెలంగాణ సాధించిన కేసీఆర్‌ను కూడా కామారెడ్డిలో ప్రజలు ఓడించారన్న కేటీఆర్

తెలంగాణకు 'నేనే రాజు నేనే మంత్రి' అన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడిన నేపథ్యంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, 'నేనే రాజు నేనే మంత్రి' అనుకునే పిచ్చి తుగ్లక్‌లు చాలామంది ఉంటారని, చరిత్రలో కూడా ఒక తుగ్లక్ ఉండేవాడని ఎద్దేవా చేశారు. అలా అనుకున్నవారు ఎందరో గాలికి కొట్టుకుపోయారని అన్నారు.
ప్రజల చైతన్యాన్ని ఎవరూ తక్కువ అంచనా వేయవద్దని అన్నారు. ఈ దేశంలో ఇందిరాగాంధీ, ఎన్టీఆర్ వంటి నాయకులు సైతం ఓడిపోయారని గుర్తు చేశారు. తెలంగాణ సాధించిన కేసీఆర్ వంటి నాయకుడిని కూడా కామారెడ్డిలో దురదృష్టవశాత్తూ ప్రజలు ఓడించారని అన్నారు. అక్కడ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూడో స్థానానికి వచ్చారని గుర్తు



చేశారు. ఇలా నేనే రాజు నేనే మంత్రి అని రేవంత్ రెడ్డిలా విర్రవీగిన వాళ్లు వచ్చారు, పోయారని... కానీ దేశం, ప్రజల చైతన్యం అలాగే ఉందన్నారు.
పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో తాము పూర్తి స్పష్టతతో ఉన్నామని కేటీఆర్ అన్నారు. తన ప్రభుత్వంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అంత విశ్వాసం ఉంటే పార్టీ మారిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి తిరిగి ఉప ఎన్నికలకు రావాలని సవాల్ చేశారు. పదిచోట్ల ఉప ఎన్నికలు వస్తే అప్పుడు ప్రజలు తేల్చుతారని అన్నారు.

## రాష్ట్రంలోని మునిసిపాలిటీల చైర్‌పర్సన్‌లు, వైస్-చైర్‌పర్సన్‌లకు పరోక్ష ఎన్నికలు

హైదరాబాద్ ఫిబ్రవరి 13 భారతీయ వెలుగు

రాష్ట్రంలోని మునిసిపాలిటీల చైర్‌పర్సన్‌లు,వైస్-చైర్‌పర్సన్‌లకు పరోక్ష ఎన్నికలు నిర్వహించడానికి రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన నోటిఫికేషన్ దృష్ట్యా, 16.02.2026న జరగనున్న పరోక్ష ఎన్నికలు పూర్తయ్యే వరకు మోడల్ ప్రవర్తనా నియమావళి (వీజజ) అమలులో ఉంటుంది. శిబిరాలు, సమావేశాలు లేదా అనధికార సమావేశాలు ఏర్పడకుండా నిరోధించడానికి మరియు ఈ మధ్య కాలంలో వీజజ ఉల్లంఘనలను నియంత్రించడానికి. ×. జు. శ్రీధర్ ఖ్వాజ. డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, మల్కాజ్‌గిరి జోన్, మల్కాజ్‌గిరి, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (దీచీూ) సెక్షన్ 163 కింద నాకు ఉన్న అధికారాలను వినియోగించుకుని, సమర్థ అధికారికి ముందస్తు సమాచారం లేకుండా ఏదైనా ప్రైవేట్ లేదా ప్రభుత్వ ప్రదేశంలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు సమావేశమవ్వడాన్ని ఇందుమూలంగా నిషేధిస్తున్నాను. షామీర్‌పేట్ గ్రాలోని ముదుచింతలపల్లి మునిసిపాలిటీ పరిధిలో. అటువంటి ఏదైనా సమావేశం వీజజ కింద కఠినమైన చర్యలకు లోనవుతుంది. వీజజ ఉల్లంఘనలకు సంబంధించిన అన్ని సందర్భాలలో, సంబంధిత అభ్యర్థులు/పార్టీలకు తక్షణ నోటీసులు జారీ చేయబడతాయి. అభ్యర్థులు అందించిన ప్రకటన మరియు వర్తించే ఎన్నికల చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవాలి, ఈ సూచనలు తక్షణమే అమలులోకి వస్తాయి మరియు పరోక్ష ఎన్నికలు పూర్తయ్యే వరకు అమలులో ఉంటాయి.
పైన పేర్కొన్న ఆదేశాలను ఉల్లంఘించే ఏ వ్యక్తి అయినా సంబంధిత చట్ట నిబంధనల ప్రకారం ప్రాసిక్యూషన్‌కు బాధ్యత వహిస్తారు.
పైన పేర్కొన్న ఆదేశాలు 14.02.2026న ఉదయం 05:00 నుండి 16.02.2026 సాయంత్రం 05:00 గంటల వరకు అమలులో ఉంటాయి మరియు పైన పేర్కొన్న ఆదేశాలను ఉల్లంఘించే ఏ వ్యక్తి అయినా చట్ట నిబంధనల ప్రకారం ప్రాసిక్యూషన్‌కు బాధ్యత వహిస్తారని ఇందుమూలంగా తెలియజేస్తున్నామ ని అన్నారు

## మౌలిక సదుపాయాలు కల్పనకు పెద్దపీట

- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 13 భారతీయ వెలుగు

నియోజకవర్గం లో మౌలిక సదుపాయాలు కల్పనకు పెద్దపీట వేస్తున్నామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం రాజేంద్రనగర్ డివిజన్ పరిధి బుద్వేల్ లోని న్యూ గ్రీన్ సిటీ కాలనీ లో సుమారు 49 లక్షలు, గ్రీన్ సిటీ బస్సు స్టాండ్ నుండి కృష్ణ కాలనీ మెయిన్ రోడ్డు వరకు 138 లక్షలు, అల్వాన్స్ నుండి మోహన్ ప్రియా అపార్ట్మెంట్స్ వరకు 15.20 లక్షలతో చేపట్టే సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నియోజకవర్గం లోని ప్రతి డివిజన్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ఎంతో కృషి చేస్తున్నమని పేర్కొన్నారు. కాలనీలలో నెలకొన్న సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చిన వెంబడే అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో రాబోయే రోజుల్లో నియోజకవర్గాన్ని మరింత ఆదర్శవంతంగా తీర్చిదిద్దాన్నారు. సిసి రోడ్డు నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులకు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు..

## బికల్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ చెక్కులను అందజేసిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్

జూబ్లీహిల్స్ ఫిబ్రవరి13 భారతీయ వెలుగు



జూబ్లీహిల్స్ నియోజకవర్గం బోరబండ లోని జయశంకర్ కమ్యూనిటీ హాజూబ్లీహిల్స్ లో ఎమ్మెల్యే వి నవీన్ యాదవ్ గలబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి 28 మరియు షాదీ ముబారక్ 52 చెక్కులను పంపిణీ చేశారు..సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శుక్రవారం రోజు జూబ్లీహిల్స్ నియోజకవర్గం బోరబండలోని జయశంకర్ కమ్యూనిటీ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కల్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకాలు పేద కుటుంబాల్లో ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసా కల్పించే గొప్ప పథకాలు అని ఈ పథకాల ద్వారా పేదరికం కారణంగా ఎవరూ తమ కుమార్తెల పెళ్లి విషయంలో ఇబ్బంది పడకూడదన్నదే ప్రజా పాలన ప్రభుత్వ ఉద్దేశ్యం అని అన్నారు..ఈ రోజు ఇక్కడ 28 కల్యాణ లక్ష్మి మరియు 52 షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నరు..ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# మున్సిపల్ ను చేజిక్కించుకున్న కాంగ్రెస్

**» వేములవాడలో ప్రశాంతంగా కొనసాగిన కౌంటింగ్**
**» కాంగ్రెస్ 13, బిఆర్ఎస్ 5, బిజెపి 8, ఇండిపెండెంట్ 2 స్థానాలు కైవసం**



**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ పురపాలక సంఘం ఎన్నికల కౌంటింగ్ శుక్రవారం ప్రశాంతంగా ముగిసింది. ఉదయం ఎనిమిది గంటలకు సినారే కళామందిరంలో కౌంటింగ్ ప్రారంభమై మధ్యాహ్నం రెండు గంటల వరకు పూర్తి ఫలితాలు వెల్లడయ్యాయి. 1 వార్డు సంఘ హన్మవ్వ (కాంగ్రెస్), 2 వార్డు ఏనుగు జ్యోతి రెడ్డి (బిఆర్ఎస్),3వ వార్డు గుడిసె సంతోష (కాంగ్రెస్), 4వ వార్డు తోట రాజు(కాంగ్రెస్), 5వ వార్డు వాసాల లావణ్య (బిఆర్ఎస్), 6వ వార్డు కాశ శ్రీనివాస్ (కాంగ్రెస్), 7వ వార్డు టైలర్ శ్రీనివాస్ (ఇండిపెండెంట్), 8వ వార్డు మైలారం శ్రీనివాస్ (బిజెపి), 9వ వార్డు రామతీర్థపు మాధవి (బిఆర్ఎస్), 10వ వార్డు సిరిగిరి సంగీత (కాంగ్రెస్) 11వ వార్డు వెంగళ అనిత (బిఆర్ఎస్), 12వ వార్డు రామతీర్థపు కృష్ణవేణి (కాంగ్రెస్), 13 వ వార్డు మూడపల్లి నీలమ్మ(కాంగ్రెస్), 14వ వార్డు తుమ్ మధు (కాంగ్రెస్),15వ వార్డు పుల్కం రాజు(కాంగ్రెస్), 16వ వార్డు వంగళ శ్రీనివాస్ (బీజేపీ), 17వ వార్డు కొండ్లెపు చిన్న ముత్యం(బీజేపీ), 18వ వార్డు కొండ రాజశేఖర్(కాంగ్రెస్), 19వ వార్డు కుమ్మరి శిరీష శ్రీనివాస్ (ఇండిపెండెంట్),20వ వార్డు కుమ్మరి శంకర్(గెలుపు), 21 వ వార్డు నరాల శేఖర్ (బిఆర్ఎస్), 22వ వార్డు ఇప్పుపూల మమత(కాంగ్రెస్), 23వ వార్డు బోనాల సాగరిక(బీజేపీ), 24వ వార్డు అన్నారం శ్రీనివాస్(కాంగ్రెస్), 25వ వార్డు కొక్కుల బాలకృష్ణ(కాంగ్రెస్), 26వ వార్డు మామిండ్ల అమర్య(బీజేపీ), 27వ వార్డు రేగుల రేణుక(బీజేపీ), 28వ వార్డు ప్రతాప హిమబిందు(బీజేపీ) గెలుపొందినట్లు అధికారులు అధికారికంగా ప్రకటించారు. దీంతో కాంగ్రెస్ 13, టిఆర్ఎస్ 5 బిజెపి 8 ఇండిపెండెంట్ రెండు స్థానాలను కైవసం చేసుకున్నాయి. మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగరవేసున్నట్లు తెలిసింది..

# పోలీసుల పటిష్ట బందోబస్తు

**– కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**
**– పోలీస్ సిబ్బందికి పలు సూచనలు**



**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
మున్సిపల్ ఎన్నికల సందర్భంగా వేములవాడలో పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ముఖ్య ప్రాంతాల్లో అదనపు సిబ్బందిని మోహరించి, పహారా బలగాలతో నిరంతర పర్యవేక్షణ కొనసాగించారు. ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహించారు. ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అదనపు ఎస్పీ చంద్రయ్య, ఎస్పి రుత్విక్ సాయి పోలీస్ సిబ్బందితో కలిసి పరిశీలించి పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ, రూరల్, చందుర్తి సిఐలు వీరప్రసాద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కండువా కప్పుకున్న కౌన్సిలర్లు

– పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ మున్సిపల్ 21 బిఆర్ఎస్ కౌన్సిలర్ గా గెలిచిన నరాల శేఖర్, 7,19వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థులుగా గెలిచిన, ఏల శ్రీనివాస్, కుమ్మరి శిరీష–శ్రీనివాస్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకొని పార్టీలో చేరారు.. దీంతో చైర్మన్ ఎన్నికకు కావలసిన మ్యాజిక్ ఫిగర్ 16 కు చేరుకుంది. ఎన్నిక సునాయాసంగా జరగనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి.

# రామగుండం కాంగ్రెస్ కైవసం..

**– కాంగ్రెస్ 38, బిఆర్ఎస్ 13, సిపిఐ ఒకటి, బిజెపి ఒకటి, ఫార్వర్డ్ బ్లాక్ 5, ఇండిపెండెంట్ 1**



**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని ఫిబ్రవరి 13:**
రామగుండం నగరపాలక సంస్థలో 60 డివిజన్ లకు గాను కాంగ్రెస్ 38, బిఆర్ఎస్ 13, సిపిఐ ఒకటి, బిజెపి ఒకటి, ఫార్వర్డ్ బ్లాక్ 5 ఇండిపెండెంట్ 1 చోట్ల విజయం సాధించారు. స్థానిక 59వ డివిజన్‌లో కాంగ్రెస్ ఫార్వార్డ్ బ్లాక్ అభ్యర్థులకు సమంగా ఓట్లు రావడంతో వివాదం తలెత్తింది. రామగుండం కార్పొరేషన్ 60 డివిజన్లకు గాను 1వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మడిపెల్లి విజయ ఏకగ్రీవంగా ఎన్నిక కాగా 59 డివిజన్ లకు గాను ఫిబ్రవరి 11న ఎన్నికలు నిర్వహించడం జరిగింది. శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో కౌంటింగ్ నిర్వహించారు. అనంతరం ఎన్నికల అధికారులు విజేతల వివరాలు ప్రకటించారు.
1వ డివిజన్ – మడిపెల్లి విజయ (కాంగ్రెస్ పార్టీ) ఏకగ్రీవం కాగా.. 2వ డివిజన్ – వెంగల బాపు ( కాంగ్రెస్ పార్టీ), 3వ డివిజన్ – వద్లూరి రవి(ఎఐ ఎఫ్ బి), 4వ డివిజన్ – కంకణాల మౌనిక (కాంగ్రెస్ పార్టీ), 5వ డివిజన్ – మాటూరి సత్యప్రసాద్( కాంగ్రెస్ పార్టీ), 6వ డివిజన్ – అవుల శ్యామమణి (బీఆర్ఎస్), 7వ డివిజన్ – వేగోలపు రమాదేవి– (కాంగ్రెస్ పార్టీ), 8వ డివిజన్ – పుష్పలత(ఎ ఐ ఎఫ్ బి ), 9వ డివిజన్ – తాళ్లపల్లి యుగేందర్, (కాంగ్రెస్ పార్టీ), 10వ డివిజన్ – అడ్డాల గట్టయ్య(బీఆర్ఎస్), 11వ డివిజన్ – కారెంగుల రమ్య (ఎఐఎఫ్బి), 12వ డివిజన్ – షేక్ బాబుమీయా (కాంగ్రెస్ పార్టీ), 13వ డివిజన్ – చుక్కల లావణ్య ( కాంగ్రెస్ పార్టీ), 14వ డివిజన్ – బాదావత్ శంకర్ నాయక్(కాంగ్రెస్ పార్టీ), 15వ డివిజన్ – బుర్ర శశికళ (బీఆర్ఎస్), 16వ డివిజన్ – మందల రమ ( బీఆర్ఎస్), 17వ డివిజన్ – అనుము స్వరూప ( కాంగ్రెస్ పార్టీ), 18వ డివిజన్ – దేవనపల్లి చక్రపాణి (కాంగ్రెస్ పార్టీ)19వ డివిజన్ – మారెల్లి సుశీల ( కాంగ్రెస్ పార్టీ), 20వ డివిజన్ – తాళ్ల చిన్న రాజయ్య (బీఆర్ఎస్), 21వ డివిజన్ – కందుల స్వరూప ( కాంగ్రెస్ పార్టీ), 22వ డివిజన్ – కన్నూరి భాగ్య లక్ష్మి (కాంగ్రెస్ పార్టీ). 23వ డివిజన్ – బెంద్రం సునీత (కాంగ్రెస్ పార్టీ), 24వ డివిజన్ – కొలని కవిత (కాంగ్రెస్ పార్టీ), 25వ డివిజన్ – సిరిశెట్టి సతీష్ ( కాంగ్రెస్ పార్టీ),
26వ డివిజన్ – బాదావత్ నర్సమ్మ(బీఆర్ఎస్), 27వ డివిజన్ – అయేషాఖానం (స్వతంత్ర), 28వ డివిజన్ – దారంగుల కుమార్ (బీఆర్ఎస్), 29వ డివిజన్ – నిమ్మరాజుల రజని(బీఆర్ఎస్), 30వ డివిజన్ – ఇసంపల్లి అంజయ్య (కాంగ్రెస్ పార్టీ), 31వ డివిజన్ – షాహేదా ( కాంగ్రెస్ పార్టీ), 32వ డివిజన్ – తోట మమత(బిజెపి), 33వ డివిజన్ – మేరుగు భూలక్ష్మీ( కాంగ్రెస్ పార్టీ), 34వ డివిజన్ – స్వప్న ప్రియ (కాంగ్రెస్ పార్టీ), 35వ డివిజన్ – జంగపల్లి రమాదేవి ( కాంగ్రెస్ పార్టీ), 36వ డివిజన్ – కలువల పద్మావతి (కాంగ్రెస్ పార్టీ),
37వ డివిజన్ – ఫజల్ (కాంగ్రెస్ పార్టీ), 38వ డివిజన్ – నెలకంటి రాము(కాంగ్రెస్ పార్టీ), 39వ డివిజన్ – తిప్పారపు మానస– (కాంగ్రెస్ పార్టీ), 40వ డివిజన్ – కంజాపురం జయప్రద (బీఆర్ఎస్), 41వ డివిజన్ – మార్కపురి సూర్య (సీపీఐ), 42వ డివిజన్ – పాతపెల్లి కావ్య(కాంగ్రెస్ పార్టీ), 43వ డివిజన్ – దొంత శ్రీనివాస్ ( కాంగ్రెస్ పార్టీ), 44వ డివిజన్ – కాశ్రావుల దాడి రాజు (ఎఐఎఫ్బి), 45వ డివిజన్ – కౌంటం సతీష్ ( కాంగ్రెస్ పార్టీ), 46వ డివిజన్ – మహంకాళి స్వామి(కాంగ్రెస్ పార్టీ), 47వ డివిజన్ – దాసరి సాంబమూర్తి (కాంగ్రెస్ పార్టీ), 48వ డివిజన్ – రేణికుంట్ల నిర్మల– తిరుపతి (కాంగ్రెస్ పార్టీ), 49వ డివిజన్ – సాగి సంతోష్ కుమార్( కాంగ్రెస్ పార్టీ), 50వ డివిజన్ – ధూళికట్ట సతీష్ (కాంగ్రెస్ పార్టీ), 51వ డివిజన్ – అకారపు రేఖ (బీఆర్ఎస్), 52వ డివిజన్ – చిదురాల నాగరాజు (ఎఐఎఫ్బి), 53వ డివిజన్ – గట్ల రమేష్ (కాంగ్రెస్ పార్టీ). 54వ డివిజన్ – ముస్తఫా (కాంగ్రెస్ పార్టీ), 55వ డివిజన్ – కర్క పద్మజ (బీఆర్ఎస్). 56వ డివిజన్ – కొమ్మ స్వప్న (కాంగ్రెస్ పార్టీ), 57వ డివిజన్ – పాతపెల్లి ఎల్లయ్య (కాంగ్రెస్ పార్టీ)58వ డివిజన్ – మేకల సమ్మయ్య( బీఆర్ఎస్), 59వ డివిజన్ – బాలసాని తిరుపతి గౌడ్ (ఎఐఎఫ్బి)
60వ డివిజన్– మేకల శారద (బీఆర్ఎస్), రామగుండం కార్పొరేషన్ 60 డివిజన్లకు గాను 1వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మడిపెల్లి విజయ ఏకగ్రీవంగా ఎన్నిక కాగా 59 డివిజన్ లకు గాను ఫిబ్రవరి 11 న ఎన్నికలు నిర్వహించారు. శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కౌంటింగ్ నిర్వహించడం జరిగింది. అనంతరం ఎన్నికల అధికారులు విజేతల వివరాలు ప్రకటించారు.

# వేములవాడలో గెలుపొందిన అభ్యర్థుల సంబరాలు



**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, రాజకీయ పార్టీల అభ్యర్థులు, ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు శుక్రవారం సంబరాల్లో మునిగిపోయారు. ఫలితాలు ప్రకటించిన వెంటనే తమ తమ ప్రాంతాల్లో అనుచరులతో కలిసి ఆనందోత్సాహాలతో విజయాన్ని జరుపుకున్నారు. పూలదండలు వేసుకుని, మిఠాయిలు పంచుకుంటూ డప్పుల మోగింపులతో ర్యాలీలు నిర్వహించారు. ప్రజల ఆశీస్సులతో విజయం సాధించామని అభ్యర్థులు పేర్కొంటూ, వార్డుల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని హామీ ఇచ్చారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులతో కలిసి పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది.

# 39వ డివిజన్ లో కాంగ్రెస్ అభ్యర్థి తిప్పారపు మానస ఘన విజయం

**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని ఫిబ్రవరి 13:**
రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో భాగంగా 39వ డివిజన్ లో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి తిప్పారపు మానస ఘన విజయం సాధించారు. మొత్తం 702 ఓట్లు సాధించి, ప్రత్యర్థిపై 257 ఓట్ల భారీ ఆధిక్యంతో విజయం నమోదు చేయడం జరిగింది. ఈ విజయంతో 39వ డివిజన్ ప్రజల్లో అపారమైన ఆనందం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో విజయోత్సవ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. డివిజన్ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి, అభ్యర్థి తిప్పారపు మానస గారిని పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ జెండాలతో, నినాదాలతో ర్యాలీ ఉత్సాహంగా కొనసాగింది. ప్రజలు "కాంగ్రెస్ జిందాబాద్", "మానస జిందాబాద్" అంటూ నినాదాలు చేస్తూ విజయాన్ని సంబరంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ తిప్పారపు శ్రీనివాస్, నాయకులు ఆకుల అరుణ్, యాకూబ్, వాజిద్ తదితరులు పాల్గొని మాట్లాడుతూ, ప్రజల నమ్మకమే ఈ విజయానికి కారణమని, ఇది



పార్టీపై ప్రజలకు ఉన్న విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. అభ్యర్థి తిప్పారపు మానస మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఓటు వేసిన ప్రతి ఒక్క డివిజన్ ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. డివిజన్ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, తాగునీరు, డ్రైనేజ్, రోడ్లు, పారిశుద్ధ్యం, యువతకు ఉపాధి అవకాశాలు వంటి సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ విజయోత్సవ కార్యక్రమంలో అధిక సంఖ్యలో యువత, మహిళలు, కార్యకర్తలు, డివిజన్ ప్రజలు ఉత్సాహంగా పాల్గొని, ఈ విజయం కాంగ్రెస్ పార్టీ భవిష్యత్‌కు మరింత బలం చేకూర్చుతుందని అభిప్రాయపడ్డారు.



39వ డివిజన్ లో సాధించిన ఈ ఘన విజయం, రాబోయే రోజుల్లో రామగుండం నగరంలో కాంగ్రెస్ పార్టీకి మరింత బలాన్ని చేకూర్చే దిశగా ముందడుగుగా భావించబడుతోంది.

## 40వ డివిజన్ లో బీఆర్ఎస్ అభ్యర్థి కజంపురం జయప్రద రాజేందర్ ఘన విజయం

**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని ఫిబ్రవరి 13:**
రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో భాగంగా 40వ డివిజన్ లో బీఆర్ఎస్ అభ్యర్థి కజంపురం జయప్రద రాజేందర్ ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో విజయోత్సవ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. డివిజన్ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి, అభ్యర్థి కజంపురం జయప్రద రాజేందర్ ను పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ప్రజల నమ్మకమే ఈ విజయానికి కారణమని, ఇది పార్టీపై ప్రజలకు ఉన్న విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచి ఓటు వేసిన ప్రతి ఒక్క డివిజన్ ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. డివిజన్ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, తాగునీరు, డ్రైనేజ్, రోడ్లు, పారిశుద్ధ్యం, యువతకు ఉపాధి అవకాశాలు వంటి సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



## సాగరమాల ద్వారా మత్స్యకారులను న్యాయం

జువలదిన్నె, మచిలీపట్నం వంటి ఫిషింగ్ హార్బర్‌ల నిర్మాణాలు తుది దశలో ఉన్నాయని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వివరించారు. పనులు లేని సమయంలో రూ.10 వేల నుంచి రూ.20 వేలకు పెంచి పని కల్పించామన్నారు. విశాఖపట్నం హార్బర్ చాలా దారుణంగా తయారైందని అన్నారు. విశాఖపట్నం పోర్టు అథారిటీ ఆధ్వర్యంలో అధునాతన పనులు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. సాగరమాల కార్యక్రమం ద్వారా మత్స్యకారులను న్యాయం చేస్తామన్నారు. ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో మూడోరోజు ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో పెందుర్తి నియోజకవర్గంలో మినీ జెట్టి నిర్మాణంపై పంచకర్ల రమేశ్ బాబు ప్రశ్నించారు. ఆయన అడిగిన ప్రశ్నకు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమాధానం ఇచ్చారు. కాకినాడ ఫిషింగ్ హార్బర్‌ను మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. ముత్యాలమ్మపాలెం జెట్టి నిర్మాణానికి సరైనదని ప్రభుత్వం రిపోర్టు కూడా ఇచ్చిందని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. అలాగే.. పెన్షన్లకు సంబంధించి అసెంబ్లీలో ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు పలు ప్రశ్నలు సంధించారు. 2024 తర్వాత పలువురికి వితంతు పెన్షన్లు రావడం లేదని ప్రశ్నించారు. ధర్మరాజు అడిగిన ప్రశ్నకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ జవాబిచ్చారు. త్వరలోనే వితంతు పెన్షన్‌లు ఇవ్వడంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పుకొచ్చారు. ఇప్పటికే ఈ పెన్షన్లకు సంబంధించి సీఎం చంద్రబాబుతో చర్చించామని, త్వరలో నిర్ణయం తీసుకుంటామని మంత్రి శ్రీనివాస్ పేర్కొన్నారు.

# వెయ్యి ఓట్ల మెజార్టీతో నెలకంటి రాము ఘనవిజయం

**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని ఫిబ్రవరి 13:**
రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 38వ



డివిజన్ నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన నెలకంటి రాము విజయకేతనం ఎగర వేశారు. ఫిబ్రవరి 11 మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు నిర్వహించగా, శుక్రవారం ఫలితాలు వెలువడ్డాయి. ఈ ఫలితాల్లో నెలకంటి రాము దాదాపు 1000 ఓట్ల



మెజారిటీతో గెలుపొందారు. తనపై విశ్వాసం ఉంచి అత్యధిక మెజారిటీతో గెలిపించిన డివిజన్ ఓటర్లకు, ప్రజలకు 38వ డివిజన్ కార్పొరేటర్ నెల కంటి రాము కృతజ్ఞతలు తెలిపారు. డివిజన్ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు.

# మున్సిపల్ ఎన్నికల్లో గెలుపు ప్రజా విజయం- పొన్నం ప్రభాకర్

**--ప్రజా ప్రభుత్వానికి ప్రజలిచ్చిన ఆశీర్వాదం**

**భారతీయ వెలుగు న్యూస్ కోహెడ, ఫిబ్రవరి 13:**

రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయాన్ని నమోదు చేసుకోవడం పట్ల రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయం కేవలం రాజకీయ పార్టీదే కాకుండా, ఇది ప్రజల విజయం, తెలంగాణ ప్రభుత్వ పథకాల విజయం అని పేర్కొన్నారు. పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఉంచిన విశ్వాసం, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ--అభివృద్ధి కార్యక్రమాలపై ఉన్న నమ్మకానికి ఈ ఫలితాలు నిదర్శనమని తెలిపారు.పట్టణ ప్రాంతాల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని, ప్రజా పాలనకు అఖండ మద్దతు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీని ఆదరించారని మంత్రి అన్నారు. ముఖ్యంగా పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, పారదర్శక పాలన, అవినీతి రహిత



వ్యవస్థ, ప్రజలకు అందుబాటులో ఉండే పరిపాలన వంటి అంశాలు ఈ విజయానికి ప్రధాన కారణాలని వివరించారు.కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచిన కౌన్సిలర్లు, కార్పొరేటర్లందరికీ మంత్రి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా పని చేయాలని, ప్రతి వార్డులో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని సూచించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు పట్టం కట్టారని మంత్రి పేర్కొన్నారు. అలాగే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రివర్గం సమిష్టి కృషి ఫలితమే ఈ ఘన విజయం సాధ్యమైందని అన్నారు.పారదర్శక పాలన, వేగవంతమైన అభివృద్ధి, ప్రజలకు దగ్గరగా ఉన్న ప్రభుత్వం అనే నినాదంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి తెలిపారు. ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపే ధోరణి, సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు వల్లే పట్టణ ప్రజలు మరోసారి కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చారని అన్నారు.పురప్రజలు అందించిన ఆశీర్వాదాన్ని బాధ్యతగా స్వీకరిస్తూ, వచ్చే మూడు సంవత్సరాల్లో మరింత అభివృద్ధి, మరింత సంక్షేమం అందించే దిశగా కట్టుబడి పనిచేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ప్రభుత్వానికి మొదటి ప్రాధాన్యమని, ప్రతి పట్టణం అభివృద్ధి దిశగా దూసుకెళ్లేలా కృషి చేస్తామని తెలిపారు.

# చేవెళ్ల మున్సిపాలిటీపై 'హస్తం' కోట: స్పష్టమైన మెజారిటీతో కాంగ్రెస్ జయకేతనం

**చేవెళ్ల మున్సిపాలిటీ : భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 13 చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్**

చేవెళ్ల మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ భారీ విజయాన్ని నమోదు చేసింది. మొత్తం 18 వార్డులకు గాను 11 స్థానాలను కైవసం చేసుకుని మున్సిపాలిటీపై తన ఆధిపత్యాన్ని చాటుకుంది. ప్రధాన ప్రతిపక్షం బిఆర్ఎస్ 4 స్థానాలకే పరిమితం కాగా, బిజెపి 3 స్థానాల్లో విజయం సాధించింది.

పార్టీల వారీగా గెలిచిన సంఖ్య :

కాంగ్రెస్: 11

బిఆర్ఎస్: 04

బిజెపి: 03

వార్డుల వారీగా విజేతల వివరాలు వార్డు సంఖ్య విజేత పేరు పార్టీ

1దూత మల్లేష్, బిఆర్ఎస్

2చందు, బిఆర్ఎస్

3కరికే మీనాక్షి, బిజెపి

4మాధవి యాదిరెడ్డి, కాంగ్రెస్



5శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్

6సూచిత, కాంగ్రెస్

7కుర్వ మంగమ్మ, బిఆర్ఎస్

8గోపాల్ రెడ్డి, కాంగ్రెస్

9తాళ్లపల్లి నర్సింలు, కాంగ్రెస్

10పెద్దోళ్ల దయాకర్, బిజెపి

11పైండ్ల మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్

12మనీషా అనంత్ రెడ్డి, బిజెపి

13కేసారం రాములు, కాంగ్రెస్

14మద్దెల శ్రీనివాస్, కాంగ్రెస్

15బండారి శైలజ ఆగిరెడ్డి, కాంగ్రెస్

16దేవరా సమతా వెంకట్ రెడ్డి, కాంగ్రెస్

17కృష్ణ నాయక్, కాంగ్రెస్

18మంగళి కళ్యాణి యాదగిరి, కాంగ్రెస్

కాంగ్రెస్ హవా: మొదటి నుంచీ హోరాహోరీగా సాగిన ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తన పట్టును నిరూపించుకుంది. వరుసగా 13 నుండి 18 వార్డుల వరకు క్లీన్ స్వీప్ చేయడం విశేషం.గట్టి పోటీ: బిఆర్ఎస్ అభ్యర్థులు 1, 2, 5, 7 వార్డులలో విజయం సాధించి గట్టి పోటీని ఇచ్చే ప్రయత్నం చేసినప్పటికీ, మ్యాజిక్ ఫిగర్‌కు దూరంగా నిలిచిపోయారు.బిజెపి ఉనికి: 3, 10, 12 వార్డులలో గెలుపొందడం ద్వారా బిజెపి తన ఉనికిని చాటుకుంది.ఈ విజయంతో చేవెళ్ల మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమైంది. ఈ గెలుపును కాంగ్రెస్ శ్రేణులు బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకుని ఘనంగా జరుపుకుంటున్నారు.

# కీసరగుట్టకు మహాశివరాత్రి ప్రత్యేక బస్సులు

**హైదరాబాద్‌మేడ్చల్ మల్కాజిగిరి ఫిబ్రవరి 13 (భారతీయ వెలుగు న్యూస్)**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) ప్రత్యేక బస్సు సర్వీసులను ఏర్పాటు చేసింది. కుషాయిగూడ డిపో ఆధ్వర్యంలో ఈసీఐఎల్ బస్టాండ్ నుండి కీసరగుట్టకు ఫిబ్రవరి 14, 2026 (శనివారం) నుంచి ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు డిపో మేనేజర్ వేణుగోపాల్ తెలిపారు. మొత్తం 330 ప్రత్యేక బస్సులను వివిధ ప్రాంతాల నుంచి నడుపుతున్నట్లు వెల్లడించారు. ఈ బస్సులు నేరుగా ఆలయం సమీపం వరకు భక్తులను చేర్చనున్నాయి. ఈసీఐఎల్ బస్టాండ్ నుంచి ప్రతి 10 నిమిషాలకు ఒక బస్సు అందుబాటులో ఉండేలా



ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.

ప్రత్యేక మార్గాలు:

ఈసీఐఎల్ బస్టాండ్ -- కుషాయిగూడ -- నాగారం -- రాంపల్లి చౌరస్తా -- బండ్లగూడ -- కీసర -- కీసరగుట్ట

సికింద్రాబాద్ బ్లూ సి హోటల్ -- మెట్టుగూడ -- తార్నాక -- లాలాపేట్ -- హౌసింగ్ బోర్డ్ -- ఈసీఐఎల్ -- కీసరగుట్ట

వెంకటాపురం -- అమ్ముగూడ -- యాప్రాల్ -- బాలాజీ నగర్ -- దమ్మాయిగూడ -- నాగారం -- కీసరగుట్ట

ఉప్పల్ -- బోడుప్పల్ కమాన్ -- ఉప్పల్ డిపో -- ఘట్‌కేసర్ -- బోగారం -- కీసర -- కీసరగుట్ట

ఆఫ్జల్ గంజ్ -- కోటి -- నల్లకుంట -- శంకర్ మఠ్ -- తార్నాక -- కీసరగుట్ట

భక్తులు ఈ ప్రత్యేక సర్వీసులను వినియోగించుకొని సౌకర్యవంతంగా దర్శనం చేసుకోవాలని అధికారులు కోరుతున్నారు.

# మంచిర్యాల జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ,

**మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్,**

**భారతీయ వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 13, 2026:**

2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ మంచిర్యాల జిల్లాలో ప్రశాంతంగా జరిగిందని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని సూపర్ బజార్ ఏరియాలో గల ఆర్.కె.సి.ఓ.ఎ. క్లబ్ లో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని ప్రత్యేక అధికారి, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని బజార్ ఏరియాలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని బెల్లంపల్లి ఎ.సి.పి. రవికుమార్, మున్సిపల్ కమిషనర్ సంపత్, చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని చెన్నూర్ పట్టణంలో గల అటవీశాఖ కార్యాలయం వెనుక ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ఓట్ల లెక్కింపు





కేంద్రాన్ని జైపూర్ ఎ.సి.పి. వెంకటేశ్వర్లు, ప్రత్యేక అధికారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ లతో కలిసి సందర్శించి ఓట్ల లెక్కింపు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఓట్ల లెక్కింపు కొరకు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల కౌంటింగ్ కొరకు అదనపు సిబ్బందితో కలిపి 66 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 132 మంది కౌంటింగ్ సహాయకులు, బెల్లంపల్లి మున్సిపాలిటీకి అదనపు సిబ్బందితో కలిపి 19 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 37 మంది కౌంటింగ్ సహాయకులు, చెన్నూరు మున్సిపాలిటీకి అదనపు సిబ్బందితో కలిపి 10 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 20 మంది కౌంటింగ్ సహాయకులు, క్యాతనపల్లి మున్సిపాలిటీకి అదనపు సిబ్బందితో కలిపి 24 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 48 మంది కౌంటింగ్ సహాయకులు, లక్షెట్టిపేట మున్సిపాలిటీకి అదనపు సిబ్బందితో కలిపి 9 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 18 మంది కౌంటింగ్ సహాయకులను రాండమైజేషన్ ప్రక్రియ ద్వారా కేటాయించడం జరిగిందని తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేలా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అష్టలక్ష్మి దేవాలయం లో మహిళలు తో కుంకుమార్చన

**మల్కాజిగిరి భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 13**

మల్కాజిగిరి ఆర్కే హెచ్ కాలనీ శ్రీ అష్టలక్ష్మీ దేవాలయంలో ఈరోజు శుక్రవారం సందర్భంగా మహిళా భక్తుల చే సామూహిక కుంకుమ అర్చనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించరూ ఈ కార్యక్రమాన్ని జి ఆర్ టి జువెల్లర్స్ వారు ఘనంగా ఏర్పాటు చేశారు మాఘమాసం సందర్భంగా నిర్వహించిన ఈ కుంకుమ అర్చనకు అధిక సంఖ్యలో మహిళా భక్తులు హాజరై అమ్మవారి కృపకు పాత్రులయ్యారు దేవాలయ



ప్రాంగణం భక్తుల నామస్మరణలు మంత్రోచ్ఛారణలతో మార్మోగుతూ అంగరంగ వైభవంగా కుంకుమ అర్చన జరిపించారు కార్యక్రమంలో సుజాత – జాయింట్ సెక్రటరీతో పాటు ఇతర ప్రముఖులు మరియు విశిష్ట అతిథులు పాల్గొని కార్యక్రమానికి ప్రత్యేక శోభను తీసుకొచ్చారు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# హుస్నాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హవా

**--16 కాంగ్రెస్, 4 టిఆర్ఎస్ కైవసం**

**భారతీయ వెలుగు న్యూస్ కోహెడ ఫిబ్రవరి 13:**

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల అధికార కాంగ్రెస్ పార్టీ 16 వార్డుల్లో విజయ డంకా మ్రోగించగా నాలుగు స్థానాల్లో టిఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందారు.

1 వ వార్డు చెన్నమనేని అనూష విద్యాసాగర్ (కాంగ్రెస్),

2 వ వార్డులో బూరుగు లత కిష్టస్వామి( కాంగ్రెస్ ),

3 వ వార్డులో కొండ రజిత సత్యనారాయణ (కాంగ్రెస్),

4 వార్డులో పిల్లి తిరుపతి(కాంగ్రెస్),

5 వ వార్డులో బొలిశెట్టి రాజు )(కాంగ్రెస్)

6 వ వార్డులో భూక్యా సంపత్ నాయక్ (కాంగ్రెస్) ,

7 వ వార్డులో చిత్తారి పద్మ రవీందర్ (కాంగ్రెస్),

8 వ వార్డు:కేశవేణి రజిత ( కాంగ్రెస్),9 వ వార్డుగడిపే సంపత్ ( బిఆర్ఎస్), 10 వ వార్డు సావుల మంజుల (కాంగ్రెస్)



11 వార్డు పూదరి వరప్రసాద్ ( కాంగ్రెస్),12 వ వార్డు కేశవేణి రమేష్ (కాంగ్రెస్),

13 వ వార్డు బొల్లి శ్రీనివాస్ ( బిఆర్ఎస్),14 వ వార్డు దండి లక్ష్మీ ( కాంగ్రెస్),

15 వ వార్డు:ఆకుల రజిత (కాంగ్రెస్),16 వ వార్డు వైద్యం కిరణ్ ( కాంగ్రెస్),

17 వ వార్డుగాదేపాక రవి (బిఆర్ఎస్)18 వ వార్డు వాల సుప్రజా (బిఆర్ఎస్),19 వ వార్డుబత్తుల స్వరూప (కాంగ్రెస్)

20 వ వార్డుగోపగొని శోభన్ (కాంగ్రెస్) లు గెలుపొందారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు కృతజ్ఞతలు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు గొర్రె మహేందర్

**ఎల్కతుర్తి, ఫిబ్రవరి 12 భారతీయ వెలుగు**

హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం మడిపల్లి గ్రామం నుంచి ఎల్కతుర్తి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జంక్షన్ వరకు 5 కిలోమీటర్ల పొడవున డబుల్ లేన్ బీటీ రహదారి నిర్మాణానికి రూ.13.00 కోట్ల పరిపాలనా అనుమతి లభించినట్లు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు గొర్రె మహేందర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రత్యేక కృషి, పట్టుదల ఫలితంగానే ఈ ప్రాజెక్టుకు ఆమోదం లభించిందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉత్తర్వు జీఓ నెం.205ను మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ శుక్రవారం జారీ చేసినట్లు వెల్లడించారు.ఈ రహదారి నిర్మాణ పనులను కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో చేపట్టనున్నట్లు తెలిపారు. రహదారి అభివృద్ధి పూర్తయిన తర్వాత ప్రాంత ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడటమే కాకుండా వ్యాపార, విద్యా మరియు అత్యవసర సేవల రాకపోకలు సులభతరం అవుతాయని చెప్పారు.ప్రాంత అభివృద్ధి పట్ల ఎల్లప్పుడూ కట్టుబడి



పనిచేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు కాంగ్రెస్ పార్టీ తరపున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని గొర్రె మహేందర్ తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# గోపాల్పూర్ గ్రామంలో ప్రమాదవశాత్తు గోడకూలి సాంబరాజు అనే వ్యక్తి మృతి

**సాంబరాజు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి గ్రామస్థులు**

**ఎల్కతుర్తి ఫిబ్రవరి 13 భారతీయ వెలుగు**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని గోపాలపురం గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. ఇంటి అడ్డుగోడ కూలి కూలీ కార్మికుడు మృతి చెందాడు.గ్రామానికి చెందిన పెండ్యాల సాంబరాజు (32) కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గురువారం రాత్రి సుమారు 9 గంటల సమయంలో భార్య మౌనిక, చిన్న కుమార్తె యశస్వినితో కలిసి ఇంట్లోని అడ్డుగోడ పక్కన నిద్రపోయారు. రాత్రి సుమారు 10.30 గంటల సమయంలో ఆకస్మికంగా మట్టిగోడ కూలి వారిపై పడింది.ఈ ఘటనలో మౌనిక తన కుమార్తెను రక్షించే ప్రయత్నంలో పాపను ప్రక్కకు నెట్టగా, మట్టిపెళ్లలు ఒక్కసారిగా సాంబరాజుపై పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వెంటనే మౌనిక కేకలు వేయడంతో పొరుగువారు రాజు, రమేష్, తిరుపతి తదితరులు అక్కడికి చేరుకుని మట్టిని తొలగించారు. 108 అంబులెన్స్‌కు సమాచారం అందించగా వైద్యులు పరిశీలించి సాంబరాజు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.



ఈ ప్రమాదంలో మౌనిక, దంపతుల కుమార్తెకు స్వల్ప గాయాలు అయ్యాయి. మృతుడికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుటుంబ సభ్యులు ఎవరిపై ఎలాంటి అనుమానం లేదని తెలిపారు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గ్రామంలో ఈ ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది.

# ప్రజల దాహార్తి తీర్చడమే నా లక్ష్యం

**అభివృద్ధి దిశగా గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా సర్పంచ్ నెల్లి రాజుసంగమేశ్వర్**

**మెదక్ జిల్లా, ప్రతినిధి, ఫిబ్రవరి 13, ( భారతీయ వెలుగు న్యూస్) :-**

ప్రజల దాహార్తి తీర్చడమే నా లక్ష్యమని కొల్చారం మండలంలోని రాంపూర్ సర్పంచ్ నెళ్ళి రాజు సంగమేశ్వర్ అన్నారు. శుక్రవారం రాంపూర్ గ్రామంలో నాలుగో వార్డులో తాగునీరు సమస్య ఉండడంతో సర్పంచ్ తన ఇంటి వద్ద ఉన్న స్థలంలో బోరు



వేసి ప్రజల దారిది తీర్చేందుకు బోరు మోటర్ ను వేసి ప్రారంభించారు .ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజల సమస్యలపై తను అహర్నిశలుగ కృషి చేస్తానని పేర్కొన్నారు గ్రామ అభివృద్ధి తన లక్ష్యమని పేర్కొన్నారు 10 రోజుల్లో గ్రామంలో పెద్దమ్మ తల్లి నాలుగవ వార్షికోత్సవం పండగ ఉండడంతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ప్రతి సమస్యను పరిష్కరిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పోచయ్య గంగరాజు మధు రవి ముదిరాజ్ మల్లేశం రాము తో పాటు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

Publishers Gunnala lavanya Printers VASISTA PRINTERS Pothuganti Rajanna, 18-97#306, 3rd Floor, Rajini gandha Complex , kamala Nagar, Chaitanyapuri, Rangareddy, Telangana, 500060 Aditar Gunnala Anilreddy Phone 9642844456, 9705043131